Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| కాకినాడ KAKINADA | సంపుటి : 02 | సంచిక : 178 | గురువారం | మే 14, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 02 | Issue No : 178 | Thursday | 14 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# పొదుపు మంత్రంతోనే ఆర్థిక స్థిరత్వం

## ప్రధాని సూచనలు పాటిద్దాం

- యుద్ధ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించాలి
- స్వదేశీ పర్యాటకం
- వర్క్ ఫ్రమ్ హోమ్‌కే ప్రాధాన్యత
- రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణపై రెండ్రోజుల్లో విధాన ప్రకటన
- ఆటోపైలట్ మోడ్‌లో పరిశ్రమలకు అనుమతులు
- వైద్య రంగంలో అద్భుత అవకాశాలు -యువత అందిపుచ్చుకోవాలి
- బైసర్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పశ్చిమ ఆసియా యుద్ధ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 8 అంశాలను పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామ న్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండి తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని,

- మిగతా 2లో..





## గత 12 ఏళ్లలో వృద్ధాప్య పింఛన్లు ఒక్క పైసా పెంచలేదు

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ : సొంత ప్రచారం కోసం భారీగా ఖర్చు పెడుతూ.. పౌరులకు పొదుపు గురించి ఉపదేశిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నా.. గత 12 ఏళ్లుగా వృద్ధాప్య పింఛన్లను మోడీ ప్రభుత్వం పెంచలేదని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.కాగా, భారతదేశంలోని వృద్ధులు, వితంతులు, వికలాంగులకు ఇచ్చే పింఛన్లను పెంచకుండా మోడీ ప్రభుత్వం వారి గౌరవాన్ని దెబ్బతీస్తోంది.

- మిగతా 2లో..



## మన జెన్-జెడ్ మంత్రులను జైలుకు పంపలేరా?

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : పేపర్ లీక్ అయి నీట్ యుజి 2026 పరీక్షను ఎన్‌టిఎ మంగళవారం రద్దు చేసింది. దీంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చి, నిరసన చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం జెన్ జెడ్ (నీట్ విద్యార్థులకు) కు పిలుపునిచ్చారు.

నేడు కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 2014 నుంచి 93సార్లు పరీక్షా పత్రాలు లీక్ అయ్యాయి. దీనివల్ల ఆరుకోట్ల మంది యువత నష్టపోయారు. అత్యధికంగా పేపర్ లీక్ ఘటనలు బిజెపి పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, యుపి, ఉత్తరాఖండ్, గుజరాత్‌లలో జరిగాయి. తాజాగా జరిగి నీట్ పేపర్ లీక్ రాజస్థాన్ కేంద్ర బిందువుగా ఉందని మాకు నివేదికలు అందుతున్నాయి. వీటినిబట్టి మాకు అనేక రకాల అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ ఘటనలో బిజెపి నేతల ప్రమేయం ఉందా? ఒకవేళ అదే నిజమైతే సిబిఐ ఏం చేయగలదు? అని ఆయన ఈ సందర్భంగా జెన్‌జెడ్‌ని ప్రశ్నించారు.నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన జెన్–జెడ్ నిరసనల వల్ల కెపి ఓలి, షేక్

- మిగతా 2లో..

## స్వల్ప లాభాల్లో ముగిసిన మార్కెట్లు

మళ్లీ రూపాయి పతనం



ముంబయి : దేశీయ షేర్ మార్కెట్లు తీవ్ర హెచ్చుతగ్గుల మధ్య స్వల్ప లాభాలతో ముగిశాయి. బుధవారం ప్రారంభంలో నష్టాల్లోకి జారుకున్న సూచీలు.. చివరికి కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నాయి. ముఖ్యంగా లోహ, చమురు, వాయు రంగాలకు చెందిన షేర్లు మార్కెట్‌కు ఊతమిచ్చాయి. జాతీయ స్టాక్ సూచీ 24,400 మార్క్‌కు పైగా ముగియగా, విదేశీ మారకద్రవ్య విపణిలో రూపాయి విలువ మరింత బలహీనపడింది.

ఒక దశలో డాలరుతో మారకం విలువ రూ.95.80 వద్దకు చేరుకుని కొత్త కనిష్ఠాన్ని నమోదు చేసింది. ముంబయి స్టాక్ సూచీ సెన్సెక్స్ గత ముగింపు 74,559.24 పాయింట్లతో పోలిస్తే 74,439.34 వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా తీవ్ర ఒడుదొడుకులకు లోనైన సూచీ.. ఇంట్రాడేలో 74,134.48 నుంచి 75,191.57

- మిగతా 2లో..



## ఇజ్రాయిల్ సైన్యం డ్రోన్లతో కార్లపై దాడి

ఎనిమిది మృతి

లెబనాన్ : ఇజ్రాయిల్ సైన్యం లెబనాన్ పౌరుల్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతోంది. బుధవారం బీరూట్ -దక్షిణ లెబనాన్‌ని కలిపే ప్రధాన రహదారిపై వెళుతున్న కార్లపై ఇజ్రాయిల్ సైన్యం మూడుసార్లు డ్రోన్ల దాడికి పాల్పడింది. దీంతో ఇద్దరు చిన్నారులతో సహా ఎనిమిది మంది మృతి చెందారు. ఈ విషయాన్ని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. లెబనాన్ రాజధాని బీరూట్‌కి దక్షిణంగా సుమారు 20 కిలోమీటర్ల (12 మైళ్ల) దూరంలో ఉన్న జియే ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఇజ్రాయిల్ పాల్పడిన డ్రోన్ల దాడికి కార్లు ధ్వంసమయ్యాయి. ఈ బాంబు దాడికి కార్ల బాహ్యభాగాలు కాలిపోయి, ముక్కలయిపోయాయి

2 పేజీలో..

## గుంటూరు జీజీహెచ్‌లో అత్యాధునిక 'పెట్ స్కాన్' సిద్ధం

### అమెరికా నుంచి తెప్పించిన దీని వ్యయం రూ. 18 కోట్లు

- క్యాన్సర్ గుట్టును పసిగట్టే ఈ స్కాన్ ప్రభుత్వాసుపత్రుల్లో ఏర్పాటుకావడం ఇదే తొలిసారి
- పేదల ఆరోగ్య సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం కృషి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రైవేట్ కార్పొరేట్ అసుపత్రులకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక పెట్ స్కాన్ (క్యాన్సర్ గుట్టును పసిగట్టే) గుంటూరులోని ప్రభుత్వ బోధనాసుపత్రిలో సిద్ధమైంది. పేద, మధ్యతరగతి రోగులకు క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన అత్యుత్తమ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వాసుపత్రుల్లోనే తొలిసారిగా గుంటూరు జీజీహెచ్లో ఆధునిక సౌకర్యాల మధ్య ఈ పెట్ స్కాన్ (Positron Emission Tomography) ను కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. క్యాన్సర్ వైద్యంలో ఇదోక మైలురాయి కాబో తుంది. ఇందుకోసం సుమారు రూ.18 కోట్ల వరకు కూటమి ప్రభుత్వం వ్యయంచేసింది. పెట్ సి.టి స్కాన్ ద్వారా క్యాన్సర్ వైద్య సేవలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించబోతున్నారు.

2 పేజీలో..





## పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు తిరిగి అప్పగించాలి

- సిపిఐ(ఎం)పొలిట్ బ్యూరో సభ్యులు

తిరువనంతపురం : ఎన్‌టిఎను రద్దు చేసి, గతంలో మాదిరిగా పరీక్షల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు తిరిగి అప్పగించాలని కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఐ(ఎం)పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ పేర్కొన్నారు. నీట్ -యుజి పరీక్షను రద్దు చేసిన ఎన్ టి ఎను రద్దు చేయాలని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు.

- మిగతా 2లో..

## సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణపై యాక్షన్ ప్లాన్

### గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీపై దృష్టి

- మ్యూల్ అకౌంట్ హంటర్ ఏఐ లాంటి టూల్స్ వినియోగం
- ఆధార్ సహా బయోమెట్రిక్స్ ద్వారా సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు
- సైబర్ మోసాలపై ప్రజల్లో నిరంతర అవగాహన కల్పించాలి
- సైబర్ నేరాల్లో తక్షణ స్పందన
- నియంత్రణా వ్యవస్థపై సీఎం చంద్రబాబు సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నేరాల ద్వారా బాధితుల సొమ్మును రాబట్టేందుకు గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీ టెక్నాలజీలపై దృష్టి పెట్టాలని పోలీసు అధికారులు, బ్యాంకింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు.

- మిగతా 2లో..

## ఇప్పుడు ఆ బ్రాండ్లన్నీ ఏపీ నుంచే

మంత్రి నారా లోకేష్

- 'మేడ్ ఇన్ ఏపీ'పై మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్
- ప్రపంచ స్థాయి బ్రాండ్లు ఏపీ నుంచే తయారవుతున్నాయని వెల్లడి
- రాష్ట్రంలో తయారీ రంగంపై ఓ ప్రత్యేక వీడియో విడుదల
- ప్రపంచ స్థాయి మౌలిక వసతులే ఇందుకు కారణమన్న లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో తయారీ రంగం దూసు కెళు తోందని, 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనేది ఇప్పుడు నాణ్యతకు, నమ్మకానికి చిహ్నంగా మారుతోందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని తయారీ రంగం పురోగతిని వివరిస్తూ ఆయన బుధవారం సోషల్ మీడియాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు.



దీనికి సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను కూడా పంచుకు న్నారు."మొబైల్ ఫోన్లు, స్క్రీన్ల నుంచి మొదలుకొని ఏసీలు, బైకులు, కార్ల వరకు.. భారతీయులు విశ్వసించే ఎన్నో బ్రాండ్లు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయి" అని లోకేష్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

2 పేజీలో..

## ఖరీఫ్ రైతులకు శుభవార్త..

- పంటల కనీస మద్దతు ధరలు పెంపు
- రైతుల ఆదాయం పెంచే దిశగా కేంద్రం కీలక నిర్ణయం
- కేంద్ర ప్రభుత్వానికి మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: దేశ రైతాంగ సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు (మీగ్రా) రైతులకు భారీ ఊరటనిచ్చే నిర్ణయమని ఆయన అభినందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయ వృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతం లక్ష్యంగా తీసుకుంటున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా రైతుల్లో నూతన నమ్మకాన్ని పెంచుతున్నాయని

2లో..



ప్రజాభూమి


# గుంటూరు జీజీహెచ్‌లో అత్యాధునిక పెట్ స్కాన్' సిద్ధం

**ఉచితం.. ఉచితం..** ప్రస్తుతం రాష్ట్రంలో 18 ప్రైవేట్ కార్పొరేటు ఆసుపత్రుల్లో పెట్ స్కాన్ సదుపాయం అందుబాటులో ఉంది. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం, ఇతరచోట్ల అందుబాటులో ఉన్న ఈ పెట్ స్కాన్ సౌకర్యాన్ని రోగుల ఆరోగ్య సంరక్షణ దృష్టిలో పెట్టుకుని గుంటూరు జీజీహెచ్ లో అందుబాటులోనికి తెచ్చామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిశ్ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ అసుపత్రుల్లో పెట్ స్కాన్ ద్వారా పరీక్షలు చేయించుకునే వారి నుంచి సగటున రూ. 20వేల వరకు తీసుకుంటున్నారు. గుంటూరు జీజీహెచ్ ఆవరణలో ఉన్న నాట్కో క్యాన్సర్ కేంద్రంలో పరీక్షలు చేయించుకునే వారి నుంచి ఎటువంటి ఫీజు తీసుకోరు.

**నాక్, హెచ్ఎఆర్, సిటి స్టిమ్యులేటర్ సర్జికల్ ఎక్విప్‌మెంట్స్‌కు అదనంగా..** గుంటూరు జీజీహెచ్ లోని నాట్కో క్యాన్సర్ కేంద్రంలో రూ.41 కోట్లతో అత్యాధునిక పరికరాలు/యంత్రాలు సమకూర్చాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. లెవల్-1 స్థాయిలో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దేందుకు ఇప్పటికే లినాక్, హెచ్ఎఆర్ బ్రాకీథెరఫీ, సి.టి స్టిమ్యులేటర్ వంటి అత్యాధునిక సర్జికల్ పరికరాల్ని ప్రభుత్వం సమకూర్చింది. ఈ క్రమంలోనే యూఎస్ఏ నుంచి పెట్ స్కాన్ ను తెప్పించింది. ట్రయల్ రన్ విధానంలో దీని పనితీరును నిశితంగా పరిశీలించారు. ఇప్పటివరకు 50 మంది రోగులను పరీక్షించారు. ఈ కేంద్రంలో రేడియేషన్ ఆంకాలజీ, సర్జికల్, మెడికల్, న్యూక్లియర్, ప్రివెంటివ్ అంకాలజీ, పెయిన్ అండ్ పాలియేటివ్ కేర్ సర్వీసెస్ ప్రారంభమయ్యాయి.

**కార్డియాలజీ, న్యూరాలజీ, ఇతర సూపర్ స్పెషాలిటీల అవసరాలకు తగ్గట్టు...** రాష్ట్ర విభజన అనంతరం క్యాన్సర్ రోగులు పడుతున్న ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని నాట్కో ట్రస్టు వారు అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.15 కోట్ల వ్యయంతో అత్యాధునిక క్యాన్సర్ కేంద్రాన్ని నాలుగున్నరేళ్ల కిందట నిర్మించారు. క్యాన్సర్ వైద్య సేవల నిమిత్తం అవసరమైన 114 మంది వైద్యులు, సాంకేతిక నిపుణులు, పారా మెడికల్, ఇతర సిబ్బందిని కూటమి ప్రభుత్వం నియమించింది. గడిచిన ఏడాదిలో ఓపీ ద్వారా 19,598 మంది రోగులు, ఐపీ ద్వారా 6.942 మంది రోగులు చికిత్స పొందారు. 3,363 మంది కిమోథెరపీ, 965 మంది రేడియేషన్ థెరపీ చేయించుకున్నారు. 1,131 మందికి క్యాన్సర్ సర్జరీలు జరిగాయి. ఇన్ఫెక్షియస్ డీసిజెస్, హెమటాలజీ, కార్డియాలజీ, నూరాలజీ, పల్మనాలజీ, ఎండోక్రైనాలజీ, ఆర్థోఫెడిక్స్ వైద్యులు కూడా రోగుల వ్యాధుల నిర్ధారణకు పెట్ స్కాన్ ను ఉపయోగిస్తున్నారు.

**క్యాన్సర్ కణం ఎక్కడ దాగి ఉన్నా సరే..** శరీరంలో క్యాన్సర్ కణం ఎక్కడున్నా కచ్చితంగా గుర్తించేందుకు ఈ పెట్ స్కాన్' ఉపయోగపడుతుంది. దీని సాయంతో క్యాన్సర్ ఏ దశలో ఉంది? ఎక్కడెక్కడికి విస్తరించిందనేది స్పష్టం తెలుసుకోవడానికి వీలుంది. సి.టి స్కాన్‌లో ఎముకలు, ఎంఆర్ ఐలో కణజాలం కనిపిస్తాయి. పెట్ స్కాన్ లో క్యాన్సర్ కణితిని కచ్చితంగా నిర్ధారించి చుట్టుపక్కల అవయవాలేవీ ప్రభావితం కాకుండా అందులో ఏ ప్రాంతానికి ఎంత రేడియేషన్ ఇవ్వాలో వైద్యులు నిర్ణయిస్తారు.

# ఇజ్రాయిల్ సైన్యం డ్రోన్లతో కార్లపై దాడి

వీటికి సంబంధించిన ఫొటోలను లెబనాన్ జాతీయ వార్తా సంస్థ వెల్లడించింది. ఈ దాడులు మరింత ఉద్రిక్తతలకు కారణమవుతాచపి ఆల్‌జజీరా ప్రతినిధి జైనా ఖోద్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, లెబనాన్, ఇజ్రాయిల్ బహుశా అమెరికా మధ్యవర్తిత్వంతో వాషింగ్టన్‌లో గురువారం మరో దఫా చర్చలు జరగనున్నాయి. అయితే హెజ్బుల్లా అమెరికా మధ్యవర్తిత్వంలో జరిగే చర్చలను వ్యతిరేకిస్తోంది. మరోవైపు బుధవారం ఉదయం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌లోని మీస్ ఎల్-జబల్, యానూహ్, బుర్జ్ షెమాలి, హులా, డెబ్ల్, అబ్బాసియ్యే ఆరు గ్రామాలు నివాసితులను బలవంతంగా తమ గ్రామాలను వదిలి వెళ్లిపోవాలని హెచ్చరించింది. అక్కడి నుంచి వెళ్లకపోతే నివాసితులను బలవంతంగా తరలిస్తామని, ఆ గ్రామాల నుంచి వెయ్యి కిలోమీటర్ల దూరంలోకి వెళ్లాలని, లేకపోతే తమ ప్రాణాలను ప్రమాదంలోకి పడేసుకున్నట్లేనని ఇజ్రాయిల్ బెదిరించింది.

# గత 12 ఏళ్లలో వృద్ధాప్య పింఛన్లు ఒక్క పైసా పెంచలేదు

నరేంద్ర మోడీజీ.. మీరు భారతదేశంలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగుల గౌరవాన్ని లాక్కుంటూ, దేశానికి పొదుపు, త్యాగం గురించి ఉపన్యాసాలు ఇస్తారు. ధరల పెరుగుదలతో మన దేశ ప్రజలు అతలాకుతలమవుతుంటే.. గత 12 ఏళ్లుగా వృద్ధాప్య పింఛన్లను ఒక్క పైసా కూడా పెంచకుండా బిజెపి ఎందుకు నిరాకరిస్తోంది? అని ఖర్గే ప్రశ్నించారు. ప్రస్తుతం కొనుగోలు శక్తి 45 శాతం క్షీణించింది. దీంతో రూ. 200 పింఛను విలువ సుమారు రూ. 110, రూ. 300 పింఛను విలువ సుమారు రూ. 165, రూ. 500 పింఛను విలువ సుమారు రూ. 275కి విలువకి సమానం. కానీ ఈ సిగ్గుమాలిన ప్రభుత్వం మాత్రం ప్రతిరోజూ దాదాపు రూ. 1.5 కోట్లు ప్రకటనలకూ, గొప్ప గొప్ప స్వీయ ప్రచారాలకూ ఖర్చు పెట్టడానికే ఇష్టపడుతుంది. 2014 -- 15 నుండి 2024- 25 మధ్యకాలంలో బిజెపి ప్రభుత్వం సొంత ప్రచారానికి 5,987 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది అని ఖర్గే ఎత్తిచూపారు. కోట్లాది మంది వృద్ధులు కనీస మందులు, ఆహారానికి కూడా సరిపోని తక్కువ పెన్షన్లతో బతుకుతుండగా, మోడీ ప్రభుత్వం, బిజెపి మాత్రం విపరీతమైన ఎన్నికల ప్రచారాలు, భారీ కాన్వాయ్‌లు, ఘనంగా కార్యక్రమాలు, ఎడతెరిపి లేని ప్రచారంపై విపరీతంగా ఖర్చు చేస్తున్నాయి. ఈ క్రూరమైన బీజేపీ విధానం రాజకీయ ఆర్భాటాలకు విపరీతంగా ఖర్చు చేస్తూ, నిరుపేద పౌరుల ఆర్థిక గౌరవాన్ని హరించివేస్తుంది అని ఆయన అన్నారు.

## స్వల్ప లాభాల్లో
# ముగిసిన మార్కెట్లు



పాయింట్ల మధ్య భారీగా కదలాడింది.

**రూపాయి విలువ డాలరుతో పోలిస్తే 95.71గా నమోదు :** చివరికి 49.74 పాయింట్లు పెరిగి 74,608.98 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 33.05 పాయింట్లు లాభపడి 23,412.60 వద్ద ముగిసింది. విదేశీ మారకద్రవ్య విపణిలో రూపాయి విలువ డాలరుతో పోలిస్తే 95.71గా నమోదైంది. సెన్సెక్స్ సూచీలో ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, భారతీ ఎయిర్‌టెల్ కంపెనీల షేర్లు లాభాల్లో నిలిచాయి. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా కంపెనీల షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 107 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 4701 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఇప్పుడు ఆ బ్రాండ్లన్నీ
# ఏపీ నుంచే

రాష్ట్రంలో ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పనుల వేగవంతమైన అమలు, బలమైన తయారీ వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందని వివరించారు. "మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనేది వేగంగా నాణ్యతకు, నమ్మకానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ ప్రయాణంలో మీరు కూడా భాగస్వాములు కండి. ఆంధ్రప్రదేశ్‌లో తయారు చేయండి.. ప్రపంచం కోసం తయారు చేయండి" అని లోకేష్ పిలుపునిచ్చారు. ఆయన షేర్ చేసిన వీడియోలో ఏపీలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు ప్రఖ్యాత కంపెనీల ఉత్పత్తులను, తయారీ యూనిట్లను ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించేందుకు, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని ఈ పోస్ట్ ద్వారా స్పష్టమవుతోంది.

# మన జెన్-జెడ్ మంత్రులను జైలుకు పంపలేరా?

హాసీనా ప్రభుత్వాలు కూలిపోయాయి. నేపాల్, బంగ్లాదేశ్ జెన్‌జెడ్ రోడ్లపైకి వచ్చి తమ ప్రభుత్వాలను మార్చగలిగినప్పుడు పేపర్ లీక్ ఘటనలలో ప్రమేయం ఉన్న మంత్రులను మన జెన్-జెడ్ జైలుకు పంపలేరా? నాకు మీపై పూర్తి నమ్మకం ఉంది అని కేజ్రీవాల్ అన్నారు. పేపర్ లీక్‌లలో ప్రమేయం ఉన్నవారికి వ్యతిరేకంగా వీధుల్లోకి రావాలని కేజ్రీవాల్ జెన్ జెడ్‌కు పిలుపునిచ్చారు. ఇందులో ప్రమేయం ఉన్నవారిని నిందించండి. వారిని జైలుకు పంపండి. మీరు వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపి ఈ నీచమైన ఆటను అరికట్టండి అని కేజ్రీవాల్ అన్నారు.

# పొదుపు మంత్రంతోనే ఆర్థిక స్థిరత్వం

దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందన్నారు. 'వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటి. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుంది. దీనిని ప్రోత్సహించాలి. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయి. దేశం మొత్తం దుబారాను తగ్గించాలి. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారింది. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి. సెక్యూరిటీని కూడా కుదించుకోవాలి. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలన్న ప్రధాని సూచనలను పాటిద్దాం. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలి. మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయి. ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే స్వదేశంలో పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలి. సెలవు వస్తే విదేశాలకు వెళు _న్నారు. అంతకంటే మంచి ప్రదేశాలు మన దేశంలో ఉన్నాయి. మన రాష్ట్రంలో అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఉన్నాయి. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుంది. నాదేశం-నా బాధ్యత అనే ఆలోచన ప్రజలంతా చేయాలి'. అని సీఎం సూచించారు.

**విద్య, వైద్యంలో తిరుగులేని స్థానం**

పరిశ్రమలకు, సంస్థల ఏర్పాటుకు అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత తమదని, నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే బాధ్యత పారిశ్రామిక వేత్తలదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విద్య, వైద్యంలో ఆంధ్రప్రదేశ్ తిరుగులేని స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోని ప్రతీ ముగ్గురు డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిలో ఒకరు అమరావతి నుంచే తయారుకావాలన్నారు. అమరావతిలోని నిడమర్రులో బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ శంకుస్థాపన అనంతరం ప్రసంగించారు.

**వచ్చే ఏడాది ఇదే రోజున ప్రారంభం కావాలి**

సంస్థలకు శంకుస్థాపనలతో పాటు వేగంగానూ ప్రారంభోత్సవాలు కావాలి. 2027లో ఇదే రోజున అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి ప్రారంభం కావాలి. ప్రజలకు సేవ చేసేందుకు భాస్కరరావు కిమ్స్ ఏర్పాటు చేశారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు విస్తరించి 30 వేల కోట్ల ఆస్తిగా మారింది. ఎంట్రప్రెన్యూర్‌గా మారితేనే దేశానికి, రాష్ట్రానికి సంపద సృష్టికి అవకాశం ఉంటుంది. అమరావతి అభివృద్ధి కావాలంటే చాలా మంది పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి. గతంలో హైదరాబాద్‌లో చాలా తక్కువ ఆస్పత్రులు హోటళ్లు మాత్రమే ఉండేవి. సీఐఐ సదస్సులు పెట్టేందుకు కనీసం కన్వెన్షన్ సెంటర్లు కూడా ఉండేవి కావు. నాడు తీసుకున్న అభివృద్ధి చర్యలతో ఇప్పుడు దేశానికే మెడికల్ హబ్‌గా హైదరాబాద్ తయారైంది.

**యువతకు లక్ష ఉద్యోగాల కల్పన**

'అమరావతి అభివృద్ధిలో భాగస్వామి అయ్యేందుకు ముందుకొచ్చిన బైసర్‌ను, కిమ్స్ ఎండీ డాక్టర్ భాస్కర్‌రావును అభినందిస్తున్నాను. విద్య, వైద్యంలో తిరుగులేని స్థాయిలో ఉండేలా 25 కిమ్స్ ఏర్పాటువుతోంది. మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి లక్ష మందికి నైపుణ్యం అందించేలా సంస్థ ఎదగనుంది. 500 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతోంది. 250 మెడికల్ సీట్లు, 1,000 నాన్ మెడికల్ సీట్లు, మరో 1,000 మంది ట్రైనీలు తయారుకావాలి. డెంటల్, ఫిజియో థెరపీ వంటి సుమారు 5,000 మందిని నియమించుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వైద్యులతో పాటు నర్సులు, పారామెడికల్ సిబ్బంది టెక్నీషియన్లు చాలా అవసరం ఉంది. డాక్టర్లు కూడా ఏఐ నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది'. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**23 నెలల క్రితం రాష్ట్రంలో విధ్వంసం**

గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అలాంటి అరాచక పాలన నా జీవితంలో చూడలేదు. నేను పిల్లల భవిష్యత్ మాత్రమే చూస్తాను. యువతకు ఉద్యోగాలు ఇవ్వాలనేది నా ఆలోచన. ఇటీవలే గూగుల్ డేటా సెంటర్‌కు భూమి పూజ చేసుకున్నాం. 2028 ఆగస్ట్ కి ముందే నిర్మాణం పూర్తి చేసి ఆపరేషన్ ప్రారంభించాలని సూచించాను. ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ కూడా శంకుస్థాపన చేశాం. 2028 డిసెంబర్‌కు ఫేజ్ 1 సిద్ధం అవుతుంది.

**దేశంలోనే తొలి క్వాంటమ్ హబ్‌గా ఏపీ**

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ రాబోతోంది. ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీ పనులు ప్రారంభించాయి. డిసెంబర్ నాటికి మన దేశంలో మొదటి క్వాంటమ్ కంప్యూటర్‌కి చిరునామాగా ఏపీ తయారవుతుంది. రెండేళ్లలో ప్రపంచానికి క్వాంటమ్ కంప్యూటర్లు మన అమరావతి నుంచి సరఫరా చేస్తాం. ఇప్పటికే ఓ క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ అమరావతిలో ఏర్పాటయ్యింది. త్వరలో 133 క్యూబిట్ సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ సిద్ధం అవుతుంది. ఇరాన్-అమెరికా యుద్ధంతో మన దేశంలో అనేక సమస్యలు వచ్చాయి. పెట్రోలు, గ్యాస్, డీజిల్ కొరత ఏర్పడింది. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయ్యే పరిస్థితి వచ్చింది. విదేశాలపై ఆధార పడకుండా గ్రీన్ ఎనర్జీని ఇక్కడే ఉత్పత్తి చేసుకునేలా కార్యాచరణ చేపట్టాం. ప్రతీ పొలంలో, ప్రతీ ఇంటి పైనా సోలార్ రూఫ్ టాప్ లాంటి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలి. గత పాలకులు ప్రజలపై 32 వేల కోట్ల విద్యుత్ భారం వేశారు. ఇప్పుడు విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గించాం. గత ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచితే మన ప్రజా ప్రభుత్వంలో చార్జీలు పెంచలేదు. భవిష్యత్‌లో పెంచబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి**

'ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్ర బడ్జెట్‌లో వైద్యారోగ్య శాఖకు రూ.20 వేల కోట్లు కేటాయించాం. చాలా దేశాల్లో వృద్ధాప్య సమస్య ఉంది. వైద్యుల కంటే నర్సులకు, పారామెడికల్ సిబ్బందికి డిమాండ్ ఉంది. ఈ రంగంలో నైపుణ్యాలు పెంచుకోవాలి. ఏ దేశంలో ఎక్కువ డిమాండ్ ఉంటుందో అక్కడికి వెళ్లి సేవలు అందించేలా ఆయా దేశాల భాషను నేర్చుకోవాలని కోరుతున్నాను. బైసర్ సంస్థ దృష్టి పేరిట ఏఐ ఆధారిత కంటి అద్దాలు అందించారు. తద్వారా దృష్టి లోపం ఉన్న అంధులు సొంతంగా పనిచేసుకునే అవకాశం వస్తుంది. ప్రజల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. సంజీవని ద్వారా డిజిటల్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చాం. కిమ్స్ సంస్థ వైద్యంతో పాటు ప్రివెంటివ్ హెల్త్ కేర్ అందించేలా చర్యలు చేపట్టాలి. అమరావతిలో వైద్య సేవల కోసం దేశ, విదేశాల నుంచి వచ్చే వారికి విమానాశ్రయం, హోటళ్లు లాంటి సదుపాయాలు ఉండాలి. ఒకప్పుడు శారీరక కష్టం ఎక్కువగా ఉండేది.

**విశ్వ నగరంగా అమరావతి**

రాష్ట్రం కోసం రాజధాని కోసం భూములిచ్చిన రైతుల భవిష్యత్‌కు అండగా ఉంటాం. రెండో దశలో భూసమీకరణ ద్వారా అమరావతిని భవిష్యత్ నగరంగా నిర్మిస్తాం. 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వేస్తాం. వెస్ట్ బైపాస్ లాగే మరో 10 నుంచి 15 ఫ్లైఓవర్లు కృష్ణానదిపై రావాలి. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి తయారవుతుంది. అమరావతితో పాటు విశాఖను కూడా విశ్వనగరంగా అభివృద్ధి చేస్తున్నాం. రాయలసీమలో ఈ నెల 15 తేదీన డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నాం. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా, టెక్నాలజీ హబ్‌గా మారుతుంది. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చాం. వీటి ద్వారా 24 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. లక్షమంది ఉద్యోగులను మెడికల్ ఫీల్డ్‌లో తయారు చేయగలిగితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# ఖరీఫ్ రైతులకు శుభవార్త..

మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఖరీఫ్ పంటల మీద్దా పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షల 60 వేల కోట్ల భారీ వ్యయాన్ని ఆమోదించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పెట్టుబడి ఖర్చుకు కనీసం 50 శాతం లాభం జోడించి మీద్దా ధరలు నిర్ణయించడం రైతులకు నిజమైన భరోసా కల్పించే చర్యగా అభివర్ణించారు. రైతు కష్టానికి తగిన గిట్టుబాటు ధర కల్పించాలన్న సంకల్పంతోనే పలు పంటల మీద్దాలను గణనీయంగా పెంచిందని పేర్కొన్నారు. వరి కామన్ రకానికి క్వింటాల్‌కు రూ.72 పెంచి రూ.2441, గ్రేడ్-ఏ వరికి రూ.2461 నిర్ణయించడం రైతులకు లాభదాయకమని తెలిపారు. జొన్నకు రూ.4073, రాగికి రూ.5205, సజ్జలకు రూ.2900, ఉలవలకు రూ.8200, మొక్కజొన్నకు రూ.2410, నువ్వులకు రూ.10,346, సన్‌ఫ్లవర్‌కు రూ.8343, పత్తికి రూ.8667, వేరుశనగకు రూ.7517 వరకు మీద్దా పెంపు ప్రకటించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న వ్యయభారం, ఎరువులు, విత్తనాలు, కార్మిక ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అన్న దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొనియాడారు. రాష్ట్రంలోని రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మీద్దాలను పూర్తిస్థాయిలో పొందేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్ వ్యవస్థ, మద్దతు ధర అమలు ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతాంగానికి అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న



చారిత్రాత్మక నిర్ణయాలకు రాష్ట్ర రైతుల తరఫున మంత్రి అచ్చెన్నాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణపై యాక్షన్ ప్లాన్

సచివాలయంలో బుధవారం సైబర్ నేరాల్లో తక్షణ స్పందన- ఏపీలో నియంత్రణా వ్యవస్థలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఆర్థిక నేరాలకు పాల్పడే సైబర్ నేరగాళ్లు ఇతరుల బ్యాంక్ ఖాతాలను వినియోగించకుండా చేపట్టే చర్యలు, గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీ, ఏపీ సైబర్ పాలసీ తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. ఏపీలో సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు జరగకుండా బ్యాంకులు తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై రిజర్వు బ్యాంకును సంప్రదించాలని సీఎం సూచించారు. ఆర్థిక, సైబర్ నేరాల్లో ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ పెద్ద ఎత్తున జరుగుతున్నాయనే అంశంపై సీఎం కొన్ని సూచనలు చేశారు. ఆధార్ అథంటికేషన్, కేవైసీ లాంటివి లేకుండా షెల్ కంపెనీలను కొందరు ప్రారంభిస్తున్నారని... ఇలాంటి ఘటనలపై అధ్యయనం చేయాలన్నారు. బ్యాంకర్లు, పోలీసు విభాగం, ఏపీటీఎస్, ఆర్థిక శాఖలు సమన్వయంతో ఆన్ లైన్ ఆర్థిక మోసాల విషయంలో ఓ నియామవళిని సిద్ధం చేయాలని సీఎం నిర్దేశించారు. అనుమానిత మ్యూల్ బ్యాంకు ఖాతాలను ఫ్లాగ్ చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సైబర్, ఆర్థిక నేరాల్లో ఖాతాదారుల ప్రయోజనాలు రక్షించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

**సైబర్ ఫ్రాడ్స్ నుంచి రక్షణకు టెక్నాలజీ టూల్స్**

యూపీఐ పేమెంట్స్ ద్వారా మిలియన్ల సంఖ్యలో ఆర్థిక లావాదేవీలు క్షణాల్లో జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీ అంశంపై మరింతగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అంశంపై మరిన్ని సాంకేతికపరమైన నూతన ఆవిష్కరణలు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సైబర్ నేరాల నియంత్రణలో ఏపీటీఎస్ ముఖ్య భూమిక పోషించాలని... జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో టెక్నాలజీలను అధ్యయనం చేయాలని సూచించారు. అన్ని బ్యాంకులు వారాంతాల్లో పెద్ద మొత్తంలో జరిగే ఆర్థిక లావాదేవీలపై దృష్టి పెట్టాలన్నారు. కొన్ని నిబంధనల్ని మార్చుకునే విషయంలో రిజర్వు బ్యాంకును సంప్రదించాలని అన్నారు. రిజర్వు బ్యాంకు తీసుకువచ్చిన మ్యూల్ ఆకౌంట్ హంటర్ ఏఐ లాంటి టూల్స్ ను నకిలీ ఖాతాలను గుర్తించేందుకు వినియోగించాలన్నారు. హర్యాణా, మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఉత్తమ విధానాల్ని అధ్యయనం చేసి ఓ నిర్దుష్టమైన కార్యాచరణ సిద్ధంచేయాలన్నారు. దీంతో పాటు సైబర్, ఆన్ లైన్ ఆర్థిక మోసాలపై ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఏపీ సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా ప్రభుత్వ వెబ్ సైట్లకు రక్షణ**

ఏపీలో సైబర్, ఆర్థిక నేరాలకు సంబంధించి 9.29 లక్షల కాల్స్ బాధితుల నుంచి 1930 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదులు వచ్చినట్టు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వివరించారు. సైబర్, ఆర్థిక నేరాల బారిన పడి ఏపీలో ఇప్పటి వరకూ రూ.652 కోట్లను బాధితులు కోల్పోయినట్టు తెలిపారు. సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం-బ్యాంకర్లతో కలిసి రూ.116 కోట్ల పైచిలుకు మొత్తాన్ని సైబర్ నేరగాళ్లకు చేరకుండా కాపాడగలిగామని స్పష్టం చేశారు. పిషింగ్, విషింగ్, క్రెడిట్, డెబిట్ కార్డు మోసాలు, ఆన్ లైన్ లోన్ ఫ్రాడ్స్ సహా డిజిటల్ అరెస్టుల్లో బాధితులు సొమ్మును కోల్పోతున్నట్టు అధికారులు తెలిపారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణ కోసం రాష్ట్ర స్థాయిలో సీఐడీ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ పని చేస్తోందని.. విజయవాడ, విశాఖ, తిరుపతిలలో సైబర్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు ఏపీలో సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా డేటాకు రక్షణ కల్పిస్తున్నామని ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సీఎంకు వివరించారు. ఈ సమీక్షకు మంత్రి పయ్యావుల కేశవ్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ ఫోరెన్సిక్స్ సలహాదారు కెపీసీ గాంధీ, రిజర్వు బ్యాంకు సహా వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు తిరిగి అప్పగించాలి

నీట్- యుజి పరీక్ష చుట్టూ నెలకొన్న వివాదం, ప్రశ్నాపత్రాల లీకేజీలు అత్యంత తీవ్రమైనవి, ఖండించదగినవని అన్నారు. కేంద్రం పరీక్షల నిర్వహణ బాధ్యతను ఎన్ టి ఎకు అప్పగించిన తర్వాత ప్రశ్నాపత్రాలు లీక్ కావడం ఇదే మొదటిసారి కాదని అన్నారు. ఈ పరిస్థితి సంవత్సరాల తరబడి కఠోరశ్రమతో పరీక్షకు సిద్ధమయ్యే లక్షలాది మంది విద్యార్థుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు సంవత్సరాల తరబడి కృషి, ఆర్థిక ఇబ్బందులతో పరీక్షల కోసం సిద్ధమవుతారని, కానీ ఇటువంటి అవకతవకలు వారికి సరైన అవకాశాలను దూరం చేస్తున్నాయని మండిపడ్డారు. పరీక్షలను విశ్వసనీయంగా నిర్వహించాల్సిన బాధ్యత గలవారు భద్రతను కల్పించడంలో విఫలమవడం దేశ విద్యావ్యవస్థకు పెద్ద అవమానమని అన్నారు. కోచింగ్ ఇన్ స్టిట్యూట్ మాఫియాల పాత్రపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమగ్రమైన, పారదర్శకమైన, నిర్ణీత కాలంలో విచారణ జరిగేలా చూడాలని పిలుపునిచ్చారు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పరీక్షా వ్యవస్థ విశ్వసనీయతను పునరుద్ధరించడానికి కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రయోగాలకు ప్రయోగశాల కాదని, ప్రవేశ పరీక్షల నిర్వహణను అపహాస్య చేస్తూ విద్యార్థుల కలలను నాశనం చేయవద్దని కోరారు.

# నా నగరం - నా బాధ్యత అని ప్రతి ఒక్కరూ భావించాలి

**స్వచ్ఛ్ విజయవాడ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు**
**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
నా నగరం నా బాధ్యత అంటూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బి.ఆర్.టి.ఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుండి భగత్ సింగ్ రోడ్ వరకు కాలినడకన పారిశుధ్య నిర్వహణపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరాన్ని నిర్మించేందుకు ఎండ్ టు ఎండ్ రోడ్లు ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నామని త ద్వారా డస్ట్ లేకుండా కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ-2026 కార్యక్రమంలో భాగంగా నగరంలో స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి లక్ష్మీశ ప్రత్యేక శుభ్రత కార్యక్రమంలో పాల్గొని తామే స్వయంగా చీపురు పట్టుకొని రహదారి పరిసరాల్లో శుభ్రత నిర్వహిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.నగర పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, స్వచ్ఛమైన విజయవాడ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛ సర్వేక్షణ ఓటింగ్‌లో చురుకుగా పాల్గొని విజయవాడకు ఉత్తమ ర్యాంకు తీసుకురావాలని కోరారు.మరో వైపు టిఫిన్ బండ్ల వద్ద వారు వేడివేడి ఆహారాన్ని సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ పై వేయటం వలన ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



కర్రీ పాయింట్ల వద్ద టిఫిన్ బండ్ల వద్ద వేడి వేడి ఆహారాన్ని 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లలో వేయటం వల్ల, ఆ ప్లాస్టిక్ వేడిలో కరిగి ఆహారం ద్వారా శరీరం లోపలికి వెళ్లి క్యాన్సర్కి కారకాలు అవుతాయని అ న్నారు. ఒకవైపు అధికారులు అధికారులు సింగి ల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నప్పటికీ ప్రజలు కూడా తమ వైపు నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మారివేయాలని పర్యావరణహితమైన వస్తువులనే వాడేటట్టు వారు కూడా బాధ్యత వహించాలని అన్నారు. నగరం లోని భవన నిర్మాణాలను ప్రజలు సరిగా నిర్వ హించకుండా కాలువల్లో పారి వేయటం వల్ల కాలువలు నిండిపోయి దోమలు వచ్చే అవకా శాలు నందున ప్రజలు అభ్యర్థాలను విజయవాడ నగరపాలక సంస్థ వారికి అందించాలని వియం సి పారు భవనం వ్యర్థాల నుండి ఇటుకలు ఫీవర్ బ్లాక్స్ వంటి సంపదను సృష్టించే వస్తువులను తయారు చేస్తారని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతిని 'గ్లోబల్ టూరిస్ట్ హబ్'గా తీర్చిదిద్దుతాం

## పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



**చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, శ్రీపొట్టిశ్రీరాములు జిల్లాల పర్యాటక ప్రాజెక్టులపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష..**
**ఇకపై ప్రతి మూడు నెలలకోసారి పర్యాటక శాఖపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడి**
**తిరుపతి సమీప ప్రాంతాలతో కొత్తగా 'టూరిజం సర్క్యూట్స్' ఏర్పాటు చేయాలని ఆదేశం..**
**అన్నమయ్య జిల్లాను 'ఎకనామిక్ డిస్ట్రిక్ట్'గా మార్చడమే లక్ష్యం.. నెల్లూరు తీరంలో అంతర్జాతీయ స్థాయి స్టార్ హోటళ్ల ఏర్పాటుకు సన్నాహాలు హార్సిలీహిల్స్ ఫెస్టివల్ నిర్వహణకు చర్యలు..జూలైలో మైపాడు బీచ్ ఫెస్టివల్ ను నిర్వహించాలని ఆదేశాలు జారీ.. మైపాడు బీచ్ కు బ్లూఫ్లాగ్ గుర్తింపు వచ్చేందుకు కృషి చేస్తామని వెల్లడి.. పర్యాటకుల భద్రత, బీచ్ పరిశుభ్రతపై మరింత దృష్టి పెట్టాలని సూచన పర్యాటక ఆస్తుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే నోటీసులు తప్పవని మంత్రి హెచ్చరిక**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
ఆధ్యాత్మిక నగరం తిరుపతిని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన 'ఐకానిక్ గ్లోబల్ టూరిస్ట్ హబ్'గా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతిలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో జిల్లా పర్యాటక శాఖ అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి పరిసర ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన మంత్రి దుర్గేష్ పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను త్వరితగతిన పట్టాలెక్కించాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు ఇన్వె స్టర్లకు అవసరమైన భూములను కేటాయించడం, ఇప్పటికే కుదుర్చుకున్న ఎంవోయూల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ల్యాం డ్ బ్యాంక్ వివరాలు, ఎగ్జిస్టింగ్ ప్రాపర్టీస్ మరియు కోర్టు కేసుల స్థితిగతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీపొట్టిశ్రీరాములు జిల్లా ల పర్యాటక ప్రణాళికలను వివరించారు. కేవలం ఆధ్యాత్మికమే కాకుండా అన్నమయ్య జిల్లాను పర్యాటక రంగం ద్వారా ఆర్థికంగా ఎలా బలోపేతం చేయాలనే "ఎకనామిక్ మోడల్" పై చర్చించి దిశానిర్దేశం చేశారు. హార్సిలీహిల్స్ ఫెస్టివల్ నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. విశాలమైన తీర ప్రాంతం ఉన్న శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరులో అంతర్జాతీయ స్థాయి స్టార్ హోటళ్లు, రిసార్టులు వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిర్వహిద్దామని తెలిపారు. మైపాడు బీచ్ కు బ్లూఫ్లాగ్ గుర్తింపు వచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ క్రమంలో బీచ్ లో పర్యాటకుల భద్రత, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలన్నారు. త్వరలోనే సంబం ధిత అధికారులు వచ్చి తనిఖీ చేస్తారని తెలిపారు. పర్యాటక రంగంలో జవాబుదారీతనం పెంచేం దుకు ఇకపై ప్రతి మూడు నెలలకోసారి రివ్యూ సమావేశాలు నిర్వహిస్తామని మంత్రి దుర్గేష్ ప్రకటించారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు మరియు వాటిని గడువులోగా పూర్తి చేయడంపై చర్చించారు.పర్యాటకులు స్థానిక సంస్కృతిని ఆస్వాదించేలా 'హోమ్ స్టే' మరియు 'బెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్' వ్యవస్థను ప్రోత్సహించడం ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ డా. రమణ ప్రసాద్, డివిజనల్ మేనేజర్లు శ్రీనివాసరావు (తిరుపతి), జయదేవ్ (నెల్లూరు), జిల్లా పర్యాటక అధికారులు జనార్ధన్ రెడ్డి (తిరుపతి), నరేంద్ర (చిత్తూరు), నాగ భూషణం (అన్నమయ్య), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం రాజు, ఆయా జిల్లాల యూనిట్ మేనేజర్లు, ప్రజా సంబంధాల అధికారి రవీంద్రారెడ్డి మరియు వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మచిలీపట్నం మార్పు మన చేతుల్లోనే : కలెక్టర్ డీకే బాలాజీ



## స్వచ్ఛ సైనికులుగా తరలిరండి ..నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుదాం

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
నగరాన్ని స్వచ్ఛ మచిలీపట్నంగా మార్చడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా 10, 14 డివిజన్ల పరిధిలోని సుకర్లాబాద్ పోలీస్ కళ్యాణ మండపం సమీపంలో పేరుకుపోయిన భవన వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని ఆయన స్వయంగా తొలగించారు.ప్రధాంశాలువీధుల దత్తత: ప్రతి గల్లీలో నివసించే ప్రజలే ఆ వీధిని దత్తత తీసుకోవాలని, రోజుకు కేవలం 15 నిమిషాలు స్వచ్ఛత కోసం కేటాయించాలని కలెక్టర్ కోరారు. చెత్త ఏరడం సులభతరం చేసేందుకు మున్సిపాలిటీ తరపున పట్టకార వంటి ప్రత్యేక పరికరాలను (స్వచ్ఛ ఆయుధాలు) ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.ఉదయాన్నే ఈ పనుల్లో పాల్గొనడం వల్ల సహజంగా డి-విటమిన్ అందడంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.సందేశం & చర్యలుచెత్త దిబ్బలు ఉన్న చోట ప్రజలు మరింత చెత్త వేస్తున్నారని గమనించిన కలెక్టర్, తక్షణమే ఆ ప్రాంతాలను చదును చేసి, రంగులు వేసి సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు అన్ని డివిజన్లకు విస్తరించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.స్వచ్ఛ సైనికులుగా చేరండి ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛ సైనికుల ఇంచార్జ్ డి.టి.డబ్ల్యూ ఫణి ధూర్జటి గారిని సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.స్మశాన వాటికల అభివృద్ధిపై సానుకూల స్పందనస్థానిక నివాసి శర్మ విజ్ఞప్తి మేరకు, మూడు స్తంభాల సెంటర్ వద్ద ఉన్న ప్రధాన స్మశాన వాటిక ఆక్రమణలపై కలెక్టర్ స్పందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆక్రమణలు తొలగించి, వాటిని అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, 'మానవతా' సంస్థ అధ్యక్షులు కిషోర్ కుమార్, కన్వీనర్ ముదిగొండ శాస్త్రి, మునిసిపల్ ఇంజనీర్లు కుబియా నాయక్, శేఖర్, రాంప్రసాద్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఫాస్ట్ ఫుడ్ ప్రియులారా తస్మాత్ జాగ్రత్త..



## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు

ప్రజాభూమి నందిగామ :
నందిగామ పట్టణ పరిధిలో రోజు రోజుకి పెరిగిపోతున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు.. ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వాడేటువంటి మసాలాలు, టెస్టింగ్ సాల్ట్ తదితరవి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వినియోగిస్తున్నట్టు ఫాస్ట్ ఫుడ్ ప్రియులే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లతో పాటు సమోసా సెంటర్లు కూడా పెరిగిపోతున్నాయి. చందాపురంలో ఫుడ్ పాయిజన్ ఘటన మరవక ముందే నందిగామలో కొన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో బొద్దింక వచ్చి ఆ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ముందే పడేసి వెళ్లిన ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమోసా విక్రయిస్తున్న యాజమాన్యులు ప్రజల పట్ల ఏమాత్రం భద్రతా ప్రమాణాలు పాటించ కుండా వాడిన వంటనూనెను పదేపదే వాడుతూ, సమోసా చేయడానికి మిగిలిపోయిన ఆహార పదార్థాలను నిల్వ ఉంచి మళ్లీ వాటినే రెండు మూడు రోజుల తర్వాత అయినా వినియోగిస్తున్న వైనం..వీళ్లు సమోసాలు వేసేటప్పుడు పక్క షాపు యాజమాన్యులు రోగాల పాలు అవ్వాల్సిందే ఆ దుర్వాసనకి... కనీసం సమోసాలు వేసేటప్పుడు ఆ గదిలో అడ్జస్ట్ ఫ్యాన్ కూడా పెట్టకపోవడం గమనార్హం.చందాపురం ఫుడ్ పాయిజన్ సంబంధించిన ఘటనలో కలెక్టర్ గారు వచ్చినప్పుడు ఒక మీడియా మిత్రుడు నందిగామలో పలు హోటళ్ళ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నిలువ ఉంచిన మాంసాన్ని వినియోగిస్తున్నారని ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు లేకుండా నడుపుతున్నారని చెప్పగా ఫుడ్ సేఫ్టీ అధికారిని అప్పటికప్పుడే కలెక్టర్ తనిఖీ నిర్వహించమని హుకుం జారీ చేసినారు.. ఆ ఫుడ్ సేఫ్టీ అధికారి మరుసటి రోజు తూ తూ మంత్రంగా తనిఖీ నిర్వహించి 'అయ్ రామ్ గై రామ్ 'అన్న రీతిలో వ్యవహరించారు. ముఖ్యంగా నందిగామలో సమోసాలు విక్రయిస్తున్న యాజమాన్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్లక్ష్యం గల కారణాలు ముడుపుల మత్తులో ఉన్నారు అని నందిగామ ప్రజానీకానికి ప్రశ్నార్థకం. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు సమోసా స్టాళ్లను హోటల్ లను విస్తృత తనిఖీ నిర్వహించి ప్రజల భద్రత పట్ల చర్యలు తీసుకోవాలని నందిగామ ప్రజానీకం కోరుకుంటున్నారు.




# సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి:ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి
అవనిగడ్డ పట్టణంలో సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. బుధ వారం అవనిగడ్డలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తహ సీల్దార్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో చేపట్టిన డ్రైనేజీ పూడి కతీత పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రధాన రహ దారుల్లో పూర్తిగా పూడి పోయి సమస్యాత్మకంగా మారిన డ్రైనేజీలను ప్రత్యేక సిబ్బందితో బాగు చేయి స్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో వర్షపు నీటి ముంపు మళ్ళించేందుకు అనువుగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్ర మంలో పంచా యతీ ఈఓ తోట శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో కూటమిదే విజయం

**మచిలీపట్నం 2వ డివిజన్ జనసేన కార్యాలయాన్ని ప్రారంభించిన బండి రామకృష్ణసేవా మార్గంలో జనసేన.. 600 మందికి మజ్జిగ పంపిణీ**

మచిలీపట్నం ప్రజాభూమి/ప్రతినిధి
రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కూటమి జెండా ఎగరడం ఖాయమని, మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మరియు మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మచిలీపట్నం కార్పొరేషన్ పరిధి లోని రెండవ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి, సుమారు 600 మందికి పైగా ప్రజలకు ఉచి తంగా మజ్జిగ పంపిణీ చేశారు.నిజాయితీకి మారుపేరు జనసేన ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ.. జనసేన పార్టీ అంటేనే నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. 2వ డివిజన్ ఇన్చార్జి ఏవైనా మణిబాబు గత ఎన్నికల్లోనే గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచారని, ఈసారి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం, ఆపదలో ఉన్న వారికి మేమున్నామనే భరోసా కల్పించడమే జనసేన లక్ష్యం అని ఆయన అన్నారు.అభివృద్ధి బాటలో రాష్ట్రంజిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ మాట్లాడు తూ.. గతంలో కొన్ని కారణాల వల్ల ఆశించిన స్థానాలు సాధిం చలేకపోయామని, కానీ నేడు పవన్ కళ్యాణ్ సమర్థవంతమైన పాలనను ప్రజలు చూస త్తున్నారని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మరియు బిజెపి కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ముఖ్యంగా మచిలీపట్నం పోర్టు నిర్మాణంతో నగరం రూపురేఖలు మారిపోతాయని తెలిపారు.ప్రజా సేవలో మణిబాబు2వ డివిజన్ ఇన్చార్జి మణిబాబు వార్డు అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించాలని నేతలు కోరారు. మణిబాబు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారి సుపరిపాలనను మాచవరంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్తామని, వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.పాల్గొన్న ముఖ్య నేతలు:ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూనపురెడ్డి ప్రసాద్, చిలకలపూడి డివిజన్ ఇన్చార్జ్ రాజు, మైకేల్ మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు, పాల్గొన్నారు.



# త్వరలో పట్టాలెక్కనున్న దివిసీమ కలల ప్రాజెక్టు

**మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్‌కు అతి త్వరలో ఆమోదం ఎంపీ బాలశౌరి**




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
గుంటూరు జిల్లాల మధ్య రవాణా రంగంలో నూతన అధ్యాయం మొదలుకానుంది. దశాబ్దాల కాలంగా దివి సీమ ప్రజలు ఎదురుచూస్తున్న మచిలీపట్నం - రేపల్లె కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు అతి త్వరలోనే అధికారిక పరిపాలనా ఆమోదం లభించనుందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి వెల్లడించారు. సుమారు రూ. 2,816 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. రైల్వే అట్లాస్‌లో చేరిన కొత్త రూట్ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వే (FLS) పూర్తయ్యింది. భారత రైల్వే శాఖ తన అధికారిక అట్లాస్ మ్యాప్‌లో ఈ రూట్‌ను అప్‌డేట్ చేయడం ప్రాజెక్టు పురోగతికి నిదర్శనం. ముఖ్యంగా పెనుమూడికి దక్షిణంగా దివిసీమ ప్రాంతాన్ని కలుపుతూ కృష్ణా నదిపై నిర్మించే భారీ రైల్వే బ్రిడ్జి ఈ ప్రాజెక్టులోనే అత్యంత కీలకమని ఎంపీ పేర్కొన్నారు. ప్రాజెక్టు ముఖ్యాంశాలుమొత్తం పొడవు 47.60 కిలోమీటర్లు.అంచనా వ్యయం రూ. 2,816 కోట్లు.కొత్త స్టేషన్లు పెనుమూడి, అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి, మాజేరు, రుద్రవరం.నిర్మాణ విశేషాలు 70 వంతెనలు, 24 అండర్-బ్రిడ్జిలు.నిర్మాణ పనులు ప్రారంభమైన 4 ఏళ్లలో పూర్తి చేయడం.వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (DPR)కు రైల్వే బోర్డు ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ సాకారమైతే దివిసీమ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. మౌలిక సదుపాయాల కల్పనలో ఇది ఒక మైలురాయి. వల్లభనేని బాలశౌరి, మచిలీపట్నం ఎంపీ కృతజ్ఞతల జల్లుఈ ప్రాజెక్టు మంజూరుకు విశేష కృషి చేసిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి ఎంపీ బాలశౌరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వార్తతో మచిలీపట్నం, రేపల్లె మరియు దివిసీమ ప్రాంత ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# పాఠశాల, కళాశాల బస్సుల ముందస్తు తనిఖీలు

**నిబంధనలు పాటించని పక్షంలో కఠిన చర్యలు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
రవాణా కమిషనర్ వారి ఆదేశానుసారం 2026-27 విద్యా సంవత్సరానికి సిద్ధమవుతున్న స్కూల్ మరియు కాలేజీ బస్సుల భద్రతపై రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో బుధవారం మచిలీపట్నం పరిధిలోని పలు విద్యా సంస్థల వాహనాలను కృష్ణా జిల్లా రవాణా అధికారి (RTO) షేక్ యూసబ్ సలాం స్వయంగా తనిఖీ చేశారు.లోపాల గుర్తింపుbతనిఖీల్లో భాగంగా వాహనాల్లో ఉన్న సాంకేతిక లోపాలను మరియు భద్రతా ప్రమాణాల కొరతను అధికారులు గుర్తించారు.14 రోజుల గడువు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాల యాజమాన్యాలకు హెచ్చరికలు జారీ చేస్తూ, లోపాలను సరిదిద్దుకోవడానికి 14 రోజుల సమయం కేటాయించారు.కఠిన హెచ్చరిక నిర్ణీత సమయంలోగా మార్పులు చేయని వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.పాల్గొన్న అధికారులు ఈ తనిఖీ కార్యక్రమం మచిలీపట్నం రవాణా కార్యాలయ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు (MVI) అయిన బి.ఎస్.ఎస్. నాయక్, ఎం.డి. ఎల్. సిద్ధిక్ మరియు నారాయణ స్వామి పర్యవేక్షణలో నిర్వహించబడింది.విద్యార్థుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. ప్రతి పాఠశాల యాజమాన్యం తప్పనిసరిగా రవాణా శాఖ నిబంధనలు పాటించాలి. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. కృష్ణా జిల్లా రవాణా అధికారి షేక్ యూసబ్ సలాం తెలిపారు .



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 14, మే 2026

# సీహెచ్‌సీలలో ఖాళీగా ఉన్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పోస్టులు త్వరలో భర్తీ చేస్తాం

## పోలవరం డీసీహెచ్ఎస్ డా.సాంబశివరావు



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని సీ హెచ్ సీ లో ఖాళీ గా ఉన్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పోస్టులు త్వరలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు పోలవరం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీ సీ హెచ్ ఎస్) డా. సాంబశివరావు తెలిపారు బుధవారం నాడు మండల కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ప్రసవాల కూడా పెరిగేటట్లు చూడాలని కోరారు. స్పెషలిస్ట్ వైద్యులను అన్ని సీ హెచ్ సీ లలో నియమించేందుకు కూడా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. ఆసుపత్రి లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఆసుపత్రి వైద్యాధి కారులు వైద్య సిబ్బంది, ఆసుపత్రి సేవల పై ప్రతీ రోజు ఐ వీ ఆర్ ఎస్ కాల్స్ తో ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నట్లు తెలిపారు. కనుక ప్రతీ ఒక్కరూ భాద్యత తో పనిచేయాలన్నారు. అలాగే సీ హె చ్ సీ లో దంత వైద్య పోస్టులు కూడా భర్తీ చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన ఆసుపత్రి లోని ఫార్మసీ, ల్యాబ్, ఎక్స రే, ప్రసూతి వార్డ్, పరిశీలించారు. రోగుల వార్డు సందర్శించి పలువురు రోగులతో మాట్లాడారు.

అనంతరం డీ సీహెచ్ఎస్‌ను వైద్యాధికారులు వైద్య స్థానిక సిబ్బంది వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ మహేష్ చింతూరు సూపరింటెండెంట్ డా.ఎం వీ కోటి రెడ్డి డా. సి తేజ డా. ప్రజ్వల, హెడ్ నర్స్, బి బుజ్జి, ఎం. దుర్గమ్మ, అనసూర్య, నరసమ్మ ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి దేవి ప్రసన్న, నగేష్, సుబ్బారావు, ఎన్ ఆర్ సీ కౌన్సిలర్ రమేష్, దిలీప్, సతీష్, జీవన్, అఖిల్, బాపిరాజు, శ్రావని, లక్ష్మి, బాయమ్మ, జానీ, సత్యవాణి, అమరావతి కన్నమ్మ, బాలు, సుమిత్ర, పావని, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక రేలా ఉత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని గిరిజన సంఘం ఆధ్వర్యంలో రేల ఉత్సవాలు జయప్రదం చేయాలని మండలం లోని బోదునూరు పాలగూడెం గ్రామాలలో గిరిజనుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు పాయం సీతారామయ్య మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు కాపాడడం ప్రతి ఒక్క ఆదివాసి బాధ్యత అని అన్నారు. ఏజెన్సీలో గిరిజనులు దోపిడీకి గురి అవుతున్నారని ఇప్పటికైనా మేల్కొని తమా చట్టాలు కోసం పోరాడాలని అన్నారు అంతరించిపోతున్న కలలను ఆచారాలను కాపాడాలని కోరారు. ఈ ఉత్సవాల ద్వారా ఆదివాసీ సమాజం ఒక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన ఈ ఏజెన్సీ ఈ పాలక ప్రభుత్వాల వల్ల ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ఆదివాసి తరలివచ్చి రేలా ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబు బొర్రయ్య రైతు సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు మడెం బాబురావు,కామయ్య, పొద్దయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్తిపాడులో 'లోకేష్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో

# చెరుకు రసం చలివేంద్రం ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ఎండల తీవ్రత దృష్ట్యా సామాన్య ప్రజల దాహార్తిని తీర్చేందుకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు పేర్కొన్నారు. బుధవారం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఫౌండేషన్ నియోజకవర్గ అధ్యక్షులు అడపా జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెరుకు రసం చలివేంద్రాన్ని వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్ముల కన్నబాబు మాట్లాడుతూ.. వేసవి కాలంలో బాటసారులు, రోగుల బంధువుల ఇబ్బందులను గుర్తించి ఉచితంగా చెరుకు రసాన్ని అందించడం గొప్ప విషయమన్నారు. మండపాక సుబ్బు మాట్లాడుతూ, నారా లోకేష్ స్ఫూర్తితో నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ చలివేంద్రం ఏర్పాటుకు చొరవ చూపిన అడపా జగదీష్ కుమార్‌ను నేతలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని, మాజీ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, సొసైటీ డైరెక్టర్ మదినే వెంకన్న దొర, టీడీపి జిల్లా వాణిజ్య విభాగ సభ్యులు పోలిశెట్టి శ్రీనివాస్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గొడే హరీష్ తదితరులు పాల్గొన్నారు. చలివేంద్రం వద్ద మొదటి రోజే పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి దాహార్తిని తీర్చుకున్నారు.

# చారిత్రక రాజా మైదానానికి మహర్దశ

### వాకింగ్ ట్రాక్ పనుల పరిశీలనలో అధికారులు...



ప్రజాభూమి ప్రతినిధి-తుని

పట్టణ నడిబొడ్డున ఉన్న చారిత్రక రాజా మైదానం ఆధునీకరణ దిశగా అడుగులు వేస్తోంది. బుధవారం ఈ మైదానంలో జరుగుతున్న వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులు మరింత వేగవంతమయ్యాయి. పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షించేందుకు మున్సిపల్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు మైదానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చే వాకర్స్‌తో అధికారులు ప్రత్యేకంగా సమావేశమై, ట్రాక్ నిర్మాణంపై వారి అభిప్రాయాలను, సలహాలను అడిగి తెలుసుకున్నారు. కేవలం వాకింగ్ ట్రాక్ సౌకర్యంతోనే సరిపెట్టకుండా, మైదానాన్ని సర్వసౌకర్యాలతో తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు. వ్యాయామంపై ఆసక్తి ఉన్న పట్టణ వాసుల కోసం మైదానంలో అత్యాధునిక ఓపెన్ జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేయాలని వాకర్స్ మున్సిపల్ డీఈ సతీష్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మైదానాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

# బ్రెయిన్ ట్యూమర్ గుర్తింపుపై పరిశోధనకు పీహెచ్‌డీ పట్టా

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి సమీపంలోని డాక్టర్ ఆర్.వి.ఆర్. ఎన్.ఆర్.ఐ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గొట్టిపాటి శ్రీనివాస్ బాబుకు గీతమ్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసింది. "ఎంఆర్‌ఐ చిత్రాల ఆధారంగా బ్రెయిన్ ట్యూమర్ల వర్గీకరణకు డీప్ లెర్నింగ్ విధానాల అమలు" అనే అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. పరిశోధన కాలంలో ఒక ఎస్‌సీఐ, మూడు స్కోపస్ ఇండెక్స్‌డ్ జర్నల్స్‌లో పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ యాజమాన్యం, అధ్యాపకులు ఆయనను అభినందించారు.

# దీపం కనెక్షన్ల బదిలీకి 'టీటీవీ' సదుపాయం

- లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా పౌరసరఫరాల అధికారి విజయభాస్కర్



ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

పోలవరం జిల్లాలోని 'దీపం' పథకం లబ్ధిదారులకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల బదిలీ ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ 'టీటీవీ' (టెర్మినేషన్ ట్రాన్స్‌ఫర్ వోచర్) సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్‌ఓ) విజయభాస్కర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

గ్యాస్ కనెక్షన్లను బదిలీ చేసుకోవాలనుకునే లేదా తిరిగి యాక్టివ్ చేసుకోవాలనుకునే లబ్ధిదారులు తమ పరిధిలోని గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించాలని సూచించారు. అక్కడ ఆధార్ కార్డు వివరాలను సమర్పించిన వెంటనే టీటీవీ జారీ చేస్తారని, దీని ద్వారా ఇతర ఏజెన్సీలకు కనెక్షన్ మార్చుకోవడం లేదా నిలిచిపోయిన కనెక్షన్లను పునరుద్ధరించుకోవడం సులభమవుతుందని వివరించారు. లబ్ధిదారులు తమ అవసరాన్ని బట్టి సిలిండర్, గ్యాస్ స్టవ్ తీసుకోవచ్చని స్పష్టం చేశారు. గ్యాస్ కనెక్షన్లకు సంబంధించి లబ్ధిదారులకు ఎలాంటి సందేహాలున్నా లేదా ఫిర్యాదులున్నా పరిష్కరించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు డీఎస్‌ఓ తెలిపారు. వినియోగదారులు 9494006092 నంబరును సంప్రదించి తగిన సమాచారం పొందవచ్చని ఆయన సూచించారు.

# ఒక ఉపాధ్యాయుడికి దక్కిన అరుదైన గౌరవం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

30 సంవత్సరాల క్రితం జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల కాజలో చదువుకున్న విద్యార్థి నేడు తన గురువు షేక్ పీర్ సాహెబ్ మాస్టారికి అరుదైన గౌరవం అందించాడు. ఆంగ్ల భాష లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన కాజ పశ్చిమ కు చెందిన మాతా రాజశేఖర్ ప్రైవేట్ రంగంలో పనిచేసిన తర్వాత స్వగ్రామం లో ఎం పి ఆర్ సేవా సెంటర్ ఏర్పాటుకు సంకల్పించి బుధవారం తన చిన్ననాటి ఉపాధ్యాయుడైన షేక్ పీర్ సాహెబ్ మాస్టారిపై ఉన్న అభిమానం తో ఆయన చేతుల మీదుగా సెంటర్ ను ప్రారంభింప చేసి తన గౌరవం చాటుకున్నాడు. ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఉన్న బంధాలు, ఆపేక్షలు మసక బారుతున్న నేటి కాలంలో రాజశేఖర్ తన చిన్ననాటి గురువు పై చూపిన అభిమానం పట్ల మాస్టారితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# బండి భగీరథను తక్షణం అరెస్టు చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరకా శ్యామల, మన్నవ యామిని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్య ఘటనలో పోక్సో కేసు నమోదై 72 గంటలు గడిచినా నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. నిందితుడిని రక్షించేందుకు అధికార ప్రభావం ఉపయోగిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. బాధిత కుటుంబంపై ఒత్తిడి తెస్తున్నారని, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. చట్టం పేదలకు ఒకలా, అధికారంలో ఉన్న వారికి మరోలా అమలవుతుందా అని ప్రశ్నించారు. పోక్సో కేసు నమోదైనప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. కేంద్ర మంత్రి కుమారుడు తప్పు చేస్తే చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారం చేసిన ఘటనలో బాక్స్ నమోదు అయినప్పటికీ సాధారణ ప్రజలకు, ఒక న్యాయం, మంత్రి కొత్తరత్రానికి మరొక న్యాయం అన్న చందంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన బండి సంజయ్ తక్షణమే తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు.

# ధరలు తగ్గించకపోతే భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటాం

## ఆక్వా రైతు సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మరియు అప్సడ తో ఫీడ్ కంపెనీల యజమానులు శుక్రవారం జరిగే సమావేశంలో పెంచిన మేత ధరలు ఉపసంహరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా అక్వా రైతులంతా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటామని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో జరిగిన రాష్ట్ర ఆక్వా కమిటీ సమన్వయ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో జయ భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, తదితరులు మాట్లాడారు. వనామి కంపెనీ టన్నుకు ఎనిమిది వేలు రూపాయలు, టైగర్ కంపెనీ టన్నుకు పదివేలు రూపాయలు పెంచి ఆక్వా రైతుల నడ్డి విరిసిందని విమర్శించారు. సమావేశంలో కృష్ణ, గుంటూరు, నెల్లూరు, ఏలూరు, తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# మెగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ ద్వారా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

అంగన్వాడీ లలో ప్రీ స్కూల్ పూర్తి చేసుకున్న పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏలూరులోని వెంకట్రావుపేట నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో మెగా ఎన్రోల్మెంట్ లో విద్యార్థుల ప్రవేశాలను బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలు, వారి తల్లితండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులు అయిన ఉపాధ్యాయులు , ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు, ఉచిత యూనిఫారాలు, డిజిటల్ క్లాసు రూమ్లు, నాణ్యమైన బోధన, ఇంగ్లీష్ మీడియం, మధ్యాహ్న భోజనపథకం, క్రీడా స్థలాలు, క్రీడా పరికరాలు, వంటి ఎన్నో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల లోని ప్రీ స్కూల్ నుండి 5 సంవత్సరాల వయస్సు దాటిన 7600 మంది చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యలో మానివేసిన విద్యార్థులను గుర్తించి, వారి తల్లితండ్రులతో మాట్లాడి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఐదు సంవత్సరాల వయస్సు నిండి అంగన్వాడీ ప్రీ స్కూల్ నుండి తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో మెగా డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు తెలియజేసి బడి బయట పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సదుపాయాలపై విద్యా శాఖ ముద్రించిన కరపత్రాలను పిల్లల తల్లితండ్రులకు కలెక్టర్ పంపిణీ చేశారు. డిఈఓ వెంకటలక్ష్మమ్మ, సమగ్ర శిక్ష ఏపిడి డా. పంకజ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ శారద, సమగ్ర శిక్ష అధికారులు ఎస్. నాగేశ్వరరావు, బి. భాస్కర రాజు, తహసీల్దార్ గాయత్రి, ఎంఈఓ లు వి. శ్రీనివాసరావు, అరుణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. రాజేశ్వరి, ప్రభృతులు పాల్గొన్నారు.

# జనగణనతోనే దేశ ప్రగతి.. ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి

- మారుమూల గిరిజన పల్లె కిండంగిలో కలెక్టర్ దినేష్ కుమార్ పర్యటన
- బైక్‌పై 4 కిలోమీటర్లు ప్రయాణించి గిరిజనుల వద్దకు..
- సమస్యల పరిష్కారానికి కలెక్టర్ హామీ



రాజవొమ్మంగి

దేశ భవిష్యత్తుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనకు అత్యంత కీలకమైన జనగణన (సెన్సెస్) ప్రక్రియలో ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా పాల్గొనాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామం కిండంగిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. లోదొడ్డి నుండి కిండంగి వరకు ఉన్న సుమారు 4 కిలోమీటర్ల దుర్భరమైన మార్గంలో కలెక్టర్ స్వయంగా మోటార్ సైకిల్ పై ప్రయాణించి గ్రామస్థులను చేరుకోవడం విశేషం.

### తొలిసారి డిజిటల్ పద్ధతిలో..

ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమైన కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2027 జనాభా గణనలో భాగంగా మొదటి విడత ఇంటింటి సర్వే మే 1 నుండి 30 వరకు జరుగుతుందని తెలిపారు. తొలిసారిగా ఈ ప్రక్రియను డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని, ఎన్యూమరేటర్లకు ప్రజలు ఖచ్చితమైన వివరాలు అందించి సహకరించాలని కోరారు. "ప్రజలు ఇచ్చే సమాచారం అత్యంత గోప్యంగా ఉంటుంది. 1948 జనగణన చట్టం ప్రకారం వివరాలు నమోదు చేయించుకోవడం మనందరి బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు.

### గిరిజనుల విన్నపం.. కలెక్టర్ స్పందన

కిండంగి గ్రామ ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి సరైన రహదారి లేదని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ.. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### నీటి సంరక్షణకు 'జలధార'

జిల్లాలో భూగర్భ జలమట్టం పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వివరించారు. ఈ వర్షాకాలం నుండి 'జలధార', 'జల హారతి' కార్యక్రమాల ద్వారా వర్షపు నీటిని వృధా కాకుండా చెరువులు, చెక్ డ్యామ్‌లకు మళ్లించేలా ఫీడర్ ఛానల్స్ నిర్మిస్తామని, ఈ పనులను ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు. పాల్గొన్న అధికారులు:కలెక్టర్ వెంట ఐటీడీఏ ఏపీవో (జనరల్) డి.ఎన్.వి. రమణ, తహసీల్దార్ ఏ.సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, ఈఈలు ఐ.శ్రీనివాసరావు, రవికుమార్, సింగయ్య, మాజీ సర్పంచ్ లోత రామారావు, డాక్టర్ పావని, ఎస్సై చిన్ని బాబు, ఏపీడీ ఎల్.రాంబాబు, ఉపాధి హామీ ఏపీవో బి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీలో ఉద్యాన పంటలకు సరైన ధర నిర్ణయించాలి





**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భూసేకరణలోని నిర్వాసితులకు ఉద్యాన పంటల పంటలకు నిబంధనల మేరకు ధరలను నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేటు గౌతమీ సమావేశ హాలులో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, రహదారి, తదితర ప్రోజెక్టుల నిమిత్తం భూసేకరణ చేసిన రైతులకు ఉద్యానవన పంటల పరిహారం నిబంధనల మేరకు చెల్లింపులు చేయాలన్నారు. నిబంధనలతో లేని డ్రాగన్ ఫ్రూట్ వంటి కొన్ని ఉద్యానవన పంటలకు అందించాల్సిన పరిహారాన్ని జిల్లా స్థాయి కమిటీలో సభ్యులతో చర్చించి న్యాయమైన రేట్లను నిర్ణయించాలని, రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బుట్టాయిగూడెం మండలం బుట్టాయిగూడెం రైతు నుండి 3.46 ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందని, సదరు భూమిలో రైతు డ్రాగన్ ఫ్రూట్ పండిస్తున్నారని, ప్రభుత్వ నిర్దేశించిన జీవోలో డ్రాగన్ ఫ్రూట్ పంటకు పరిహారం అంశం లేనందున జిల్లా స్థాయి కమిటీ పూర్తి అధ్యయనం చేసి రైతులకు నష్టం జరగకుండా రేటును నిర్ణయించాలని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు ఉన్న అనంతపురం, ప్రకాశం, పల్నాడు జిల్లలలో అక్కడ ఉన్నతాధికారులతో సంప్రతించి రేటును నిర్ణయించాలని ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియలో రైతులకు ఉన్న పంటలకు న్యాయమైన పరిహారం అందించే దిశగా అధికార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన జీవో ప్రకారం వివిధ పంటలకు అమలులో ఉన్న రేట్లను అనుసరించాలని, లేని పంటలకు జిల్లా స్థాయీ సంఘంచే రైతులకు సంతృప్తి చెందేలా రేట్లను నిర్ధారించి నష్టపరిహారాన్ని అందించాలని అన్నారు. జిల్లా స్థాయీ సంఘం సమావేశమై సంబంధిత పంటలు సాగు వ్యయం, దిగుబడి, మార్కెట్ ధరలు మరియు రైతులకు కలిగే నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన రేట్లు నిర్ణయించాలని ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ పారదర్శకంగా, రైతులకు అనుకూలంగా నిర్వహించబడాలని అధికారులకు సూచించారు. రైతులు అభ్యంతరాలు, సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. బుట్టాయి గూడెం మండలం బుట్టాయిగూడెం భూ సేకరణలో ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి బుట్టాయిగూడెం మండలం కుదలిపాడు, కూనవరం గ్రామ ప్రజలకు గృహాలను అప్పజెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో భూసేకరణల స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హబీబ్ భాషా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, జిల్లా పట్టు పరిశ్రమలు శాఖ అధికారి ఐ.శ్రీనివాసు, వెంకటరామన్నగూడెం శాస్త్రవేత్త డా.సుశీల, బుట్టాయి గూడెం మండలం ఉద్యానవన శాఖ అధికారి యన్.ప్రసన్నలక్ష్మి, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఉపాధ్యాయులకు డీఈవో షోకాజ్ నోటీసులు

- బదిలీ పేరుతో నగదు వ్యవహారం
- విచారణలో ఆరోపణలు నిజమని తేలినట్లు సమాచారం

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలోని అగిరిపల్లి మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మక్కె వేణు గోపాల్‌కు, ఈదర హైస్కూల్‌లో తెలుగు ఉపా ధ్యాయురాలిగా పనిచేస్తున్న గుజ్జుల అమ్మా జీకి ఏలూరు జిల్లా డీఈవో ఎం. వెంకట లక్ష్మమ్మ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గత బదిలీల సమయంలో ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని చెప్పి యూనియన్ నాయకుడిగా వ్యవ హరించిన మక్కె వేణుగోపాల్, గుజ్జుల అమ్మాజీ వద్ద నుంచి సుమారు రూ.3 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే బదిలీ జరగకపోవడంతో పాటు తీసుకున్న నగదును తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారం పై గతంలో పోలీస్ స్టేషన్‌తో పాటు విద్యా శాఖ అధికారుల సమక్షంలో పంచాయతీ కూడా జరిగినట్లు తెలిసింది. ఆ సమయంలో వేణుగోపాల్ దఫాల వారీగా నగదు తిరిగి చెల్లిస్తానని చెప్పి కొంత మొత్తం మాత్రమే ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని ఇప్పటివరకు చెల్లించలేదని సమాచారం. ఈ ఘటనపై డీఈవో వెంకట లక్ష్మమ్మ ఆదేశాల మేరకు నూజివీడు విద్యాశాఖ అధికారి సుధాకర్ విచారణ చేపట్టారు. విచారణలో ఆరోపణల్లో వాస్తవం ఉన్నట్లు తేలినట్టు సమాచారం. దీంతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నగదు ఇవ్వడం, తీసుకోవడం ఇద్దరిదీ తప్పేనని భావించి ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఈ విషయమై విద్యాశాఖ అధికారి సుధాకర్‌ను సంప్రదించగా, విచారణ పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు తెలిపారు.

## గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ పూర్తి చేయకుంటే సబ్సిడీ కట్



ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదారులకు ఈ-కేవైసీ ని తప్పనిసరి చేస్తూ కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. గ్యాస్ సిలిండర్ వినియోగదారులు తమ సబ్సిడీని నిరంతరాయంగా పొందాలంటే ప్రతి ఏటా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి. సాధారణంగా ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రతి ఏటా మే నెలలో దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. వినియోగదారులు తమ ఆధార్ వివరాలను గ్యాస్ కనెక్షన్‌తో ధృవీకరించుకో వాలి. ఈ ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో ప్రభుత్వం అందించే గ్యాస్ సబ్సిడీ నిలిచిపోయే ప్రమాదం ఉంది.

**ఈ-కేవైసీ చేసుకునే విధానాలు :** వినియోగదారుల సౌకర్యార్థం ఆయిల్ కంపెనీలు మూడు రకాల పద్ధతులను అందుబాటులోకి తెచ్చాయి. మొబైల్ యాప్ ద్వారా: వినియోగదారులు తమ గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన అధికారిక మొబైల్ యాప్ ద్వారా ఇంట్లోనే కూర్చుని ఫేస్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) ద్వారా కేవైసీ పూర్తి చేయవచ్చు. గ్యాస్ ఏజెన్సీ వద్ద: నేరుగా మీ గ్యాస్ డీలర్ కార్యాలయానికి వెళ్లి వేలిము ద్రలు వేయడం ద్వారా ఈ ప్రక్రియను ఉచి తంగా పూర్తి చేయవచ్చు.

**డెలివరీ బాయ్ ద్వారా:** సిలిండర్ డెలివరీ ఇచ్చే సమయంలో కూడా సిబ్బంది వద్ద ఉండే యాప్ ద్వారా బయోమెట్రిక్ పూర్తి చేసే వెసులుబాటు ఉంది.

**ముఖ్యమైన నిబంధనలు :** డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు లేదా గ్యాస్ రసీదుల మాదిరి గానే, ఈ ప్రక్రియకు ఎటువంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. సబ్సిడీ పొందే అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దీన్ని పూర్తి చేయాలి. ఒకవేళ నిర్ణీత గడువులోగా కేవైసీ పూర్తి చేయకపోతే, మార్చి లేదా మే నెల తర్వాత వచ్చే సబ్సిడీ జమ కాకపోవచ్చు. కేవైసీ ప్రక్రియ పూర్తి చేయడం వల్ల గ్యాస్ వినియోగంలో అక్రమాలను అరికట్టవచ్చని, అర్హులైన వారికే సబ్సిడీ అందుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## వట్లూరులో వైభవంగా శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు

పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో వెలసిన శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక శోభతో అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ వేడుకల ముగింపు సందర్భంగా బుధవారం జరిగిన ప్రధాన క్రతువులకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం నుండే వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యారాధన వంటి పవిత్ర కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో కుంభాబి , షేకం మరియు అకల్మష హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అమ్మవారిని దర్శించుకుని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల టిడిపి కార్యదర్శి వేగుంటసురేష్ బాబు సహా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మనమంతా హిందువులం - బంధువులం.. ఎస్సీ కులాల, ఎస్టీ తెగల ఆత్మీయ సమ్మేళనం




ప్రజాభూమి - బుట్టాయగూడెం

భారతీయ జనతా పార్టీ, పోలవరం నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో మనమంతా హిందువులం - బంధువులం పేరిట ఎస్సీ కులాల, ఎస్టీ తెగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్థానిక విద్యా రోహిణి హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ, సామాజిక సమరసతా వేదిక జాతీయ కన్వీనర్, ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గరికముక్క సుబ్బయ్య మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల హిందువుల చట్టపరమైన హక్కుల అవగాహన కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా 18వ కార్యక్రమం బుట్టాయిగూడెంలో చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ కె.శ్యాంప్రసాద్, శక్తి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శివరామకృష్ణ, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు అబ్బదాసుల భారత్ కుమార్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి.నిర్మల కిషోర్, పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్, ఏఎంసి వైస్ చైర్మన్ కె.రామకృష్ణ, బిజెపి మండల కన్వీనర్ కోసూరి రాజేష్, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం జిల్లా అధ్యక్షుడు దయ్యాల సీతారామాంజనేయులు, తదితరులు హాజరయ్యారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు



- కట్ ఆఫ్ తేదీకి తరువాత పరిహారాలు అందవు
- నాన్ రెసిడెన్స్ వారికి అవకాశాలు లేవు
- నిర్వాసితులకు స్పష్టం చేసిన ఆర్ అండ్ ఆర్ అధికారి రాములు నాయక్

ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల విషయంలో దళారీల మాటలను నమ్మి నష్టపోవద్దని ఐటిడిఏపిఓ, ఆర్ అండ్ ఆర్ అధికారి రాములు నాయక్ నిర్వాసితులకు స్పష్టమైన ఆదేశాలను అందజేశారు. బుధవారం వేలేరుపాడు తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆర్ అండ్ ఆర్ అధికారి రాముల నాయక్ మాట్లాడుతూ, గతంలో జరిగిన సర్వేలో ఓకే అయిన పేర్లకు మాత్రమే పరిహారాలు పునరావాసాలు అందుతాయని, అప్పట్లో పెండింగ్లోబడ్డ ఏ ఒక్కరికి చిల్లిగవ్వ పరిహారం అందబోదని స్పష్టం చేశారు. ఈ విషయంలో అది చేస్తాం, ఇది చేస్తాం పరిహారాలు ఇప్పిస్తామని మోసపూరిత మాటలతో మీ వద్దకు వచ్చే దళారీలను అస్సలు నమ్మవద్దని హెచ్చరించారు. గతంలో తాము ఏర్పాటు చేసిన గ్రామసభల్లో పెద్ద మొత్తంలో ఫిర్యాదులు అందాయని వాటిలో ముఖ్యంగా నాన్ రెసిడెన్స్, 18 సంవత్సరాలు నిండిన వారికి పరిహారాలు అందించాలని, చనిపోయిన వారికి మంజూరైన పరిహారాలను వారి వారసులకు ఇప్పించాలని, గృహ నష్టపరిహారాలను పెంచి ఇవ్వాలని అందినవి అన్నారు. వీటన్నిటిని తాము తమ పై అధికారులకు నివేదించడం జరిగిందని, వారు వీటిపై ప్రత్యేక బృందాలను ముంపు గ్రామాలకు పంపి, ప్రత్యేక సర్వేలు చేపించినారని, అప్పుడు సైతం అర్జీదారులు ఎవరు గ్రామాలలో లేనట్లు ఆ బృందాలు నివేదికలు అందించారన్నారు. కావున అవి ఏమి రావని స్పష్టం చేశారు. అయినప్పటికీ కొందరు దళారులు మేము ఇప్పిస్తాము. మా చేతిలో అధికారులు ఉన్నారు. ప్రజా ప్రతినిధులు ఉన్నారు. తప్పక ఇప్పిస్తాము మమ్ములను నమ్మండి .మీ ఆధారాలు తోపాటు కొంతమేర నగదు ముందు చెల్లించండి అని నిర్వాసితుల వద్దకు తిరుగుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయన్నారు. అదంతా బూటకమని ఎవరి వల్ల ఏ ఒక్క పరిహారం అందే పరిస్థితి ఉండదని తేల్చి చెప్పారు. కావున ఏ ఒక్కరూ దళారుల చేతుల్లో మోసపోవద్దని పలుమార్లు ఆర్ అండ్ అధికారి రాములు నాయక్ ఈ సమావేశంలో నొక్కి వక్కాలించారు. గతంలో గ్రామ సభల్లో మీరే "అంటే ఆర్ అండ్ ఆర్ అధికారి" ఆధారాలు ఉన్న వారికి తప్పక పరిహారాలు అందిస్తామని చెప్పారు కదా! అన్న విలేకరుల ప్రశ్నకు, అది గతంలో మాట, ప్రస్తుత పరిస్థితులు వేరు, ప్రభుత్వం ఈ విషయంలో ఈ విధంగా తేల్చి చెప్పిందని బదులిచ్చారు. మృతి చెందిన వారికి సైతం మరి ఎంతోమందికి, వారి వారసులకు పరిహారాలు అందించడం జరిగిందని, కావాలనే కొందరికి ఆపినట్లు స్పష్టం అవుతుందని ప్రశ్నించగా, అది కూడా తన హయాంలో జరగలేదని, ప్రస్తుతం ఆ విధంగా ఇచ్చే పరిస్థితి కూడా లేదన్నారు.

ఈ విధంగా పీవో చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ముంపు గ్రామాలలోని నిర్వాసితుల్లో నైరాశ్యం నెలకొంది. ఇదే జరిగితే పాలక ప్రభుత్వంపై భారీ ఎత్తున ఉద్యమించటం తప్పదని, ఈ విషయం లో ఏ రాజకీయ పార్టీ కలిసి వస్తే వారికే రాగల స్థానిక సంస్థ ఎన్నికల్లో లాభం చేకూరగలదన్న ప్రచారాలు మార్మోగుతున్నాయి.

ప్రత్యేక బృందాలు వచ్చినప్పుడు లేకుంటే! లేనట్లేనా? ఇది ఎక్కడ న్యాయం? తరచూ వచ్చి పడుతున్న గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకొని, బ్రతుకు జీవుడా అంటూ ఇతర ప్రాంతాలకు వెళ్లి కూలో నాలో చేసుకుని బ్రతికే వారము ఎలా ఉంటామని పేర్కొంటున్నారు. సర్వే వారు వస్తారని ఖాళీగా గృహాల్లో ఉండి ఎదురు చూడాలా అని ప్రశ్నిస్తున్నారు. అలా ఉంటే తమకు భుక్తి ఎలా గడుస్తుందని, ఇవన్నీ పాలకులకు కానీ, అధికారులకు కానీ పట్టవా? అన్న ప్రశ్నలు దావనంలా వినిపిస్తున్నాయి. ఈ విషయంలో పాలక కూటమి ప్రభుత్వం పునరాలోచించి నిర్వాసితుల పట్ల తగు న్యాయం చేయకుంటే, తగు మూల్యం సైతం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరికలు చేస్తున్నారు.

## కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు



ప్రజాభూమిప్రతినిధి - ఏలూరు జిల్లా

తిరుమల తిరుపతి లో కొలువై ఉన్న కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని బుధవారం ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో వారికి వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనం తరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సస్యశ్యామలంగా పాలించాలనే ఆశయంతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని సంకల్పంతోనూ ఈ పూజలు నిర్వహిం చామన్నారు. ఆ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శాంతి సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

నీట్ ఎగ్జామ్2026 పేపర్ లీకేజీ పై ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ తీవ్ర విమర్శలు గుప్పెత్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష కు 24 గంటలముందు ప్రశ్న పత్రంలోని 122 ప్రశ్నలు వేలం పద్ధతిలో లీక్ చెయ్యటం నిజంగా సిగ్గుచేటని దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుని, ప్రశ్నార్థకంగా మార్చిందని, రాత్రిపగలు కష్టపడి చదివిన విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు తీవ్ర మనోవ్యధ కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, బీజేపీ ప్రభుత్వం లో ఇప్పటివరకు 89 సార్లు వివిధ పరీక్షల నిర్వహణ లో ఈ విధమైన లీకేజీ సమస్య ఉత్పన్నమైందంటే పరీక్షల నిర్వహణ పై కేంద్ర ప్రభుత్వం కు ఉన్న చిత్తశుద్ధ ఏమిటో అర్థమవుతున్నదని ఆయన ఎద్దేవాచేశారు. ఇటువంటి సంఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాలలో తరచుగా జరగటం పూర్తిగా మోడీ నైతికతక కు నిదర్శనం అని ఆయన విమర్శించారు.

## రైతులు రైతు సేవల అనువర్తనం వినియోగించుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

రైతులందరూ వ్యవసాయ శాఖ అందుబాటులోకి తీసుకొచ్చిన రైతు సేవల అనువర్తనాన్ని వినియోగించు కోవాలని మండల వ్యవసాయ అధికారి జె. భవాని సూచించారు. ఈ అనువర్తనం ద్వారా పంటల ప్రణాళికలు, వాతావరణ సూచనలు, చీడపీడల హెచ్చరికలు, మార్కెట్ ధరలు, నేల ఆరోగ్య వివరాలు, యూరియా వినియోగ సిఫార్సులు, వ్యవసాయ యంత్రాల బుకింగ్, పంట సాగు విజ్ఞాన దృశ్యాలు వంటి అనేక సేవలు పొందవచ్చన్నారు. రైతులు ప్లే స్టోర్ ద్వారా స్వయంగా అనువర్తనాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నమోదు చేసుకోవచ్చని, అవసరమైతే రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహాయం పొందవచ్చని తెలిపారు. అనంతరం మండలంలోని చొప్పరమెట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఇప్పటివరకు మండలంలో 176 మంది రైతుల నుంచి 1428 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇంకా ధాన్యం విక్రయించని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించుకో వాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గిరిజన పథకాలపై అవగాహన కల్పించాలి

- మే 18 నుంచి 25 వరకు ఐఈసీ ప్రచార కార్యక్రమాలు
- కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశం



ప్రజాభూమి - రంపచోడవరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం అమలు చేస్తున్న పీఎం జన్మన్, ధర్తి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకాలపై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "జన్ భాగీదారి - సబ్సే దూర్, సబ్సే పహలే" అనే నినాదంతో మే 18 నుండి 25 వరకు వారం రోజుల పాటు దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ఐఈసీ ప్రచార కార్యక్రమాలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.నోడల్ అధికారిగా ఏపీవో రమణ నియామకంఈ కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా స్థాయి నోడల్ అధికారిగా రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో డి.ఎన్.వి. రమణను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలవరం జిల్లా స్థాయి అమలు కార్యాచరణ ప్రణాళికను మే 15 నాటికి సిద్ధం చేసి, సంబంధిత శాఖలకు పంపాలని స్పష్టం చేశారు.గ్రామ స్థాయిలో ప్రత్యేక శిబిరాలుముఖ్యంగా పీవీటీజీ గిరిజనులు ప్రభుత్వ పథకాల ఫలాలను పొందేలా గ్రామ స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆదిసేవా కేంద్రాల ద్వారా 'జన సునవాయి' నిర్వహించి, గిరిజనుల ఫిర్యాదులను పరిష్కరించా లన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు సికిల్ సెల్ ఎనీమియా, పోషకాహార లోపంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.విజయగాథలకు ప్రచారంగిరిజన యువత, మహిళా పారిశ్రామికవేత్తల విజయగాథలను సామాజిక మాధ్యమాలు, మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- శ్రీ సత్యసాయి జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి
- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని బుధవారం విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు శివ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ రోజు రోజుకు అనేక సమస్యలతో క్షీణిస్తుండగా ప్రభుత్వం మాత్రం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందని ఆరోపించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ఇప్పటికీ ప్రభుత్వ యూనివర్సిటీ లేకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందించే చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా హిందూపురం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉర్దూ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హిందూపురం ప్రాంతంలో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నప్పటికీ సరిపడే ప్రభుత్వ విద్యాసంస్థలు లేక ప్రైవేట్ కళాశాలలపై ఆధారపడాల్సి వస్తోందని, అధిక ఫీజుల కారణంగా పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉర్దూ మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఉర్దూ కళాశాల ఏర్పాటు చేయాలని, ఎన్నికల సమయంలో యువగళం పాదయాత్రలో విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చేయాలి కోరారు. ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. యువత భవిష్యత్తుతో ఆటలాడకుండా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.10,600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. బకాయిలు విడుదల కాకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు కళాశాల ఫీజులు చెల్లించలేక చదువులు మధ్యలోనే ఆపే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల విద్యను కొనసాగించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని, చదువులు పూర్తి చేసిన యువతకు సరైన ఉద్యోగ అవకాశాలు లేక నిరాశలో జీవిస్తున్నారని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించాలని కోరారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మౌలిక సదుపాయాలు లేకపోవడం, భోజన నాణ్యత సరిగా లేకపోవడం, మెస్, కాస్మోటిక్ చార్జీలు తక్కువగా ఉండటం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటోందని పేర్కొన్నారు. వెంటనే మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కాగా ఈ నెల 15న పుట్టపర్తి జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్న ముఖ్యమంత్రిని విద్యార్థి సంఘాల నాయకులు అడ్డుకుంటామని తెలిపారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఉపాధి సాధనలో విజయవంతమైన అంబికా ఫౌండేషన్ జాబ్ మేళా



ప్రజాభూమి ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోని రామనగర్ లో కమ్మ భవన్ నందు బుధవారం అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఫాక్సికాన్ సహకారంతో అనంతపురంలో నిర్వహించిన మహిళల ప్రత్యేక జాబ్ మేళా విజయవంతంగా పూర్తయ్యింది. ఈ కార్యక్రమానికి




ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కుమారుడు, అంబికా ఫౌండేషన్ చైర్మన్ డా. అంబికా వీక్షిత్ హాజరై మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 205 మంది మహిళా అభ్యర్థులు నమోదు చేసుకోగా, అందులో 53 మంది ఆన్‌లైన్ ప్లేస్‌మెంట్ ద్వారా 49 మంది ఆఫ్‌లైన్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన మహిళలు పాల్గొని ఉద్యోగ అవకాశాలపై ఆసక్తి కనబరిచారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జిల్లా అధ్యక్షులు సరిపుట సూర్యనారాయణ, కమ్మ సంఘం అధ్యక్షులు ఎం. నాగన్న, కేసన్న, హాస్పిటల్ కమిటీ సభ్యులు నర్సింహులు, డ్రెస్సి మెంబెర్ శివ ప్రసాద్, సిద్దేశ్వర్, కిరణ్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అంబికా ఫౌండేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.

## రూపేంద్ర తొలి వర్ధంతి సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలం మలక వేముల కు చెందిన రూపేంద్ర పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. అమ్మడుగూరు మండలం గాజులపల్లి సమీపంలోని శ్రీ మాతృ



వృద్ధాశ్రమంలో మలకవేముల గ్రామానికి చెందిన బండి రూపేంద్ర తొలి వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం భావోద్వేగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరం తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు యువకుడు రూపేంద్ర అకాల మరణం చెందగా, ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు చేపట్టి మానవతా విలువలను చాటుకున్నారు. ఈ సందర్భంగా రూపేంద్ర తండ్రి బండి మల్లికార్జున ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు భోజనాలు పెట్టి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అలాగే అవసరమైన పండ్లు, దినసరి వినియోగ వస్తువులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు రూపేంద్ర చిన్న వయసులోనే అందరితో కలిసిమెలిసి ఉండే మంచి స్వభావం కలిగిన విద్యావంతుడని గుర్తు చేసుకున్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ, మరణించిన వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని తెలిపారు. యువతలో సేవా భావం పెంపొందాలని, ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. రూపేంద్ర కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూపేంద్ర తల్లి బండి నాగేశ్వరి, చెల్లెలు ధనుష్క, కుటుంబ సభ్యులు కాంతమ్మ, లక్ష్మీనారాయణతో పాటు బంధువులు, గ్రామస్తులు, ఆశ్రమ వృద్ధులు పాల్గొన్నారు. అనంతరం రూపేంద్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీశైలంలో కూడా రూపేంద్ర జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఒక యువకుడి అకాల మరణం కుటుంబానికి తీరని లోటని, అయితే ఆయన పేరుతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## తూమకుంటలో స్వచ్ఛపథం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండలం తూమకుంటలో బుధవారం స్వచ్ఛపథం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజారోగ్యం నిమిత్తం అదనపు శ్రామికులు ద్వారా రహదారికి ఇరువైపులా ఉన్న చెత్త దిబ్బలు గుర్తించి తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయించడంతోపాటు చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయితీ కార్మికులకు అందజేయాలన్నారు. ముఖ్యంగా ఇళ్లలో ఉత్పత్తి అయ్యే చెత్తలో తడి, పొడి చెత్తను వేరుగా అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల బకాయి జీతాలు చెల్లించాలి

### -కార్మిక నాయకుల నిరసన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

తూమకుంట పారిశ్రామిక వాడలోని పవర్ గేర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత రెండు రోజులుగా చేస్తున్న నిరసనలకు మద్దతుగా తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు మాట్లాడుతూ, పవర్ గేర్ కార్మిక సంఘం సభ్యులకు యాజమాన్యం అగ్రిమెంటులో పొందుపరచిన మేరకు ఇంక్రిమెంట్, నాలుగు నెలలుగా పెంచలేదని పేర్కొన్నారు. అదేవిధంగా అరియర్స్ చెల్లించలేదని, లీవ్ శాలరీ ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. బకాయి ఉన్న వేతనాలతో పాటు కార్మికులకు అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం చెల్లించని పక్షంలోకార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు వెంటనే న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్య పరిష్కారం చేసేంతవరకు నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు తిప్పేస్వామి, ఆనంద్, బాబు, శ్రీనాథ్, శేఖర్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు బనాయించడం తగదు

### -వైకాపా యువజన విభాగం నిరసన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

కర్నూలు నగర వైఎస్ఆర్సీపి యువజన విభాగం అధ్యక్షులు బాలుపై కూటమి ప్రభుత్వం కక్షగట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని వైకాపా యువజన నాయకులు మనోజ్ ఆరోపించారు. బాలుపై అక్రమ కేసులు బనాయిస్తూ, అతన్ని చాలా మనోవేదనకు గురి చేయడంతో ఆ వేధింపులు తాళలేక బాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బుధవారం వైకాపా యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.లిఈ సందర్భంగా రెడ్ బుక్ రాజ్యాంగం నశించాలి, పోలీసుల వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నాయకులపై రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ, మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాబోవు రోజుల్లో ప్రజలే దీనికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమంలో పాల్గొన్న: ఎంపీ అంబిక



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలం గ్రామం లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమంలో బుధవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ పాల్గొని



అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా అనిపించిందన్నారు. 28 సంవత్సరాల తర్వాత గ్రామస్తులంతా ఒక్కటై భక్తి శ్రద్ధలతో పెద్దమ్మతల్లి దేవర నిర్వహించడం గ్రామ ఐక్యతకు, సంప్రదాయాలకు నిదర్శనం అన్నారు. బుక్కరాయసముద్రం గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించాను. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను, పెద్దలను, నాయకులను, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని కోరుకున్నాను. ఈ కార్యక్రమంలో చిన్నకులప్ప, సురేష్, నరేష్, పూజారి ఆంజనేయులు, రమేష్, కాంట్రాక్టర్ వెంకటేష్, సాయి, వసంత, నరసింహులు హాస్పిటల్ కమిటీ సభ్యులు, వెంకటేశ్వర్లు రెడ్డి, సూరి, బంధుకు రాజా, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా తయారీ రంగంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే చాలా ఉన్నత స్థాయిలో ఉంది

### తిరుపతి జిల్లా తయారీ రంగంలో రాష్ట్రంలోని ప్రత్యేక స్థానం సంపాదించింది : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా తయారీ రంగంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే చాలా ఉన్నత స్థాయిలో ఉందనీ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు తిరుపతి ఎకానమిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళిక పై జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులపై రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి, డిఆర్ఓ నరసింహులు జిల్లా శాఖ అధికారులతో కలిసి సమీక్షించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా తయారీ రంగంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే చాలా ఉన్నత స్థాయిలో ఉందనీ అన్నారు. ఇది మంచి సంకేతమని భవిష్యత్తులో మనం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయం నుండి పరిశ్రమలు సేవా రంగానికి మారాలని అన్నారు. సేవా రంగాల వాటా ఎక్కువగా ఉండాలని అప్పుడే పెట్టుబడులు ఉపాధిగా మారి ఆర్థిక వృత్తిగా మారుతాయి అని ఆ సామర్థ్యం తిరుపతి జిల్లాకు ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో తయారీ మౌలిక సదుపాయాలతో పాటు ఓడరేవు జాతీయ రహదారుల మరియు రాష్ట్ర రహదారులతో బలమైన నెట్వర్క్ అందుబాటులో ఉందన్నారు. పారిశ్రామిక హబ్ దిశగా జిల్లాను అభివృద్ధి చేయాలన్నారు. పరిశ్రమలు వచ్చినప్పుడు అవి కేవలం పారిశ్రామిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మాత్రమే కాకుండా వాటికి సంబంధించిన నివాస, పట్టణ ప్రణాళిక మరియు సేవా రంగా ప్రణాళికలు కూడా ఇందులో అంతర్భాగం కావాలన్నారు. నిత్యం తిరుపతి, తిరుమల దర్శనానికి వేల సంఖ్యలో ప్రజలు నగరానికి వస్తుంటారని వారు కాసేపు సేద తీరేలా సమయం చేకూర్చే దిశగా ఆలోచన చేయాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పథంలో జిల్లా నడపాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తిరుపతి జిల్లా అభివృద్ధి పారిశ్రామిక విస్తరణ పట్టణీకరణ మరియు భవిష్యత్తు మౌలిక సదుపాయాలలు, పారిశ్రామిక వృద్ధి విద్యాసంస్థలు ఆర్థిక పురోగతి గ్రేటర్ తిరుపతి కార్పొరేషన్ వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి కి తెలియజేశారు. జిల్లాలో సుమారు 30 వేల ఎకరాలకు పైగా పారిశ్రామిక భూభాగం క్రియాశీలకంగా ఉందని తెలిపారు, శ్రీ సిటీ, నాయుడుపేట ఈఎంసి క్లస్టర్లు ప్రాంతాలలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. వీటి అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. తిరుపతి జిల్లా తయారంగంలో రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు, జిల్లా జిడిపిలో తయారీ రంగం వాటా 36% ఉందని అన్నారు. చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ విసి ఐ సి జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడులకు ప్రధాన కేంద్రాలుగా మారాయన్నారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో కలంకారీ కళ, సాంప్రదాయ చెక్క కళాకృతులకు మంచి ప్రాచుర్యం ఉందని తెలిపారు. తిరుపతిలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి మరియు ప్రయాణికుల రద్దీని సులభతరం చేయడానికి తిరుపతి ఇంటర్ మోడల్ స్టేషన్ ( ప్రతిపాదించబడిందన్నారు. మల్లమడుగు రిజర్వాయర్ తిరుపతి, తిరుమల ప్రాంతాలకు త్రాగునీటిని అందించడంలో ఈ ప్రాజెక్ట్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. హెరిటేజ్ ఎకానమీ మరియు ఆర్టిసనల్ క్లస్టర్స్ భాగంగా గ్రామీణ జీవనోపాధిని పెంపొందించడానికి, స్థానిక కళలను కాపాడటానికి మరియు సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహించడంతోపాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఇంకా జిల్లాను అభివృద్ధి దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకొని రాణించాలి

### సాయిలక్ష్య బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవంలో వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

మహిళలు ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చు కొని తమ వ్యాపార రంగంలో రాణించాలని, బ్యూటీ పార్లర్ కు వచ్చే మహిళలకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని సాయిలక్ష్య బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నమున్సిపల్ వైకాపాఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ లు అన్నారు.చర్మ సౌందర్య నిపుణురాలు లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో సాయిలక్ష్య బ్యూటీ పార్లర్ లోప్రత్యేక పూజల్లో పాల్గొని యజమానురాలు లక్ష్మీప్రసన్నని అభినందించి ఆధునిక పద్ధతులను అందిపుచ్చు కొని తమ వ్యాపార రంగంలో మరింత రాణించాల ని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ప్రసన్న కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని ఏఎంఏ ఫంక్షన్ హాల్ లో ఎర్రంరెడ్డి పల్లె కు చెందిన చప్పిడి క్రిష్ణారెడ్డి,లక్ష్మిదేవి ల కుమారుడు చప్పిడి రాజ శేఖర్ రెడ్డి, సుమిత్ర ల వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ వివాహ మహోత్సవానికి పులివెందుల మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి , పులివెందుల మునిసిపల్ మాజీ చెర్మన్ వరప్రసాద్ , మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గండి అంజన్నను దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

### - మంత్రిని సన్మానించిన దాసరి రవిశంకర్



ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాల్లో ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో వైభవంగా కొనసాగుతున్న శ్రీ వీరాంజనేయస్వామివారి కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఆలయ పాలక మండలి చైర్మన్ వెంకటస్వామి, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామిలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం 14 మే 2026

# గండి శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకున్న తులసి రెడ్డి



ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి బుధవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ గండి క్షేత్రం అత్యంత పురాతనమైన, పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందన్నారు. పాపాగ్ని నది తీరాన వెలసిన ఈ దేవస్థానానికి విశిష్టమైన చారిత్రక, పురాణ ప్రాశస్త్యం ఉందని తెలిపారు. శ్రీరాముడు ఆంజనేయ స్వామి చిత్రాన్ని ఇక్కడి రాతిపై గీశాడనే విశ్వాసం భక్తుల్లో ఉందన్నారు. గండి శ్రీ వీరాంజనేయ స్వామివారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేశు, కుమారి వర్ణిక లక్ష్మి, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా గడ్డపై పులివెందుల కుర్రాడు భూమిరెడ్డి సాయి శ్రీనివాసరెడ్డి సంచలనం

## 25ఏళ్లకే డ్యూయల్ లైసెన్స్ సాధించిన భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపిన మంత్రి నారా లోకేష్




ప్రజాభూమి,పులివెందుల

తెలుగు సమాజానికి గర్వకారణంగా, పులివెందుల వాసి టీఎన్ఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి , కేవలం 25 సంవత్సరాల వయస్సులోనే అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో లైసెన్స్ పొందిన అటార్నీగా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో గొప్ప విషయం అని మంత్రి నారా లోకేష్ అన్నారు.అదే కాకుండా, మొదటి ప్రయత్నంలోనే ఈ విజయాన్ని సాధించడం మరింత విశేషమని తెలిపారు.ఇంకా గర్వించదగ్గ విషయం ఏమిటంటే, ఈ యువ ప్రతిభావంతుడు 25 సంవత్సరాల వయస్సులోనే భారత్ , అమెరికా రెండు దేశాల్లోనూ లైసెన్స్ పొందిన లాయర్‌గా నిలిచారు. ఇది నిజంగా అరుదైన, అద్భుతమైన సాధన అని ఆయన పేర్కొన్నారు.మీ భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కడప పట్టణంలో జనగణ సర్వే పనితీరునుపరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర



ప్రజా భూమి, కడప సిటీ :

కడప నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర నేడు నగర పరిధిలో జరుగుతున్న జనగణన సర్వే పనితీరును పరిశీలించేందుకు జిల్లా ఇన్‌చార్జ్ సెన్సస్ అధికా రి మోహన్‌తో కలిసి నాగరాజు పేట,మోచంపేట వార్డు పరిధి లో క్షేత్రస్థాయి పర్యటన నిర్వ హించారు. ఈ సందర్భంగా స ర్వేనిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ల పనితీరును పరిశీలించి, వా రు సర్వే నిర్వహిస్తున్న విధాన శీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.సర్వే పురోగతిని సమీక్షించి, జనగణన ప్రక్రియను త్వరితగతిన, సమర్థవంతంగ పూర్తి చేయడానికి పలు చూస నలు అందించారు.ప్రజలు జ నగణన కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, ఖచ్చిత మైన సమాచారాన్ని ఇవ్వడం ద్వారా దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాల ని అడిషనల్ కమిషనర్ రాకే ష్ చంద్ర పేర్కొన్నారు.

# శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్

## - అభివృద్ధి పనులపై అధికారులకు ఆదేశాలు



ప్రజాభూమి, వేంపల్లె

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ బుధవారం వేంపల్లి సమీపంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం (ఎద్దుల కొండ దేవస్థానం)ను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం విశిష్టత, స్థల పురాణం గురించి కమిషనర్ ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎద్దుల కొండపై చేపట్టవలసిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని దేవాదాయ శాఖ స్థపతికి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి శంకర్ బాలాజీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ పీవీ రమణ, కార్యనిర్వహణాధికారి కె. సుభాష్, రిటైర్డ్ దేవాదాయ శాఖ డీఈ గంగయ్య, జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయ పర్యవేక్షకురాలు జీ. రమణమ్మ, శ్రీ పొలతల మల్లేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కృష్ణా నాయక్, కడప డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీదారు శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేసే మౌనిక ప్రథమ వర్ధంతి నిరాశ్రయులకు పండ్లు పంపిణీ



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నగరిగుట్ట పట్టణ ప్రాథమిక ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ కుమార్తె నేసే మౌనిక ప్రథమ వర్ధంతి సందర్భంగా నగరిగుట్టలోని నిరాశ్రయుల ఆశ్రమం లోని వృద్ధులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, తండ్రి సురేష్, చెల్లెలు నేసే స్వరూప ల చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాఘవేంద్ర రెడ్డి, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ ఆలయంలో ముగిసిన భాగవత సప్తహ పఠనం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలో నిరింగురోడ్డు సమీపంలో ఉన్న శ్రీ కృష్ణ ఆలయం లో బుధవారం ఘనంగా భాగవత సప్తహ పఠనం ముగిసింది. పులివెందుల భాగవత భక్త సమాజం నిర్వహణలో దాత తులసీశ్వర రెడ్డి ,సావిత్రమ్మ ల సహాయ సహకారం తో 7 రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. పగలు ,మధ్యాహ్నం ,రాత్రి, భాగవత పండితులకు భోజనం ఏర్పాటు కూడా వారు చేయించారు. వారిని ఘన సత్కారం చేసారు . బుధవారం ఉదయం 11 గంటలకు మంత్ర పుష్పం మహిళలచే ఆలయం చుట్టూ కలశ ప్రదర్శనం ఓం నమో భగవతే వాసు దేవాయ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. ఈ కార్యక్రమం లో సమాజం సలహాదారుడు గొందిపల్లి నారాయణరెడ్డి ,సమన్వ య కర్త డి గంగిరెడ్డి కార్య నిర్వాహకుడు తొండూ రు నారాయణరెడ్డి, కార్యదర్శి కేకేకొట్టాల రంగనాథం తాళ్ళపల్లి గురురెడ్డి,స్వామి గుడి నిర్మాత వడ్డెమా ను రామలింగారెడ్డి మీడియా కన్వీనర్ యాగంటి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది నిర్లక్ష్యంతో మూతపడ్డ రైతు భరోసా కేంద్రాలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట, బొగ్గిడివారిపల్లి గ్రామాల్లో బుధవారం రైతు భరోసా కేంద్రాలు మూతపడ్డాయి. ఈ-క్రాప్ (ఫార్మర్) రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులు కేంద్రాలు మూసి ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం సేవలను అందుబాటులోకి తెచ్చినా, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కేంద్రాలు మూతపడ్డాయని రైతులు మండిపడ్డారు. సిబ్బంది బంధువులు మరణించడం వల్లే విధులకు హాజరుకాలేదని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు. ఇకపై ఇలాంటి పొరపాట్లు జరగకుండా నిరంతరం కేంద్రాలు తెరిచి ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు.

# అవోపా వ్యవస్థాపకుడు కృష్ణయ్య చెట్టి జయంతి వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లె ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) వ్యవస్థాపకులు కీ.శే. కె.ఆర్. కృష్ణయ్య చెట్టి 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అవోపా అధ్యక్షులు బైరిశెట్టి వెంకటసునీల్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పట్టణంలోని అమ్మవారిశాల కార్యాలయంలో కృష్ణయ్య చెట్టి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అవోపా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సేవే లక్ష్యంగా అవోపా సంస్థ స్థాపించబడిందన్నారు. ఆర్యవైశ్య పేదల అభ్యున్నతికి అవోపా సంస్థ విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. వ్యవస్థాపకుడు కృష్ణయ్య చెట్టి ఆశయాలకు అనుగుణంగా వేంపల్లెలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని ఇతర వర్గాల వారికి కూడా వైద్య సేవలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# టక్కోలి పంచాయతీ కాజీపల్లి ఎస్టీ కాలనీలో తీరిన తాగునీటి సమస్య



ప్రజాభూమి, సిద్దవటం:

కూటమి ప్రభుత్వ పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సిద్ధవటం మండలం టక్కోలి గ్రామ పంచాయతీ పరిధిలోని కాజీపల్లి ఎస్టీ కాలనీలో సుదీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన, నారా లోకేష్ నాయకత్వం, రాజంపేట ఇంచార్జి జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో ఈ కాలనీకి కొత్త మోటార్, పంపు, స్టార్టర్, వైర్ కనెక్షన్, మరియు పైప్‌లైన్ కనెక్షన్‌ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, ధర్మసేన రెడ్డి, శంకర్ మరియు ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా నాయకులు నాగముని రెడ్డి గారు స్పష్టం చేశారు.

# ఆటో యూనియన్ ఏర్పాటుకు రంగం సిద్ధం

## ఆటో డ్రైవర్లకు అండగా ఉంటామన్న తూగుట్ల మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల : పులివెందుల మున్సిపల్ పరిధిలో ఆటో డ్రైవర్ల శ్రేయస్సు కోసం ఒక మంచి సంకల్పంతో తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆటో యూనియన్ ఏర్పాటు చేయాలని రాజీవ్ కాలనీ సమీపంలో బుధవారం ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాతూగుట్ల మధు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్య లు తరుచూ తమ దృష్టికి రావడంతో వారికి అండగా ఉండాలని ఆలోచన చేసినట్లు ఆయన తెలిపారు. మంచి కార్యక్రమానికి ఆలసత్వం ఎందు కంటూ అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి , కాంబల్లి గంగాధర్ రెడ్డి కూడా నీ వెంటే మేము సైతం అంటూ యూనియన్ ఏర్పాటు కు మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామ ని వారు కూడా బలపరిచారు. ఆటో డ్రైవర్లకు ఏ చిన్న సమస్య వచ్చినా మేము తోడుగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# కడప కలెక్టరేట్లో నిర్మాణ దశలో ఆగిపోయిన బాత్రూంలు

## మూడు డిపార్ట్మెంట్ల ఉద్యోగులకు తప్పని ఇబ్బందులు



ప్రజా భూమి,కడప సిటీ :

కడప కలెక్టరేట్ ఓ బ్లాక్ లో కొన్నినెలల నుంచిమరుగుదొడ్లు లేక మూడు డిపార్ట్మెంట్స్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా మొత్తం పరిపాలనభవనమైనటువంటి కలెక్టర్ ఆఫీసులోనేపారిశుద్ధ్య పనులు నిర్మాణ దశలో ఆగి పోయినపనులుకొన్నినెలలగా ఈ విధంగా ఉంటుంటే అధికా రులు ఏమి చేస్తున్నారు అని ఆ డిపార్ట్మెంట్లకు వచ్చిన సందర్శకులుఅవాక్కవుతున్నారు. జిల్లా మొత్తం గవర్నమెంట్ పరిపాలన భవనంలోనే ఈ మాదిరిగా ఉంటే, మండలాల వారీగా ఉన్న పంచాయతీల్లో, పల్లెటూరులో పట్టించుకునే నాధుడు ఉంటాడా అని సందేహం వ్యక్తపరుస్తున్న నేటి జనులు ఈ సందర్శకులే కాకుండా ఈ వాష్ రూములు కొరతతో ఉన్న మూడు డిపార్ట్మెంట్ల ఆడ, మగ ఉద్యోగులు కూడా విసుగుచెంది ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి విలేకరుల దృష్టికి తీసుకురావడం జరిగింది . ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి త్వరగా మరుగుదొడ్లను పూర్తి చేయాలని కోరుకుంటున్నా మూడు డిపార్ట్మెంట్ల ఉద్యోగులు.

# వైఎస్ఆర్ కడప జిల్లా - చక్రాయపేట

## గండి వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



ప్రజా భూమి, కడపసిటీ :

బుధవారం చక్రాయపేట మండలం గండి వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు అత్యంత వైభవంగా పూర్తయిన నేపథ్యంలో ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి. ఆలయ మర్యాదలతో ఆలయ సిబ్బంది స్వాగతం పలికిన అనంతరం స్వామివారి దర్శనం, ప్రత్యేక అర్చనలు, ఆలయ సత్కారం చేసి ఆయనకు తీర్థ ప్రసాదా లు అందించిన ఆలయ ప్రధానార్చకులు. ముందుగా ఆలయ ప్రాంగణం లో జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ఆశీర్వాదాలు అందించి, గౌరవ పూర్వకంగా దేశవస్థాన కండువా, పూలమాల వేసి ప్రధాన ఆలయంలో ప్రత్యేక అర్చనలు చేయించిన పుష్పగిరి పీఠాధిపతి విద్య శంకర్ భారతి స్వామీజీ. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం,దేవస్థాన చరిత్ర, ప్రాశస్త్యాన్ని జిల్లా కలెక్టర్ కు వివరించిన ఆలయ ప్రధాన అర్చకులు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట హాజరైన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజీ, డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, ఆలయ చైర్మన్ కల్లూరి వెంకట స్వామి, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పైప్లైను లీకేజీపై అధికారుల నిర్లక్ష్యం

## పలుమార్లు చెప్పినా పట్టించుకోని వైనం



ప్రజాభూమి, సిద్ధవటం:

మండలంలోని మాధవరం-1 గ్రామం రోడ్ నెంబర్ 13లో గత కొన్ని రోజులుగా తాగునీటి పైపు గేట్ వాల్వ్ లీకేజీ వల్ల నీరు వృథాగా పోతోంది. పత్రికల్లో వార్తలు వచ్చినా, పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడంతో బుధవారం స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లీకేజీ నీరు నిల్వ ఉండి ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తోందని, దోమలు ప్రబలుతున్నాయని ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని వాపోతున్నారు. దీనిపై పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య స్పందిస్తూ, గేట్ వాల్వ్ సమస్య వల్ల లీకేజీ ఏర్పడిందని, రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేయించి, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయిస్తామని హామీ ఇచ్చారు.

# మాధవరం-1గ్రామ పంచాయతీలో ముమ్మరంగా కుల గణన

## మే 20 వరకు ఇంటింటి సర్వే



ప్రజాభూమి, సిద్ధవటం:

మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో కుల గణన ప్రక్రియ అత్యంత వేగంగా కొనసాగుతోంది. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ ఉదయం నుండి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వివరాలను సేకరిస్తున్నారు.ఈ సర్వే నిర్వహణపై పంచాయతీ కార్యదర్శి చేపూరి లక్ష్మి నరసయ్య స్పందిస్తూ.. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కుల గణన ప్రక్రియ మే 20వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామ ప్రజలందరూ సచివాలయ సిబ్బందికి సహకరించి, తమ సామాజిక, ఆర్థిక వివరాలను ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# ఘనంగా సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ పట్టాభి రామ స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ళ మండలము తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ చిన్న కప్పల పల్లి గ్రామము నందు శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ పట్టాభి రామ స్వామి ధ్వజ మరియు సత్తెమ్మ తల్లి, పోతురాజు సమేత పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర మహోత్సవానికి చిన్న కప్పల పల్లి ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు, ఆలయ స్థలదాత మరియు లక్ష రూపాయలు ఆలయానికి ఇచ్చిన దాత శ్రీరామ సేవా సమితి ఫౌండేషన్ చైర్మన్ కాటసాని వెంకటరెడ్డి తదితరులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనడంజరిగినది. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్. సుబ్బరామిరెడ్డి, కె. ప్రసాద్, పి. నరసింహులు, డి. బాల గురయ్య మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి, విశాఖపట్నంలు 'ఐకానిక్ టూరిజం హబ్స్'గా అభివృద్ధి: మంత్రి కందుల దుర్గేష్

## తిరుమల శ్రీవారిని దర్శనం చేసుకున్న మంత్రి కందుల దుర్గేష్.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థన

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.

ఏపీలో కొత్త పర్యాటక పాలసీ 2024–29 ద్వారా ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట..పారిశ్రామిక హోదాతో పర్యాటకానికి ఊతం..ఏపీని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన.లితిరుపతిలో 6 భారీ స్టార్ హోటళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు...ఎకో,అడ్వెంచర్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు..తిరుపతి, రాయలసీమను పర్యాటక హబ్‌గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం. తిరుపతి రీజియన్



లోని పర్యాటక ప్రాంతాల స్థితిగతులపై నేడు జిల్లా పర్యాటక శాఖ అధికారులతో కీలక సమీక్ష..పాల్గొననున్న మంత్రి దుర్గేష్..హోటల్ రీజెంట్ దేవరాయకు శంకుస్థాపన చేయనున్నామని వెల్లడించారు. తిరుమల : తిరుపతిని ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక,పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ అన్నారు. భక్తులకు కేవలం దర్శనమే కాకుండా, ఆధ్యాత్మిక అనుభూతిని పెంపొందించేలా ఎకో మరియు అడ్వెంచర్ టూరిజం అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామన్నారు. బుధవారం ఉదయం మంత్రి దుర్గేష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. నిడదవోలు నియోజకవర్గ నేతలతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్న మంత్రి దుర్గేష్ కి టీటీడీ అధికారులు ఘనస్వాగతం పలికారు. తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన మంత్రి దుర్గేష్ "తెల్లవారుజామునే ఆ శ్రీనివాసుని దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకోవడం జన్మధన్యంగా భావిస్తున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నాను" అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వ ప్రణాళికలను వివరించారు.స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం, తిరుపతిలో అధునాతన వసతులు, స్టార్ హోటళ్ల నిర్మాణానికి ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు..



సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో తిరుపతి, విశాఖపట్నం నగరాలను అంతర్జాతీయ స్థాయి 'ఐకానిక్ టూరిజం హబ్స్'గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాయలసీమను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు.రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు నూతన పర్యాటక విధానం 2024–29ని అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే తిరుపతిలో సుమారు ఆరు 'స్టార్ హోటళ్ల' నిర్మాణానికి పీపీపీ విధానంలో ప్రతిపాదనలు వచ్చాయని వెల్లడించారు.తిరుపతికి వచ్చే భక్తులు కేవలం ఒక రోజుకే పరిమితం కాకుండా, 2–3 రోజుల పాటు ఇక్కడే బస చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇందుకోసం తిరుపతి పరిసర ప్రాంతాల్లో ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడం కోసం ఎకో టూరిజం, సాహస క్రీడలు ఏర్పాటుచేస్తూ అడ్వెంచర్ టూరిజం వంటి వినూత్న అంశాలను అభివృద్ధి చేస్తామన్నారు.పర్యాటకులు ఇక్కడ ఎక్కువ కాలం గడిపేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక స్వర్గధామంగా మారుస్తామని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు బాపట్ల పర్యటన ముగించుకుని తిరుపతి చేరుకున్న మంత్రి దుర్గేష్ కి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా తిరుపతి రీజియన్‌లోని పర్యాటక ప్రాంతాల స్థితిగతులపై జిల్లా పర్యాటక శాఖ అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశంలో క్షేత్రస్థాయి అభివృద్ధిపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అదే విధంగా హోటల్ రీజెంట్ దేవరాయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.ఏపీని ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# సత్యవేడులో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర ఏర్పాట్లు

## సత్యవేడులో రెండు జాతరలు

## పంచాయతీ ఒకటే కానీ రెండు జాతరాలు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



సత్యవేడు మేజర్ పంచాయతీ పరిధిలో రెండు ప్రదేశాల్లో రెండు రోజులు గంగమ్మ జాతరలు జరుగుతాయి .సత్యవేడులో సదవాలమ్మ జాతర, దలవాయి అగ్రహారంలో చెల్లి అమ్మ జాతర్లు విడివిడిగా నిర్వహిస్తారు. సర్వమత సమ్మేళనం కు ప్రతీకగా, బుధ, గురువారాల్లో జాతరలు జరుగుతాయి పంచాయతీ ఒకటే అయినప్పటికీ.. జాతరలు ఆయా కుల పెద్దల సహకారంతో రాయలసీమకే తలమానికంగా ఇక్కడ జాతర జరగడం విశేషం. సత్యవేడు గంగమ్మ దలవాయిఅగ్రహారం గ్రామదేవతను ఇక్కడ స్థానికులు అక్కాచెల్లెళ్లుగా కొలుస్తూ ఉంటారు. అందుకే తరతరాలుగా సత్యవేడు జాతర దలవాయి అగ్రహారం జాతర ఒకేసారి జరగడం ఇక్కడ ఆనవాయితీగా వస్తున్నది.బుధవారం రాత్రి అమ్మవారి ఊరేగింపు, గురువారం అమ్మవారిని కొలువులో భక్తులకు దర్శన సౌభాగ్యం కల్పిస్తారు. అదే రోజు అర్ధరాత్రి నిమజ్జన కార్యక్రమం ఉంటుంది. విశేషంగా జరిగే సత్యవేడు జాతరకు తమిళనాడు, ఆంధ్ర, కర్ణాటక సమీప ప్రాంతాల నుండి విశేషంగా ప్రజల విచ్చేసి సదవాలమ్మ (గంగమ్మ)కు మొక్కులు తీర్చుకొని అమ్మవారిని దర్శించుకుని వెళుతూ ఉంటారు. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం సత్యవేడు గంగమ్మ పై ఎనలేని నమ్మకం భక్తి ఈ ప్రాంత ప్రజలకు, ఎంతో ప్రాధాన్యత ఉంది అందుకే సుమారు లక్ష మంది పైన అమ్మవారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకొని వెళ్తూ ఉంటారు భక్తులు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు మౌలిక వసతులను ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండే విధంగా గంగమ్మ జాతర నిర్వాహకులు గోపీనాథ్ రెడ్డి బృందం, పగబందీగా ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల ముందడుగు

## అనుపల్లిలో మోడల్ ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ

ప్రజాభూమి ప్రతినిధి రామచంద్రపురం



నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తోందని పులివర్తి నాని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో "మనబడి -- మన భవిష్యత్తు" కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం అనుపల్లి గ్రామంలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో కొత్త తరగతి గదుల భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉప్పలివంక గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది కె. రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు తమ పెద్దలు కీ.శే. పెద్ద చిన్నమ్మ రెడ్డి, పెద్దక్క, గంగిరెడ్డి, జయలక్ష్మి జ్ఞాపకార్థంగా పాఠశాల పూర్తి నిర్మాణ బాధ్యతలు తీసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. పాఠశాల భవన నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కూడా దాతలు ముందుకు రావడం ప్రభుత్వ విద్యాభివృద్ధికి మంచి సంకేతమని పేర్కొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దాతల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల భవన నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, దాతల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లికి సారే సమర్పించిన చెవిరెడ్డి కుటుంబం



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవారికి సారె సమర్పించారు. సాక్షాత్తు



కలియుగప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి చెల్లెలుగా తిరుపతి ప్రజల ఆరాధ్యదైవంగా నిత్యపూజలు అందుకుంటున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ తల్లిని ప్రతి ఏడాది దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోందన్నారు. గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి బంగారు తాళిబొట్టు కానుకగా సమర్పించారు చెవిరెడ్డి. చంద్రగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి , రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టూడెంట్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.

# దుర్గసముద్రంలో ఘనంగా గంగమ్మ జాతర

## -సారె సమర్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం గ్రామంలో బుధవారం గంగమ్మ జాతర వైభవంగా జరిగింది. రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి సారెను అందజేశారు. ముందుగా గ్రామం లోని హరిజన



వాడలో జరిగిన జాతరకు హర్షిత్ రెడ్డి హాజరు అవగా జాతర గ్రామ పెద్దలు, జాతర నిర్వాహకులు సాదర స్వాగతం పలికి అమ్మ వారి సారె సమర్పించి



దర్శనం చేయించారు. అనంతరం ఒడ్డుపల్లి లో జరిగిన జాతరకు హాజరై సారె అందించి అమ్మవారిని దర్శించారు. ఈ సారె సమర్పణలో స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 23 న గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

## మే 27న గరుడసేవ -- మే 30న రథోత్సవం - మే 18న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



కలియుగ వైకుంఠమైన తిరుపతిలో వెలసిన శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 23 నుండి 31వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మే 22వ తేదీ సాయంత్రం అంకురార్పణంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. భక్తజనుల గోవింద నామస్మరణల మధ్య స్వామివారు వివిధ వాహనాలపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.

వాహనసేవల విశేషాలు

మే 23 -- ధ్వజారోహణం, పెద్దశేష వాహనం ఉదయం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయి. రాత్రి పెద్దశేష వాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు.

మే 24 -- చిన్నశేష, హంస వాహనాలు ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనంపై స్వామివారు విహరించనున్నారు.

మే 25 -- సింహ, ముత్యపుపందిరి వాహనాలు ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనసేవ భక్తులను అలరించనున్నాయి.

మే 26 -- కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలు ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనంపై స్వామివారు దర్శనమివ్వనున్నారు.

మే 27 -- మోహినీ అవతారం, గరుడసేవ ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు భక్తులను కటాక్షించనుండగా, రాత్రి జరిగే గరుడవాహనసేవ బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

మే 28 -- హనుమంత, గజ వాహనాలు ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజవాహనసేవలు భక్తులను భక్తిరసంలో ముంచెత్తనున్నాయి.

మే 29 -- సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలు ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారు ఊరేగనున్నారు.

మే 30 -- రథోత్సవం, అశ్వవాహనం ఉదయం రథోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుండగా, రాత్రి అశ్వవాహనసేవ నిర్వహించనున్నారు.

మే 31 -- చక్రస్నానం, ధ్వజావరోహణం ఉదయం చక్రస్నాన మహోత్సవం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు సంపూర్ణం కానున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

మే 18న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం బ్రహ్మోత్సవాల సందర్భంగా మే 18వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమమైన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితరాలను పవిత్రజలాలతో శుద్ధి చేసి, నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం, కుంకుమ తదితర సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి

## వసంసెట్టి సుభాష్‌కు ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి



తిరుపతి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వసంసెట్టి సుభాష్ సందర్శించారు. ఆలయ మర్యాదలతో అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వసంసెట్టి సుభాష్ ఈరోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన అంతరాలయ దర్శనం చేసుకుని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం అందజేయగా, అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర్ఓ రవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో వేగవంతమైన శ్రీవారి దర్శనం

## డిజిటల్ మానిటరింగ్‌తో భారీ రద్దీని సమర్థంగా నియంత్రిస్తున్న టీటీడీ.

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల



వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరుగుతున్నప్పటికీ, టీటీడీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సమర్థవంతమైన రద్దీ నిర్వహణ చేపడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు, అన్నప్రసాద కేంద్రాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన రహదారుల్లోని పరిస్థితులను సీసీ కెమెరాల సహాయంతో అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. డిజిటల్ మానిటరింగ్ ఆధారంగా



భక్తులను విడతల వారీగా ముందుకు పంపించడం, అదనపు సిబ్బంది నియామకం, తాగునీరు, అన్నప్రసాదం, వైద్య సేవలను వేగంగా అందించడం వంటి చర్యలతో దర్శన వ్యవస్థను సాఫీగా నిర్వహిస్తున్నారు. దీంతో నారాయణగిరి షెడ్ల నుంచి క్యూలైన్లు బయటకు రాకుండా నియంత్రిస్తున్నారు. ప్రస్తుతం శని, ఆదివారాల్లో 85 వేల మందికి పైగా, సాధారణ రోజుల్లో 75 వేల మందికి పైగా భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. మే 2న అత్యధికంగా 91,005 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వేసవి రద్దీ మరింత పెరిగినప్పటికీ, ఆధునిక సాంకేతిక వ్యవస్థల వినియోగంతో టీటీడీ భక్తులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తోంది.

# భక్తిజన సంద్రంగా తాతయ్యగుంట గంగమ్మ జాతర

## జాతర విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో నిర్వహించిన గంగమ్మ తల్లి జాతర ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ దేవతగా కోట్లాది భక్తుల విశ్వాసాన్ని పొందిన గంగమ్మ తల్లి జాతర సందర్భంగా తిరుపతి పురవీధులు భక్తిరసంతో కళకళలాడాయి. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర నిర్వహణను సమర్థవంతంగా ముందుండి నిర్వహించిన ఆలయ ఈవో జయకుమార్, ఆలయ చైర్మన్ యువ నాయకుడు మహేష్ యాదవ్ నాయకత్వాన్ని భక్తులు, స్థానిక ప్రజలు ప్రశంసించారు. జాతర ఏర్పాట్లు, భక్తులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో జాతర విజయవంతంగా సాగిందని పేర్కొన్నారు. గంగమ్మ తల్లి జాతర తిరుపతి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని, ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో ఆలయ సిబ్బంది, అధికారులు, పోలీసులు, మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు, భక్తులు అందరూ సమిష్టిగా కృషి చేశారని తెలిపారు. జాతర నిర్వహణలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో తిరుపతి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# రైల్వే అధికారులకు, కాంట్రాక్టర్లకు సూరి రాయల్ అభినందనలు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



బుధవారం రోజునా రేణిగుంటలో అత్యంత కీలకమైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులను కేవలం నెల రోజుల్లోనే పూర్తి చేసిన రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లను రేణిగుంట మండల ఉపాధ్యక్షులు సూరి రాయల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 13న ప్రారంభమైన ఈ పనులు 13 నాటికి పూర్తి కావడం వెనుక అధికారుల పట్టుదల, కాంట్రాక్టర్ల కృషి ఎంతో ఉందన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేశారని పేర్కొన్నారు. నాణ్యతతో కూడిన పనులను సకాలంలో పూర్తి చేసినందుకు రైల్వే ఇంజనీరింగ్ విభాగానికి, స్థానిక అధికారులకు సూరి రాయల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అండర్ బ్రిడ్జి ద్వారా రేణిగుంట పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, వాహనదారులకు ప్రయాణం సులభతరం అయిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# టిడ్కో లబ్ధిదారులందరికి రిఫండ్ చేస్తాం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

## ఏపీ టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు రిఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఇంచార్జి కమిషనర్.

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరంలో 2018-19 సంవత్సరంలో ఏపీ టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు రిఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ 2018-19 సంవత్సరంలో ఏపీ టిడ్కో డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కోసం 2472 మంది లబ్ధిదారుల నుండి దాదాపు 5 కోట్ల రూపాయలను లబ్ధిదారుల వాటా కింద కట్టించుకోవడం జరిగిందని తెలిపారు. అయితే గత ప్రభుత్వం ఏపీ టిట్కో ప్రాజెక్టును రద్దు చేసి లబ్ధిదారులకు వారు కట్టిన రిఫండ్ నగదును తిరిగి ఇవ్వలేదని ఆయన తెలిపారు. లబ్ధిదారులకు రిఫండ్ చెల్లించాలని గత అసెంబ్లీ సమావేశాల్లో తాను మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లబ్ధిదారుల ఇబ్బంది చూసి రిఫండ్ కు అంగీకరించారని ఆయన తెలిపారు. లబ్ధిదారులకు రిఫండ్ ఇవ్వడంతోపాటు సెంటు భూమి కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేటాయించిందని ఆయన చెప్పారు. ఇంచార్జి కమిషనర్ శారద దేవి మాట్లాడుతూ 2472 మంది లబ్ధిదారులకు గాను డబుల్ పేమెంట్స్ పోను 1890 మంది తేలారని చెప్పారు. వీరిలో ఇరవై మంది ఆధార్ కార్డులు సరిపోలేదని ఆమె తెలిపారు. ప్రస్తుతం లబ్ధిదారుల డాక్యుమెంట్ వెరిఫికేషన్ జరుగుతున్నదని ఆమె తెలిపారు. డాక్యుమెంటేషన్ పూర్తయిన వెంటనే మూడు ఫేజ్ లలోని లబ్ధిదారులందరికి ఆన్ లైన్ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాల్లో రిఫండ్ మొత్తాన్ని జమ చేస్తామని ఆమె చెప్పారు. ఏపీ గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏపీ టిడ్కో ప్రాజెక్టు ప్రారంభించామని, అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వం దానిని రద్దు చేసిందని దీనితో ప్రస్తుతం వారికి అమౌంట్ రిఫండ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మాజీ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, సూపరింటెండెంట్ రాజశేఖర్, మునిరత్నం రెడ్డి, హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, శ్రావణి, ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





# తిరుపతి ట్రాఫిక్ కష్టాలకు చెక్ - ఎంపీ గురుమూర్తి కృషితో రైల్వే అండర్ బ్రిడ్జి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కీలకమైన ఎల్సీ నం.107 పాత హీరో హోండా షోరూం వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయి. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానున్న ఈ అండర్ బ్రిడ్జ్ ద్వారా నగర ట్రాఫిక్‌కు భారీ ఉపశమనం కలగనుంది. ఇదే సమయంలో కొత్తగా మంజూరు అయిన అప్రోచ్ రోడ్డు పనులు కూడా ప్రారంభం కానున్నాయి. ఈ అండర్ బ్రిడ్జ్ పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తే తిరుపతి నగరంలో ట్రాఫిక్ మరింత మెరుగుపడుతుంది.

2022లోనే ఎంపీ చొరవ

భవిష్యత్ ట్రాఫిక్ రద్దీని గుర్తించి ఎంపీ మద్దిల గురుమూర్తి తాను ఎంపీగా ఎన్నికైన తొలినాళ్లలో 2022 సంవత్సరంలోనే ఎల్సీ నం.107 వద్ద అండర్ బ్రిడ్జ్ నిర్మాణం అత్యవసరమని దక్షిణ మధ్య రైల్వే అధికారులకు తెలియజేశారు. తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంగా ఉండడం, లెవల్ క్రాసింగ్ వద్ద తరచూ గేట్లు మూయడం వలన నగరంలో ట్రాఫిక్ భారీగా నిలిచిపోవడం, ముఖ్యంగా అత్యవసర సేవలకు అంతరాయం కలగడం వంటి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి పట్టణానికి ఓ వైపు వాణిజ్య కేంద్రాలు, హోటళ్లు, విద్యాసంస్థలు ఉండగా, మరో వైపున వేలాది కుటుంబాలు నివసించడం వల్ల ఈ మార్గం అత్యంత కీలకమని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తరువాత 2023లో ఈ సమస్యను మరింత ప్రాధాన్యతతో తీసుకుని, రోడ్డు వెడల్పు చేసే అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. రైల్వే గేట్లు మూసినప్పుడు ప్రధాన రహదారి పూర్తిగా బ్లాక్ అవుతూ అంబులెన్సులు సైతం సమయానికి ఆసుపత్రులకు చేరలేని పరిస్థితిని ఆయన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో రైల్వే శాఖ కూడా సమస్య తీవ్రతను గుర్తించి, ఎల్సీ నం.107 వద్ద రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. అయితే, అండర్ బ్రిడ్జ్‌కు ఒక వైపు మాత్రమే అప్రోచ్ రోడ్ ఉండటం వల్ల భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాన్ని గుర్తించి, మరో వైపు అదనపు అప్రోచ్ రోడ్ అవసరాన్ని 2025లో ప్రస్తావించారు. తిరుపతి నగరం వేగంగా విస్తరిస్తుండటం, మంగళం, కొత్త రహదారుల అభివృద్ధి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర పరిష్కారం అవసరమని వివరించారు.



దీనికి అనుగుణంగా రైల్వే శాఖ కూడా అదనపు అప్రోచ్ రోడ్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఆర్‌యూబీ నిర్మాణం పూర్తి దశకు చేరుకోవడం, అప్రోచ్ రోడ్ల పనులు ప్రారంభం కానుండటంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రైల్వే గేట్ల కారణంగా ఏర్పడే ఆలస్యం పూర్తిగా తొలగిపోవడంతో పాటు, అత్యవసర సేవలు వేగంగా అందుబాటులోకి రావడం, ప్రజలకు సురక్షితమైన ప్రయాణం కలగడం వంటి అనేక ప్రయోజనాలు అందనున్నాయి. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నిరంతరం అనుసరణతో, దశలవారీగా సమస్యను ముందుకు తీసుకెళ్లి, సబ్‌వే ప్రతిపాదన నుండి ఆర్‌యూబీ నిర్మాణం వరకు, అనంతరం అదనపు అప్రోచ్ రోడ్ల ఆమోదం వరకు సాధించిన ఈ విజయాన్ని ప్రజలు అభినందిస్తున్నారు. నగర అభివృద్ధి, ప్రజల సౌకర్యం దృష్ట్యా ఆయన చేసిన కృషి తిరుపతి ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో కీలక మైలురాయిగా నిలిచింది.

# నర్సరీ గ్రోయర్అసోసియేషన్ మొక్కలకు ఆదరణ, సమన్వయంతో నర్సరీ గ్రోయర్స్ కు అండగా ఉంటాం..

## పరస్పర సహకారంతో ముందుకు సాగుదాం.. - సమన్వయంతో అవకాశాలు అందిపుచ్చు కొందాం..

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

ఆంధ్రప్రదేశ్ నర్సరీ గ్రోయర్ అసోసియేషన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం శ్రీనివాస మంగా పురంలో నర్సరీ గ్రోయర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోపాలం రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నర్సరీ గ్రోయర్స్ కు సహాయం అందించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ముఖ్యంగా నీరు, విద్యుత్తు, అధిక ధరలు, మార్కెటింగ్ లాంటి సమస్యలతో పాటు వాతావరణ ప్రతికూలత, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయే వారిని ఆదుకోవాలని అన్నారు. అసోసియేషన్ కంపెనీ చట్టాల పరిధిలో మొక్కల పెంపకం, అమ్మకాలు పెంచడానికి ప్రయత్నిస్తామన్నారు. నర్సరీ మొక్కలకు మంచి అవకాశాలు ఉన్నాయని. దీంతోపాటు నర్సరీలో ఆర్గానిక్ ఉత్పత్తులను అమ్మకాలు ద్వారా ఆర్థికంగా ఊతం ఉంటుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అసోసియేషన్ అందిస్తుందని, మనిషికి మొక్కలకు అభినవభావ సంబంధం ఉంటుందని అన్నారు. సంఘం స్ఫూర్తితో పరిచయాలతో ఒకరికొకరు సహాయం చేసుకోవడమే ప్రామాణికంగా ఉండాలన్నారు. అంతరించిపోతున్న అరుదైన మొక్కలను, ఔషధ గుణాలు కలిగిన మొక్కలను ఆదరించి ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలకు అందించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.




అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా ఆకుల చలపతిరావు , ఉపాధ్యక్షులుగా సరిత (విజయవాడ) ,ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి (దర్శి) ,సహాయ కార్యదర్శులుగా చాంతాటి రమేష్( శ్రీకాకుళం), బండి అన్న రవి( అంగళ్లు) , కోశాధికారిగా మన్నే శ్రీనివాసరావు (విజయవాడ) ,సమన్వయకర్తగా లక్ష్మీనారాయణ (బాపట్ల), పౌర సంబంధాల అధికారిక రాజ్ కుమార్ (విజయవాడ) ,కార్యవర్గ సభ్యులుగా రంగస్వామి (పాణ్యం,),కృష్ణమూర్తి(జంగారెడ్డిగూడెం), ఆకివీడు ప్రసాద్, ఆకుల మునిరత్నం( తిరుపతి), కాకినాడ వి ప్రసాద్,( కాకినాడ), ఉమా( గుంటూరు ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డాక్టర్ యం . ఆర్.యన్. వర్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో నర్సరీ అసోసియేషన్ అందుపుచ్చుకుని ప్రజలకు తక్కువ ధరలో మొక్కలు అందించాలని, సంగం ఐక్యతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో నర్సరీ గ్రోయర్స్ అసోసియేషన్ స్థానిక నాయకులు హరికృష్ణ, కోటేశ్వరరావు, బాలరావి, మునిరత్నం, ముని శేఖర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నర్సులకు ఆత్మీయ సన్మానం - రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది నర్సులకు సన్మానం..

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సొసైటీ మఠం వీధిలో ఉన్న రోటరీ భవన్ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిది నర్సులకు ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. రోటరీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నర్సులు విధి నిర్వహణలో ఎంత ఓర్పుతో సహనంతో ఉండి రోగులకు మెరుగైన సేవ చేయడంలో ముందుంటారని అన్నారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో శాలువాలు కేకు ఇవ్వడం జరిగిందని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ కరోనా సమయంలో వారి ప్రాణాలను కూడా లెక్కచేయకుండా కరోనా బాధితులకు దగ్గర ఉండి సేవలు చేశారని, ఎంతోమంది ప్రాణాలను రక్షించారని కొనియాడారు. సీనియర్ రొటేరియన్ దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ నర్సులను సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి దాతగా నేనే వ్యవహరిస్తానని తెలిపారు. పి డి జి మునిగిరిష్ సీనియర్ రొటేరియన్ నాగేంద్ర ప్రసాద్ గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నర్సింగ్ సూపర్నెంట్ లక్ష్మీకాంతం బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి మొదలగువారు నర్సులను వారి సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వి వెంకటేశ్వర్లు రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రాంప్రసాద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యామ్ యాదవ్, పి డి జి మునిగిరేష్, సీనియర్ రొటేరియన్స్ దశరథ రామిరెడ్డి, డాక్టర్ నాగేంద్రప్రసాద్, రొటేరియన్స్ రవికుమార్, ఎంసీ మల్లయ్య, జి ఎస్ రాఘవరెడ్డి, జి జి నాయుడు , డాక్టర్ రాజేంద్రకుమార్, హరి ప్రసాద్ ,హనుమంతరావు ,బలరాం రెడ్డి ,మౌలాల తదితరులు పాల్గొన్నారు.

సన్మాన గ్రహీతలు....: నర్సింగ్ సూపర్డెంట్ ...ఆర్ ఎస్ ఆర్ లక్ష్మీకాంతం హెడ్ నర్సు .. కె రత్నకుమారి... హెడ్ నర్సు... వై నిర్మల...స్టాఫ్ నర్స్.. కె మార్తాకల్యాణి ...స్టాఫ్ నర్స్.. జి ప్రియాంక...స్టాఫ్ నర్స్.. ఎస్ శ్రావణ సంధ్యారాణి ..స్టాఫ్ నర్స్.. ఎస్ కె పర్విన్






# త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గాంధీనగర్ వాసులు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు రెండో పట్నం గాంధీనగర్ లో తాగునీటి కి కటకట గాంధీ నగర్ లో ఒక పెద్ద వాటర్ ట్యాంక్ ఉందీ అదికేవలం కొన్ని వీధులకు మాత్రమే నీరు అందుతుంది. ఇక గిరిజన కాలనీలో వాటర్ అసలు రావు వాటర్ ట్యాంక్ ద్వారా వచ్చే నీరు అందదు. ఇక గాంధీనగర్లో రిటైర్డ్ టీచర్స్ కాలనీ దండోరాకాలనీ ప్రశాంత్ నగర్. నాయి బ్రాహ్మణ కాలనీ. నివాసులు మున్సిపల్ శాఖ ద్వారా కుళాయిలు కనెక్షన్ తీసుకుని వాటికి అధిక ఓల్టేజి వచ్చే అధిక పవర్ గల మోటర్లు పొలాలకు పెట్టుకునే మోటర్లు కొళాయిలకు బిగించినందున ప్రశాంతనగర్.నాయి బ్రాహ్మణ కాలనీకీ నీళ్లు రావటం లేదు గతంలో గాంధీనగర్ పంచాయతీలో ఉన్నప్పుడు అప్పుడు జిల్లా కలెక్టర్ కి మున్సిపల్ కులాయిలకు బిగించిన విద్యుత్తు మోటర్లు తొలగించమని ఫిర్యాదు కొంతమంది చేయగా ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది వచ్చి కొన్ని మోటరులు మాత్రమే తొలగించి మిగతావి అలాగే వదిలేశారు. నేడు గాంధీనగర్ మున్సిపాలిటీపరిదిలోకీ మారిన తర్వాత విద్యుత్ మోటర్లు అధికం అయినాయి గత నాలుగురోజూల నుంచీ నాయి బ్రాహ్మణ కాలనీలో తాగునీరు రావడంలేదని మునీసిపలె కమిషనర్ కి స్థానికులు తెలియజేశారు మున్సిపల్ కమిషనర్ మరియు ఏఈ గాంధీనగర్ లోనీ తాగునీరు వదిలే సిబ్బందికి తాగునీటీ సమస్యపై త్వరగా చేయమనిచెప్పిన కూడతాగునీరు ఇంతవరకు నీరు వదల్లేదు. కొంతమంది మున్సిపల్ కొళాయి నీళ్లు ఇళ్లోలో వాడుకోవటానికి కాకుండా నాలుగైదు ఫ్లాట్ లాటరీ ఇచ్చుకొని నిమ్మ చెట్లకి పూల చెట్లకి కూరగాయలు పండించుకోవడానికి మున్సిపాలిటీ కూడా నీరు వాడుతున్నారు మున్సిపల్ అధికారులు తక్షణం ఆ మోటర్ లుతొలగించండి కనీసం వాటర్ ట్యాంక్ ద్వారా నీరు అందించాలనీ స్థానికులు కోరుతున్నారు తక్షణం మున్సిపల్ సిబ్బంది మోటార్ రిపేర్ చేయించి వెంటనే నీరు వదిలేలా చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ గారిని స్థానిక ప్రజలు కోరుతున్నారు



# డ్రైనేజీ కాలువను అడ్డుకున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి: స్థానికుల ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడు గ్రామంలోని హరిజనవాడ నుండి చర్చి కాంపౌండ్ మీదుగా ప్రవహించి గురుకుల పాఠశాల వరకు ఏర్పడి ఉన్న ప్రధాన మురుగునీటి కాలువను కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం మట్టి, రాళ్లు, చెత్తతో అడ్డుకట్ట వేసి అక్రమంగా మూసివేశారు. దీనివల్ల డ్రైనేజీ నీరు సక్రమంగా ప్రవహించక, చుట్టుపక్కల ఇళ్లలోకి మురుగునీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ అక్రమ అడ్డుకట్ట కారణంగా, నిలిచిపోయిన మురుగు నీరు దోమలకు నిలయంగా మారి, కంపు కొడుతోంది. ఈ ప్రాంతంలో ఇప్పటికే డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని, ఇళ్లలో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం.ఈ విషయంపై పలుమార్లు స్థానిక పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా,ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలువలను ఆక్రమించి, ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం నాడు వాకాడు మండల తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ కు వినతి పత్రం అందజేశారు ఈ విషయంపై హరిజనవాడ గ్రామస్తులు చర్చి కాంపౌండ్ వారు పబ్లిక్ డ్రైనేజీని అడ్డుకోవడం చట్టరీత్యా నేరం వీరిపై చట్టపరమైన పరిణామాలు విధించాలని డిమాండ్ చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి, అక్రమ అడ్డుకట్టను తొలగించి, నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలని లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, ధర్నాకు దిగుతామని స్థానికులు హెచ్చరించారు.



# చెరువు మట్టిని యదేచ్ఛగా తరలిస్తున్న మట్టి మాఫియా

## అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

ప్రజా భూమి ప్రతినిధి పుత్తూరు

పుత్తూరు వినాయకపురం కార్వేటినగరం పరిధిలోని చినపబ్బనాయుడు కండ్రిగ సరిహద్దు చెరువులో గత మూడు రోజులుగా అక్రమంగా మట్టి తరలింపు జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భారీ టిప్పర్లు, ట్రాక్టర్ల సహాయంతో రాత్రింబవళ్లు చెరువు మట్టిని తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, ఎలాంటి అనుమతులు లేకుండానే చెరువు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మట్టి తవ్వకాలు సాగుతున్నాయని తెలిపారు. ఈ అక్రమ తవ్వకాల కారణంగా చెరువు భవిష్యత్తులో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే ఈ చర్యలను వెంటనే అడ్డుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలకు పలుమార్లు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపించారు. మట్టి మాఫియా కార్యకలాపాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. వెంటనే మట్టి తరలింపును నిలిపివేసి చెరువును రక్షించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# నీట్ పరీక్ష రద్దు....విద్యార్థుల భవిష్యత్తు గందరగోళం

## నీట్ పరీక్ష పేపర్ ను లీక్ చేసిన వారి పై చర్యలు చేపట్టాలి

## ఏ. ఐ.ఎస్. ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.శశి కుమార్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నీట్ పరీక్షను రద్దు చేయడం వలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.శశి కుమార్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఏ. ఐ.ఎ స్.ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3 వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షను, పేపర్ లీకేజీ కారణంతో ఎన్.టి. ఏ రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. పేపర్ లీకేజీ కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.అదేవిధంగా విద్యార్థులకు ఫీజు ను వెంటనే రీఫండ్ చేయాలన్నారు. నీట్ పరీక్ష ప్రశ్న పత్రం లీకేజీ కావడం లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇకనైనా విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కి ఏ. ఐ.టి. యు.సి జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు రిజ్వాన్, భాను , సమ్మధ్, హర్షద్, బాలాజీ, హనీఫ్ , దీవెన్ , గాయజ్, మతీన్, హఫీజ్ , తనై, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న గూడూరులో టిడిపి 'మినీ మహానాడు'

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు

ఈనెల 19 వ తేదీన గూడూరులో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా ?గూడూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం కిరణ్ కుమార్ వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్థానిక సమస్యలపై చర్చించి, వాటి తీర్మానాలను పార్లమెంట్ స్థాయి మహానాడుకు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 27, 28 తేదీలలో కోవూరులో జరిగే మహానాడులో ఈ అంశాలను చర్చించి, 29న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు ఇంకా పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.



# యాత్రికుల భద్రతకు ఆటో డ్రైవర్లు సహకరించాలి : తిరుపతి ట్రాఫిక్ పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, యాత్రికుల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణ సేవలపై ఆటో డ్రైవర్లతో తిరుపతి నగర ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. తిరుపతికి నిత్యం భారీ సంఖ్యలో వచ్చే యాత్రికులు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరే విధంగా ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు, ప్రయాణికులతో మర్యాదపూర్వక ప్రవర్తన, అధిక ఛార్జీలు వసూలు చేయరాదని, అనధికారిక పార్కింగ్ చేయకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాంగ్ రూట్ డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ఉల్లంఘనలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. తిరుమల, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్, ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులకు ఆటో డ్రైవర్లు పూర్తి సహకారం అందించాలని కోరారు. యాత్రికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ తిరుపతి నగర ప్రతిష్టను నిలబెట్టే విధంగా సేవలు అందించాలని సూచించారు. ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు నగరంలో ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు. సమావేశంలో ఆటో డ్రైవర్లు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# కుమ్మరి ఇంటి వద్ద రూపం - చాకలి ఇంటి వద్ద అలంకారం

### అమ్మవారి అలంకరణలో లోక ప్రభు ప్రత్యేక నైపుణ్యం..!! - 22 ఏళ్లు అమ్మవారి ఉపాసకులుగా..

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

మరో నాలుగు గంటల్లో సత్యవేడు సదవాలమ్మ గ్రామోత్సవానికి బయలుదేరనుంది సత్యవేడు గంగ జాతరకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు రాయలసీమ ప్రాంతానికే తలమానికంగా, సర్వమత సమ్మేళనంకు ప్రతీకగా జరిగే ఈ జాతర ఇక్కడ రెండు రోజులు పాటు జరుగుతుంది ఈ రెండు రోజుల్లో అనేక విశేషాలు, గత సంప్రదాయాలకు ఏ అంశంలోనూ తూట్లు పడకుండా జాతర నిర్వాహకులు జాగ్రత్తగా చూస్తూ వస్తున్నారు బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు అమ్మవారు పురవీధుల్లో ఊరేగుతారు..



రూపం.. మహా అద్భుతం : సదవాలమ్మ జాతరకు అమ్మవారి రూపం మహా అద్భుతంగా కుమ్మరి బంక మన్నుతో శ్రీకాళహస్తి రోడ్డు లోని ఆచల మఠం వద్ద తన చేతి నైపుణ్యాన్ని ప్రదర్శించి చక్క దిద్దుతారు గ్రామ పెద్దలు ఇందులో ఏదైనా లోపాలు ఉంటే వెంటనే అక్కడ చక్క దిద్ది రంగులు అందిస్తారు అనంతరం అక్కడినుంచి ఆ రూప విగ్రహాన్ని భక్తులు ఎవరు చూడకుండా దుస్తులతో కప్పి గ్రామ పెద్దలు నేరుగా గ్రామ పెద్ద చాకలి ఇంటి వద్దకు తీసుకు వచ్చారు అమ్మవారి అలంకరణ కొరకు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన వేపాకు పర్ణశాలలో అమ్మవారిని అక్కడ ఉంచి అలంకరిస్తారు రూపం మాత్రమే( ముఖం) అక్కడికి చేరుకుంటుంది అక్కడ నుంచి అమ్మవారికి చేతులు, కాళ్లు వంటివి తాత్కాలిక ఏర్పాటు చేసి అలంకరణ చేపడతారు.

22 ఏళ్లు... ఎన్నో ప్రశంసలు..! : అమ్మవారిని అన్ని రకాల పుష్పాలతో అలంకరించడంలో గ్రామ పండారం గా పిలవబడే లోక ప్రభు తనదైన ముద్ర వేసుకున్నారు సుమారు 22 సంవత్సరాలుగా ఈయన అమ్మవారి ఉపాసకులుగా ఉన్నారు లక్షలాదిమంది తిలకించే అమ్మవారి రూపంలో ఏ చిన్న లోటుపాట్లు ఉన్న విమర్శలు ఎక్కువగా ఉంటుంది అటువంటి వాటికి ఏ మాత్రం అవకాశమివ్వకుండా లోక ప్రభు ముందుకెళ్తున్నారు అలంకరణలో లోకప్రభు ఉంటే... ఇక సూపర్... భలే ఉంది అలంకరణ అనే మాట ప్రతి ఒక్క భక్తుల్లో వచ్చి తీరుతుంది. ఇదే అంశాన్ని గ్రామ పెద్దలు పలుమార్లు ప్రశంసించడం కూడా జరిగింది గ్రామంలో ఈయనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది.

నెత్తిన మోయాల్సిందే : ఎన్నో రథాలు.. పలు వాహనాలు ఉపయోగించి అమ్మవారిని ఊరేగింపు చేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయి అయితే ఈ గంగ జాతర లో అమ్మవారిని నయనందకారంగా తీర్చిదిద్ది రజకులు.. యువకులు.. భక్తులు వంతులు వారిగా నెత్తిమీద మోస్తూ ఊరేగిస్తారు కొందరు కాయ కర్పూర హారతులతో, మరికొందరు జంతుబలులిచ్చి మొక్కులు తీర్చుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది.

వీరే దగ్గరుండి... : గ్రామ పెద్దలుగా గోపినాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, విజయ్ నాయుడు, రాజేష్ రెడ్డి, దిలీప్, గోపిశెట్టి, మురళి శెట్టి, కోదండ రెడ్డి, సునీల్, బీసీ హేమంత్ కుమార్, ప్రసాద్ నాయుడు, రాజా ఆచారి తదితరులు వివరిస్తారు భక్తుల విరాళాలు, దాతల సంపూర్ణ సహకారంతో ప్రతి ఏడాది వైభవంగా అమ్మవారికి జాతర జరిపి గ్రామం సుభిక్షంగా... ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో.. సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకొని ముందుకెళ్తున్నారు.

# కుప్పం నియోజకవర్గంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో మంచి ఫలితాలు సాధించాలి

### నియోజకవర్గంలో ఉద్యానవన పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం



:కుప్పం నియోజకవర్గంలో రోజుకి 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంతో కార్యచరణ. ప్రణాళికల అమలు చేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, బుధవారం కుప్పంలోని కడ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమ మరియు పశుసంవర్ధక శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీడీ కడ వికాస్ మర్మట్, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ సురేష్ మరియు నియోజకవర్గంలోని అన్ని మండలాల సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవ్యవసాయ రంగంలో పశుగ్రాస అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కమ్యూనిటీ ఫాడర్ డెవలప్మెంట్ ద్వారా పశుగ్రాస సరఫరాను పెంచాలని తెలిపారు 2028 నాటికి కుప్పంలో రోజుకు 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు చేపట్టాలి సహజ వ్యవసాయం, ఉద్యాన పంటలు, పూలు, పట్టు ఉత్పత్తి వంటి రంగాల్లో రైతులను ప్రోత్సహించాలి. ఉద్యానవన రంగంలో మామిడి, టమోటా, అరటి వంటి సాంప్రదాయ పంటలతో పాటు డ్రాగన్ ఫ్రూట్, బ్లూబెర్రీ వంటి విలువైన విదేశీ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలి ప్రోత్సహించనున్నారు. వ్యవసాయ రంగంలో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, వేరుశెనగ వంటి ప్రత్యామ్నాయ పంటల పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రైతు సంఘాలు మరియు బ్యాంకులతో సమన్వయం చేసి ఆదర్శ రైతులను గుర్తించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. పట్టు పరిశ్రమ అభివృద్ధికి ఆటోమేటిక్ రీలింగ్ యూనిట్లు, పెంపక షెడ్స్ సంఖ్య పెంపు, మహిళా సంఘాల ద్వారా పట్టు ఉత్పత్తి ప్రోత్సాహానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. 2027 నాటికి కుప్పంను సిల్క్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు, కుప్పంలో పశుగ్రాస అభివృద్ధికి, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 80 శాతం పచ్చదనానిక పెంచేందుకు, కుప్పం నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పెరటి కోళ్ళ పెంపకందారుల గుర్తించి వారి ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయ అనుబంధ రంగాల హెచ్ ఓ డి లు, అన్ని మండలాల సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- బుచ్చినాయుడు కండ్రిగలో రూ.54.80 లక్షలతో బి.పి.హెచ్.యు యూనిట్‌కు శంఖుస్థాపన
- ప్రతి మండలంలోనూ మెరుగైన వైద్యం అందిస్తాం

### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలశీలో ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బుధవారం ఉదయం బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇందులో భాగంగా రూ.54.80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ బి.పి.హెచ్.యు యూనిట్ అందుబాటులోకి రావడం వల్ల మండల ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ సేవలు స్థానికంగానే లభిస్తాయని తెలిపారు. గతంలో చిన్న చిన్న వైద్య పరీక్షల కోసం కూడా పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై ఆ ఇబ్బందులు తొలగిపోతాయని చెప్పారు. భవన నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎంపీడీఓ, ఆర్ఐ, వెలుగు ఏపీఎం, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేణిగుంటలో రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పూర్తి..



ప్రజా భూమిప్రతినిధి రేణిగుంట.

వాహనదారులకు అందుబాటులోకి ప్రధాన మార్గం. రేణిగుంటలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించే లక్ష్యంతో చేపట్టిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బుధవారం నుంచి వాహనదారులకు బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రత్యేక ఆదేశాలతో అధికారులు పనులను వేగవంతంగా పూర్తి చేశారని తెలిపారు.నిర్ణయించిన గడువుకంటే ముందుగానే పనులు పూర్తి కావడం ఆనందకరమన్నారు.ఏప్రిల్ 13న ప్రారంభమైన అండర్ బ్రిడ్జి పనులు నెల రోజుల వ్యవధిలోనే పూర్తయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అండర్ బ్రిడ్జి వద్దకు ఎమ్మార్వో శ్యామ్ ప్రసాద్,ఎంపీడీవో రవిచంద్ర,రైల్వే అధికారులు,పట్టణ సీఐ జయచంద్ర,టీడీపీ నాయకులు చేరుకుని పనులను పరిశీలించారు.ఎంపీడీవో రవిచంద్ర మాట్లాడుతూ,రైల్వే అధికారులు,కాంట్రాక్టర్లు,స్థానిక అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే పనులు త్వరగా పూర్తయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్యాంప్రసాద్, ఎంపీడీవో రవిచంద్ర, సిఐ జయచంద్ర,పట్టణ అధ్యక్షుడు మా భాష, క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాధన్, మైనార్టీ నాయకు నవాబ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రిషికేష్ శ్రీ చంద్రమౌళీశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు-మే 15న వైభవోపేతంగా కల్యాణోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:

హిమాలయ పర్వత శ్రేణుల నడుమ పవిత్ర గంగాతీరాన వెలసిన రిషికేష్ ఆంధ్రాశ్రమంలోని శ్రీ చంద్రమౌళీశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. మే 12న ప్రారంభమైన ఈ ఉత్సవాలు మే 16వ తేదీ వరకు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఇందులో భాగంగా మే 15న జరిగే స్వామివారి కల్యాణోత్సవానికి ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మే 13న ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చి ఆధ్యాత్మికానందాన్ని పంచారు. మే 14న ఉదయం శేష వాహనం, రాత్రి గజవాహన సేవలు నిర్వహించనున్నారు. మే 15న ఉదయం సింహవాహన సేవ అనంతరం రాత్రి శ్రీ స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. అనంతరం వృషభవాహన సేవ నిర్వహిస్తారు. మే 16న ఉదయం త్రిశూలస్నానం, తిరుచ్చి ఉత్సవం, సాయంత్రం ధ్వజావరోహణం, రావణాసుర వాహన సేవలతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

**మే 15న కల్యాణోత్సవం**

బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కల్యాణోత్సవం మే 15న సాయంత్రం 4.30 గంటలకు జరుగనుంది. గృహస్తులు (ఇద్దరు) రూ.501/- టికెట్ కొనుగోలు చేసి ఈ దివ్యోత్సవంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహిస్తూ భక్తులను అలరిస్తున్నారు.

# జూలై 31లోపు చిన్నపిల్లల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలి : టిటిడి జేఈవో ఎ. శరత్

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ఈ ఏడాది జూలై 31వ తేదీ లోపు పూర్తి చేయాలని టిటిడి జేఈవో (వైద్యం ఽ విద్య) ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. టిటిడి ఈవో ఎం. రవిచంద్ర ఆదేశాల మేరకు బుధవారం టిటిడి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో ఎ. శరత్ మాట్లాడుతూ చిన్నారులకు అత్యాధునిక వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మిస్తున్న ఈ నూతన ఆసుపత్రి భవనాన్ని ప్రణాళికాబద్ధంగా, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి అంతస్తులో ఏర్పాటు చేయనున్న విభాగాలు, గదులు, వైద్య సదుపాయాలు, మౌళిక వసతులు తదితర అంశాలను స్పష్టంగా ప్రతిబింబించేలా నివేదిక సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఫ్లోర్‌లోని గదుల వారీగా ఎలక్ట్రికల్, ఎయిర్ కండిషనింగ్, కంప్యూటర్ నెట్‌వర్క్, వైద్య పరికరాలు, వైద్యులు మరియు రోగుల అవసరాలకు అనుగుణంగా కల్పిస్తున్న సౌకర్యాలను లే అవుట్ ప్రణాళికలో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెండో అంతస్తులో జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన, ప్రతి గదిలో రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి అంతస్తులో జరుగుతున్న పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి శాఖల వారీగా కొనసాగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జేఈవో, ఇంజనీరింగ్ పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, ఈఈ సుమతి, డిప్యూటీ ఈఈ హర్షవర్ధన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# బెంగాల్ విజయానికి కృషి చేసిన మధుకర్‌కు తిరుపతిలో ఘన సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి





తిరుపతిలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌ను పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలను నాయకులు ప్రశంసించారు.

పశ్చిమ బెంగాల్‌లో పార్టీ విజయానికి మధుకర్ చేసిన కృషి, కార్యకర్తల్లో నింపిన ఉత్సాహం, ఆరు నెలల పాటు 70 నియోజకవర్గాల్లో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలు కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచాయని బీజేపీ సీనియర్ నాయకుడు పొనగంటి భాస్కర్ పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడంలో ఆయన పాత్ర విశేషమన్నారు. రాబోయే రోజుల్లో కూడా పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసే నాయకులకు కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువ మోర్చా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అరిగలకండ్రిగ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆటో ఢీకొని మహిళ మృతి -కుమారుడికి తీవ్ర గాయాలు

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ





తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని అరిగలకండ్రిగ సమీపంలోని డ్రాగన్ ఫ్రూట్స్ మండి వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... దక్కిలి మండలం మిట్టవడ్డేపాలెం గ్రామానికి చెందిన టి. అశోక్ (18), తన తల్లి టి. లక్ష్మమ్మ (30)తో కలిసి శుభ కార్యానికి వెళ్లేందుకు బుచ్చినాయుడు కండ్రిగ నుంచి శ్రీకాళహస్తి వైపు ఏపీ 40 హెచ్‌జీ 5460 నంబర్ గల ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఈ క్రమంలో అరిగలకండ్రిగ సమీపానికి చేరుకోగానే, శ్రీకాళహస్తి వైపు నుంచి వస్తున్న ఏపీ 03 టీఎల్ 3504 నంబర్ గల ఆటో అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఎదురుగా ఉన్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టి. లక్ష్మమ్మ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె కుమారుడు అశోక్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ సహాయంతో అశోక్‌ను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై హరిప్రసాద్ మరియు పోలీసు సిబ్బంది తెలిపారు.

# విద్యార్థులను విమానం ఎక్కిస్తానన్నా మాట నిలబెట్టుకున్న ప్రధానోపాధ్యాయుడు రవిచంద్రారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని నల్లపురెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధిస్తే విమానం ఎక్కిస్తామని గతంలో ఇచ్చిన హామీని నల్లపరెడ్డి పల్లికి చెందిన దాతలునిలబెట్టుకున్నారు. నల్లపురెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ చాటిన 12 మంది విద్యార్థులను వారు విమానంలో అమరావతి ట్రిపు తీసుకెళ్లినట్లు ప్రధానోపాధ్యాయుడు రవిచంద్రారెడ్డి బుధవారం తెలిపారు. విమాన ప్రయాణం చేయడం తమ జీవితంలో మరువలేని అనుభూతి అని విద్యార్థు లు ఆనందం వ్యక్తం చేశారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు బాగా చదవాలని హెచ్ఎం తెలిపారు.



ప్రజాభూమి



# కూచిపూడికి మహర్దశ.. ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**రూ. 3 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**కలెక్టర్ డీకే బాలాజి, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వెల్లడి**

**హెరిటేజ్ విలేజ్‌గా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు**





ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

తెలుగు జాతి కీర్తి కిరీటమైన కూచిపూడి నృత్యాన్ని ప్రపంచా నికి మరింత చేరువ చేస్తూ, కూచి పూడి గ్రామాన్ని అంతర్జా తీయ స్థాయి ప ర్యాటక కేంద్రంగా (వరల్డ్ టూరిజం హబ్) తీర్చి దిద్దుతామని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా స్పష్టం చేశారు. బుధవారం మొవ్వ మండలం లోని కూచిపూడిలో సుమారు రూ. 3 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు వారు ఘనంగా శంకుస్థాపన చేశారు.రూ. 3 కోట్ల తో కళాక్షేత్ర అభివృద్ధిరాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (RGSA) మరియు పర్యాటక శాఖ నిధులతో కూచిపూడి కళాక్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కూచిపూడి మన జిల్లాకే కాదు, మొత్తం తెలుగు జాతికే గర్వకారణం. ఇక్కడి కోనేరు రీ-డెవలప్‌మెంట్, హెరిటేజ్ వాక్ మరియు మౌలిక సదుపాయాల కల్పన ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే మా లక్ష్యం. కూచిపూడి కళ ప్రతి ఇంటి గడపకూ చేరాలి.చారిత్రక వారసత్వానికి పెద్దపీట ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాపామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ, 400 ఏళ్ల చరిత్ర గల కూచిపూడి నృత్యానికి జపాన్, రష్యా వంటి దేశాల్లోనూ నీరాజనాలు అందుతున్నాయని గుర్తుచేశారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు ఈ గ్రామాన్ని హెరిటేజ్ విలేజ్ గా మారుస్తున్నామన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు గత మూడు నెలల్లో కలెక్టర్ ఆరుసార్లు ఇక్కడ పర్యటించి పనుల పురోగతిని పర్యవేక్షించడం అభినందనీయమన్నారు.వచ్చే ఏడాది ఉత్సవాలు వచ్చే ఏడాది కూచిపూడి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.గత వైభవం గతంలో 3,500 మంది కళాకారులతో నిర్వహించిన ప్రదర్శన రికార్డు సృష్టించిందని, అదే స్ఫూర్తిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. మహనీయుల పుట్టిన నేలఈ సందర్భంగా ఎమ్మెల్యే పామర్రు నియోజకవర్గ విశిష్టతను చాటారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జన్మించిన ఈ గడ్డపై కూచిపూడి కళను విశ్వవ్యాప్తం చేయడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి జి. రామలక్ష్మణరావు, తహశీల్దార్ మస్తాన్ రావు, ఎంపీడీవో దయాళ సుహాసిని, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు మరియు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**పరిశుభ్రత పాటించకుంటే చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం ఏపీఎస్ఆర్టీసీ డిపోను జిల్లా కలెక్టర్ డీకే బాలాజి బుధవారం మధ్యాహ్నం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, పరిశుభ్రతను స్వ యంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.క్షేత్రస్థాయిలో పరిశీలన బస్టాండ్‌లోని మరుగుదొడ్లను తనిఖీ చేసిన కలెక్టర్, స్వయంగా కుళాయిలు తిప్పి నీటి సరఫరాను పరిశీలించారు. పరిశుభ్రత విష యంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.తాగునీరు ఆర్వో ప్లాంట్‌ను సందర్శించి ప్రయాణికులకు అందుతున్న తాగునీటి నాణ్యత గురించి ఆరా తీశారు.చెత్త నిర్వహణ తడి, పొడి చెత్త కోసం ఏర్పాటు చేసిన డబ్బాలను పరిశీలించి, ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. సమాచార వ్యవస్థ ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సమాచార కేంద్రం, బస్సుల రాకపోకల వివరాల పోస్టర్లను పరిశీలించారు.సుందరీకరణకు ప్రాధాన్యం:బస్టాండ్ పరిసరాలు కేవలం శుభ్రంగానే కాకుండా, ఆహ్లాదకరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. గోడలపై ఆకర్షణీయమైన కళాత్మక చిత్రాలను (పెయింటింగ్స్) వేయించాలని, దీనివల్ల ప్రయాణికులకు కొత్త అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు.స్క్రాప్‌తో 'చేప' కళాఖండం.. కలెక్టర్ ప్రశంసలుబస్సుల స్క్రాప్ ఇనుముతో వినూత్నంగా రూపొందించిన 'చేప' కళాఖండాన్ని కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. వ్యర్థాలతో అర్థవంతమైన కళాకృతిని సృష్టించిన డిపో మేనేజర్ టి. పెద్దిరాజును ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి. పెద్దిరాజు మరియు ఇతర ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంగినపూడి బీచ్ రోడ్డులో స్వచ్ఛ భారత్.. రంగంలోకి దిగిన పంచాయతీ శాఖ అధికారి డిపిఓ



మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్

మచిలీపట్నం పరిధిలోని చిలకలపూడి రైల్వే ట్రాక్ నుండి పర్యాటక కేంద్రమైన మంగినపూడి బీచ్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు పంచాయతీ శాఖ నడుం బిగించింది. జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ధనలక్ష్మి నేతృత్వంలో బుధవారం ఉదయం భారీ స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రహదారి వెంట ఉన్న వ్యర్థాలను సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన తొలగించారు.నవీన్ మెటల్ కాలనీలో సమస్యల వెల్లువ.. డీపీఓకు విన్నవించిన ప్రజలుఈ పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా డీపీఓ నవీన్ మెటల్ కాలనీని సందర్శించిన సమయంలో స్థానిక ప్రజలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. కాలనీలో నెలకొన్న పలు సమస్యలను అధికారి దృష్టికి తీసుకువచ్చారుకుక్కల స్వైరవిహారం కాలనీలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని, రోడ్డుపై వెళ్లే వారిని వెంటాడి కరుస్తు న్నాయని ప్రజలు భయాందోళన వ్యక్తం చేశారు. కుక్కల వల్ల వైరల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ఆవేదన చెందారు.నీటి ఎద్దడి & డ్రైనేజి సరైన మంచినీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజీ కాలువలు పూడికపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తోందని ఫిర్యాదు చేశారు.పరిశుభ్రత కరువు చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమల



బెడద పెరిగిందని, తక్షణమే కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.త్వరితగతిన పరిష్కరిస్తాం డీపీఓ హామీప్రజల సమస్యలను సావధానంగా విన్న డీపీఓ స్పందిస్తూ.. నవీన్ మెటల్ కాలనీలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కుక్కల నివారణకు మరియు పారిశుధ్య మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌతవరం జడ్పీహెచ్ఎస్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**పాఠశాల ప్రహరీకి రూ. 10 లక్షలు మంజూరు**

**అధికారులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆదేశం**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కౌతవరంలోని కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, అక్కడి వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రహరీ గోడకు నిధుల విడుదలవిద్యార్థుల రక్షణ, పాఠశాల భద్రతను దృష్టిలో ఉంచుకుని.. ప్రహరీ గోడ నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ పనులను తక్షణమే ప్రారంభించాలని డ్వామా, పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సందర్శనలో కలెక్టర్ కీలక సూచనలు మౌలిక వసతుల పరిశీలన:1 తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు మరియు భోజ నశాల సౌకర్యాలను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మాస్టర్ ప్లాన్ రూపకల్పన పాఠశాల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు ముందుకు వస్తున్న తరుణంలో, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఇంజనీరింగ్ అధికారులు ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు.క్రీడలకు ప్రాధాన్యం కేవలం చదువుకే పరిమితం కాకుండా, విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు వీలుగా ఇండోర్ స్పోర్ట్స్ భవన నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. విద్యార్థులకు ఆహ్లాదకరమైన, మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడంలో రాజీ పడకూడదు."1— డీకే బాలాజి, జిల్లా కలెక్టర్ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (DEO) యు.వి. సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని కుమారి, కన్సల్టెంట్ సిహెచ్. అశోక్ రాజు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## పిల్లల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

**ఎన్టీఆర్ జిల్లాలో 50 సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ క్యాంపుల నిర్వహణ**

**పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న 50 సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంపులకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మే 1 నుంచి 31 వరకు జిల్లాలోని వివిధ ప్రాంతా ల్లో 27 క్రీడా విభాగాల్లో ఈ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లాలోని యువత, విద్యార్థులు ఈ అవకా శాన్ని వినియోగించుకొని క్యాంపుల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.కోటేశ్వరరావు, డీఈ వో ఎల్.చంద్రకళ, జిల్లా యువజన సంక్షేమ అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు తాతినేని శ్రీరామ్

**మచిలీపట్నం కోనేరు సెంటర్లో బీజేపీ భారీ నిరసన..**

**మాజీ మంత్రి పేర్ని నాని దిష్టిబొమ్మ దహనం**




మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

భారత ప్రధాని నరేంద్ర మోదీపై మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య (నాని) చేసిన వ్యంగ్య, అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కృష్ణా జిల్లా భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కోనేరు సెంటర్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేర్ని నాని తీరును ఖండిస్తూ బీజేపీ కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలు చేశారు.అంతర్జాతీయ గౌరవాన్ని కించపరచడమేప్రపంచ దేశాల నేతలందరూ గౌరవించే వ్యక్తి, భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కలిగిన ప్రధాని మోదీపై ఇష్టానుసారంగా మాట్లాడటం పేర్ని నాని అహంకారానికి నిదర్శనమని తాతినేని శ్రీరామ్ మండిపడ్డారు.ముందుచూపును వక్రీకరిస్తారా?ప్రపంచ యుద్ధ వాతావరణం, ఆర్థిక సంక్షోభం దృష్ట్యా దేశ ప్రయోజనాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని కోరడం తప్పా? అని శ్రీరామ్ ప్రశ్నించారు. ప్రజల క్షేమం కోసం చేసిన సూచనలను వ్యంగ్యంగా చిత్రీకరించడం మాజీ మంత్రి అవివేకమని దుయ్యబట్టారు.బహిరంగ క్షమాపణకు డిమాండ్:పేర్ని నాని తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ప్రధానికి, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుంటే, ఉనికి కోల్పోతున్న నేతలు ప్రధానిపై విమర్శలు చేసి వార్తల్లో ఉండాలని చూస్తున్నారు. పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు. తాతినేని శ్రీరామ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు.నిరసనలో పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు సుఖాంతం

**మచిలీపట్నంలో లభ్యమైన బీటెక్ విద్యార్థి**



మచిలీపట్నం/ ప్రజాభూమి రూరల్

గుడివాడలో అదృశ్యమైన బీటెక్ విద్యార్థి ఆచూకీ మచిలీపట్నంలో లభ్యం కావడంతో ఒక ఉత్కంఠ భరితమైన ఉదంతం సుఖాం తమైంది. మూడు రోజులుగా ఆందోళనలో ఉన్న ఆ కుటుంబంలో తిరిగి వెలుగులు నిండాయి.ఘటన వివరాల్లోకి వెళ్తే..గుడివాడకు చెందిన గణేష్ అనే బీటెక్ విద్యార్థి మూడు రోజుల క్రితం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుమారుడు కనిపించకపోవడంతో కంగారుపడిన తల్లిదండ్రులు, బంధువులు స్నేహితుల ఇళ్ల వద్ద, ఇతర ప్రాంతాల్లో గాలించినా ఫలితం లేకపోయింది. చివ zరకు దిక్కుతోచని స్థితిలో గుడివాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు.బీచ్ వద్ద గుర్తించిన స్థానికులు కాగా, మచిలీపట్నంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన మంగినపూడి బీచ్ వద్ద గణేష్ ఒంటరిగా తిరుగుతుండటం గమనించిన స్థానికులు, అనుమానం వచ్చి అతడిని విచారిం చారు. విద్యార్థి చెప్పిన వివరాల ఆధారంగా వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే మచిలీపట్నం చేరుకున్న తల్లిదండ్రులు, తమ కుమారుడిని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. కృతజ్ఞతలుతమ కుమారుడు సురక్షితంగా దొరకడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. సమయానికి స్పందించి సమాచారం అందించిన మచిలీపట్నం స్థానికులకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గణేష్‌ను సురక్షితంగా గుడివాడకు తీసుకెళ్లారు.

## పది ఫెయిల్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు**

**పెడన హైస్కూల్‌లో ప్రత్యేక తరగతుల పరిశీలన**

**మండల స్టాక్ పాయింట్‌లో విద్యా కానుక (SRKVM) కిట్‌ల తనిఖీ**



పెడన/ప్రజాభూమి ప్రతినిధి

పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారు తదుపరి పరీక్షల్లో విజయం సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి (DEO) యు.వి. సుబ్బారావు ఆదేశించారు. బుధవారం ఆయన పెడన మండలంలోని బి.జి.కే. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.వంద శాతం హాజరు ఉండాలి:ఈ సందర్భంగా పాఠశాలలో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను (Special Classes) ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీస్తూ, ప్రతి విద్యార్థి ఈ తరగతులకు హాజరయ్యేలా చూడాలని, ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి వారికి దిశానిర్దేశం చేయాలని అధికారులను ఆదేశించారు.

విద్యా కానుక కిట్‌ల పరిశీలనఅనంతరం, వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన 'శ్రీ రామానుజ కిట్ విద్యా కానుక' (SRKVM Kits) నిల్వలను ఆయన తనిఖీ చేశారు. పెడన మండల స్టాక్ పాయింట్‌గా (మండల నిల్వ కేంద్రం) ఉన్న బి.జి.కే. జడ్పీ హైస్కూల్‌లో కిట్‌ల భద్రత, రికార్డుల నిర్వహణను డీఈవో క్షుణ్ణంగా పరిశీలించారు.నిర్వహణలో అప్రమత్తత అవసరంకిట్‌ల పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకుండా ముందస్తుగా రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. నిల్వ కేం ద్రంలో భద్రతా చర్యలు పక్కాగా ఉండాలని, వర్షాలకు కిట్‌లు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కుల ఘర్షణలు, మత విద్వేషాలు సృష్టించడమే వైసీపీ ప్రధాన లక్ష్యం

**వైసీపీ విద్వేష రాజకీయాలకు కాలం చెల్లింది**

**మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు ఎంఏ షరీఫ్**

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

రాష్ట్రంలో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి విధ్వంసకర రాజకీయాలకు పాల్పడిన వైఎస్ఆర్సీపీకి ప్రజలు బుద్ధి చెప్పి సరిగ్గా రెండేళ్లు పూర్తయ్యింది. 151 స్థానాల నుండి 11 స్థానాలకు దిగజార్చినా జగన్మోహన్ రెడ్డి వైఖరిలో మార్పు రాలేదు. అధికారం కోల్పోయిన నాటి నుండి నేటి వరకు కుట్రలు, గొడ్డలి రాజకీయాలను ప్రోత్సహిస్తూనే ఉన్నారని మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు ఎం.ఏ. షరీఫ్ తీవ్రంగా విమర్శించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కడపలో నెలకొన్న పరిస్థితులపై కీలక అంశాలను ప్రస్తావించారు. కడప నగరం మత సామరస్యానికి నిలయం. దేవుని గడప వేంకటేశ్వరస్వామి ఆలయం, అమీన్ పీర్ దర్గా, చారిత్రక చర్చిలు ఉన్న ఈ పవిత్ర భూమిలో హిందూ, ముస్లిం, క్రైస్తవులు సోదరభావంతో మెలుగుతున్నారు. ఇటువంటి ప్రాంతంలో రాజకీయ లబ్ధి కోసం మత ఘర్షణలు సృష్టించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ నెల 9వ తేదీన కడపలోని ప్రధాన కూడలి అయిన 'అల్మాస్ సర్కిల్' వద్ద జరిగిన సంఘటనలు దురదృష్టకరం. 2019 నుండి 2024 వరకు ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీకి అల్మాస్ సర్కిల్ పేరు మార్చాలన్న ఆలోచనే రాలేదు. కడప కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్, మెజారిటీ కార్పొరేటర్లు వారి పార్టీ వారే ఉన్నా, అప్పుడు లేని ప్రతిపాదన ఇప్పుడు తెరపైకి ఎందుకు తెచ్చారు? తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న వేళ, కార్పొరేషన్ పదవీ కాలం ముగిసే తరుణంలో 'టిప్పు సుల్తాన్' పేరును ప్రతిపాదించడం కేవలం రాజకీయ దురుద్దేశమే. అభివృద్ధికి అడ్డుపడటం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం తప్ప వైఎస్ఆర్సీపీకి మరో ఎజెండా లేదు. దిగిపోయేటప్పుడు ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడం వారి పతనానికి పరాకాష్ట. రాష్ట్ర అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్న ఇటువంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మత విశ్వాసాల మధ్య చిచ్చుపెట్టే వైఎస్ఆర్సీపీ వైఖరిని ముస్లిం సోదరులు సైతం గమనిస్తున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పవిత్రమైన కడప నగరాన్ని అల్లకల్లోలం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.ఈ నెల 9వ తేదీన జరిగిన ఘర్షణలు ఆకస్మికంగా జరిగినవి కావు. ఇది వైఎస్ఆర్సీపీ నాయకులు పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర. మాజీ ఉపముఖ్యమంత్రి అంజద్ బాషా, ఆయన అనుచరగణమే ఈ విద్వేషాలకు మూలకారణమని పోలీసుల దర్యాప్తులో తేలింది. మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలనే తపన తప్ప వారికి మరే ఇతర చిత్తశుద్ధి లేదు. వైఎస్ఆర్సీపీ నాయకులకు నిజంగానే పేరు మార్చాలనే కోరిక ఉంటే, వారి ఐదేళ్ల అధికారంలో ఎందుకు చేయలేదు? లేదంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రజల మద్దతు కోరాలి. అలా కాకుండా, అమాయకులను రెచ్చగొట్టి, రోడ్డు మీదకు తెచ్చి రెండు వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించడం హేయమైన చర్య. ఒక సర్కిల్ పేరు మార్చాలన్నా లేదా ఏదైనా నిర్ణయం తీసుకోవాలన్నా దానికి ఒక పద్ధతి ఉంటుంది. స్థానిక సంస్థలు, అధికారులు చర్చించి ప్రభుత్వానికి నివేదించాలి. కానీ, ఒక సున్నితమైన అంశాన్ని పట్టుకొని బల ప్రదర్శన ద్వారా సాధించుకోవాలనుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం. నాయకులు వేసిన కుట్రలో పడి ఇరు వర్గాల వారు నినాదాలు చేసుకోవడం, రాళ్లు రువ్వుకోవడం వల్ల పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వీటిని అదుపు చేసే క్రమంలో పోలీసులకు గాయాలయ్యాయి, పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఇందులో ఎందరో అమాయకులు గాయపడటమే కాకుండా, వైఎస్ఆర్సీపీ నాయకుల మాటలు విని కేసులు ఇరుక్కుని తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. కడపలో జరిగిన ఈ దుర్ఘటనకు పూర్తి బాధ్యత వైఎస్ఆర్సీపీ స్థానిక నాయకులే వహించాలి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక వర్గం ఓట్లు దండుకోవాలని చూస్తున్న వీరి దుశ్చర్యలను ప్రజలు గమనిస్తున్నారు. ఈ కుట్రలో పాల్గొన్న పాత్రధారులు, సూత్రధారులపై ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటుంది.రాష్ట్రం విడిపోయిన తర్వాత మనం ఎన్నో కష్టాల్లో ఉన్నాం. పెట్టుబడులు రావాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడాలన్నా రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉండాలి. ప్రజలంతా ప్రభుత్వానికి, అధికారులకు సహకరించి నగరంలో శాంతిని నెలకొల్పాలి. మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న కడప ప్రతిష్టను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉంది. కుట్రదారుల ఆటలు ఇకపై సాగవు. శాంతియుత ఆంధ్రప్రదేశ్ నిర్మాడమే మన లక్ష్యం. ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# చర్చనీయాంశంగా మారిన ప్రధాని మోడీ సూచనలు




- ఆర్థిక సంక్షోభం నుంచి గొట్టెక్కించేందుకేనా!
- ఉచిత పథకాలు రద్దు చేయాలి
- ఎమ్మెల్యేలు ఎంపీలు జీతాలు 50 శాతం తగ్గించాలి

**ప్రజాభూమిప్రతినిధి - పాలకొల్లు**

దేశ ప్రధాని మోడీ హైదరాబాద్ లో మే 10వ తేదీన సమావేశంలో ప్రజలకు ఇచ్చిన పిలుపు దేశవ్యాప్తంగా చర్చకు తెర లేచింది. ఒక ఏడాది పాటు బంగారం కొనవద్దని, విదేశ ప్రయాణాలు చేయొద్దని, పెట్రోల్, డీజిల్, వంట నూనెలు వినియోగం తగ్గించాలని, వర్క్ ఫ్రం హోం చేయాలని, ఫారిన్ బ్రాండ్ వస్తువులు వినియోగం తగ్గించాలని, రైతులు కెమికల్ ఫెర్టిలైజర్స్ వినియోగం తగ్గించాలని సూచనలు చేశారు. ఈ విధంగా లు ప్రధాని మోడీ చేసిన సూచనలు దేశవ్యాప్తంగా చర్చలు గల్లీ గల్లీ లోను సాగుతున్నాయి.

**దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకే :** దేశ ప్రధాని మోడీ హైదరాబాదులో ప్రజలకు చేసిన సూచనలు అన్నీ కూడా రాబోయే కాలంలో దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి చేసినవని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. బంగారం కొనుగోలు చేయడం, పెట్రోలు, డీజిల్, వంట నూనెలు వాడకం, ఫారిన్ బ్రాండ్ వస్తువులు, ఫెర్టిలైజర్స్ వాడకం, అన్నీ కూడా డాలర్స్ తో ముడిపడి ఉన్నాయి. వీటి అన్నిటి వాడకం అమెరికా ఇరాన్ యుద్ధం నేపథ్యంలో డాలర్స్ వినియోగం ఇతర దేశాలు తప్ప భారతదేశానికి నష్టం కలిగి ఆర్థిక సంక్షోభం కనిపిస్తోంది అని పలువురు ఆర్థికవేత్తలు సైతం ఒప్పుకుంటున్నారు. వీటి వాడకం వల్ల డాలర్స్ విలువ పెరిగి పోవడం వల్ల రూపాయి విలువ బాగా తగ్గిపోవడం వల్ల తీవ్ర ఆర్థిక సంక్షోభం వస్తుందని వస్తుందని సూచించారు. ఇదేమి మన దేశానికి కొత్త కాదని 1967 జూన్ 5న కూడా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కూడా ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో ఇదే విధంగా బంగారం కొనొద్దని పిలుపుని ఇవ్వడం జరిగిందని పలువురు పెద్దలు చెబుతున్నారు. కావున దేశం ఆర్థిక సంక్షోభం పరిస్థితుల్లో చిక్కుకోకుండా ప్రధాని పిలుపునకు స్పందించి ప్రజలందరూ కూడా నడుచుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

**ఉచిత పథకాలు రద్దు చేయాలి:** భారతదేశంలో పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉచిత పథకాలలో కొన్ని పథకాలను రద్దు చేయాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని ఉచిత పథకాల వల్ల లక్షల కోట్ల రూపాయలు వ్యయం అవుతోందని, విద్య వైద్యం, పెన్షన్లు,ఆహారం వంటి అత్యవసర పథకాలు తప్ప మిగిలిన పథకాలు రద్దు చేయాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ప్రధాని పిలుపు మేరకు డాలర్లతో ముడుపడి చేసే ఖర్చులను తగ్గించుకోవడం.. మరోవైపు ఉచిత పథకాలను రద్దు చేస్తే దేశం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోకుండా ప్రగతి పదంలో నడుస్తుందని, మూడవ అతి పెద్ద అభివృద్ధి చెందిన దేశంగా తయారవుతుందని ఆర్థిక నిపుణులు కూడా సూచిస్తున్నారు.

**ఎమ్మెల్యేలు ఎంపీలు 50% జీతాలు కోత విధించాలి :** ఎమ్మెల్యేలు, ఎంపీల జీతాలు దేశవ్యాప్తంగా 50 శాతం కోత విధించాలని, అదేవిధంగా రెండు పెన్షన్లు పొందేవారు ఒకే పెన్షన్ తీసుకోవాలని ఆర్థిక నిపుణులు కూడా సూచిస్తున్నట్లు తెలుస్తోంది. టెలిఫోన్ బిల్లులు, రాయితీ సిలిండర్లు వంటి ఖర్చులు కూడా తగ్గించుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నట్లు సమాచారం.

**బంగారు వ్యాపారుల్లో ఆందోళన:** ఒక ఏడాది పాటు బంగారం కొనుగోలు చేయొద్దని ప్రధానమంత్రి మోడీ పిలుపునివ్వడంతో బంగారు వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. ఈ వ్యాపారంలో లక్షలాదిమంది ఉపాధి పొందుతున్న నేపథ్యంలో ఈ వ్యాపారాన్ని ఏడది పాటు నిలిపేస్తే లక్షల మంది ఉపాధి కోల్పోతారని ఈ విషయాన్ని ప్రధానమంత్రి మోడీకి తెలియజేయాలని బంగారు వ్యాపారులు ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలిసింది.

**డాలర్స్ వల్ల మన రూపాయిని కాపాడు కోవడానికే పీఎం మోడీ తపన :** బంగారం కొనుగోలు చేయాలన్న, పెట్రోలు ఉత్పత్తులు కొనుగోలు చేయాలన్న, విదేశీ ప్రయాణం చేయాలన్న నేరుగా మన రూపాయికి ఉన్న విలువతో కొనుగోలు చేయలేము. మన రూపాయిని డాలర్స్ లోకి మార్చి కొనుగోలు చేయాలి. డాలర్ కూడా ఒక రూపాయి నోట్ లాంటిదే. అలా మార్చాలంటే మన రూపాయి విలువ చూస్తే మన 95 రూపాయలు కలసి అమెరికన్ డాలర్ ఒకటి తో సమానం. అంటే డాలర్ ఒకటి కావాలంటే మన 95 రూపాయలు పెట్టుబడి పెట్టాలి. అనగా 95 రెట్లు అధికం . అందువల్లే పీఎం మోడీ విదేశీ డాలర్లతో సంబంధం ఉన్న పెట్టుబడి ఏది పెట్టొద్దని కోరుతున్నారు. మన దేశంలో 700 టన్నులు బంగారం కొంటే ఏకంగా ఆరు లక్షల కోట్లు మన రూపాయిలు పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మన ఎగుమతులు కంటే దిగుమతులు ఎక్కువ చేసుకోవడంతో ఒక డాలర్ నోట్ కి 95 ఇండియన్ రూపాయలు ఇవ్వాల్సి వస్తోంది. అందువల్ల నష్టపోయేది దేశ ప్రజలే అని ప్రజలహితము కోరే ఈ సూచన చేశారని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

**అతిపెద్ద భవనాల అనుమతులు, 14 నుంచి ఆదివారాలలో పెట్రోల్ బంకుల బంద్:** విదేశాల నుంచి భవనాల కోసం మెటీరియల్ దిగుమతులు చేసుకునే అవకాశం ఉన్నందున, తద్వారా రూపాయి డాలర్‌లో పెట్టుబడి తప్పక పోవడంతో అతిపెద్ద భవనాల నిర్మాణాల కోసం అనుమతులు నిలిపివేసినట్లు సమాచారం. అదేవిధంగా ఇండియన్ రూపాయలను ఒక డాలర్ కు 95 రూపాయలు పెట్టుబడి పెట్టి కొనుగోలు చేసే అవకాశం ఉన్నందున అది తగ్గించేందుకు మరియు పర్యావరణ పరిరక్షణ కోసం ఈ నెల 14వ తేదీ నుంచి ప్రతి ఆదివారం పెట్రోల్ బంకులు బంద్ చేసేందుకు ఉత్తర్వులు అమలు చేయబడతాయని సమాచారం.

**మోడీ పిలుపును దేశ ప్రజలు వేద వాక్కు చేస్తారా:** అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో అనేక దేశాలు ఆర్థిక మాంద్యం లోకి వెళ్లిపోయాయి. అయితే మన దేశంలో ఇంత వరకు ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో ఆ పరిస్థితులు రాలేదు. అయితే ఆ పరిస్థితులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రధాని మోడీ కొన్ని సూచనలు కూడా ఇటీవల హైదరాబాదులో చేశారు.ప్రధానమంత్రి మోడీ బంగారం ఏడాది వరకు కొనొద్దని, పెట్రోల్ సంబంధిత ఉత్పత్తులు వినియోగం తగ్గించాలని, తదితర సూచనలును దేశ ప్రజలు ఈ మేరకు తూచా తప్పకుండా ఎంత మేరకు 142 కోట్ల మందిలో నూరు శాతం మంది శిరసా వహిస్తారా లేక 50% మంది ప్రజలు శిరసా వహిస్తారా అనేది వేచి చూడాల్సిందే మరి.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- జడ్డంగి సెంటర్‌లో ముమ్మరంగా వాహన తనిఖీలు
- నిబంధనలు పాటించని వాహనదారులకు చలాన్లు
- ఎస్ఐ చినబాబు హెచ్చరిక



**ప్రజాభూమి - రాజవొమ్మంగి**

మండలంలోని జడ్డంగి సెంటర్ వద్ద బుధవారం పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. జడ్డంగి ఎస్ఐ చినబాబు ఆధ్వర్యంలో సిబ్బంది రహదారిపై వెళ్తున్న ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ చట్టాన్ని ఉల్లంఘించిన పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేసి, ఎంవీ చలాన్లు విధించారు.ముఖ్యంగా హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం (ట్రిపుల్ రైడింగ్), డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారిని గుర్తించి జరిమానాలు విధించినట్లు ఎస్ఐ తెలిపారు.భద్రత ముఖ్యం..ఈ సందర్భంగా ఎస్ఐ చినబాబు మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయాల్లో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో మహిళకు పాము కాటు

## చికిత్స నిమిత్తం నగరి ఆసుపత్రికి తరలింపు

**ప్రజాభూమి ప్రతినిధి - నాగలాపురం**



తిరుపతి జిల్లా నాగలాపురం మండలంలో ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఓ మహిళను పాము కాటేసిన ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. మండలంలోని నటరాజకుంట గ్రామానికి చెందిన ప్రేమ నాగలాపురం పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటుండగా అకస్మాత్తుగా పాము కాటేసింది. ఆమె కేకలు వేయడంతో అక్కడ ఉన్న సహచర కార్మికులు వెంటనే స్పందించి నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నగరి ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు సమాచారం. వైద్యుల సూచన మేరకు ఆమెను రెండు రోజుల పాటు పర్యవేక్షణలో ఉంచనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జనగణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి




**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

జనగణన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమగ్రంగా, క్షేత్రస్థాయిలో నిబద్ధతతో నిర్వహించాలని మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) పి.ఎన్.వి. ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి సలాం సూచిం చారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీలోపు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. బుధవారం ఆగిరిపల్లి మండలంలోని ఆగిరిపల్లి, వడ్లమాను, వట్టిగుడిపాడు గ్రామాలతో పాటు ఈదులగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీ బ్లాక్ నంబర్-22 ప్రాంతాల్లో నిర్వహిస్తున్న జనగణన సర్వే కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి సలాం, ఏపీఎం దయాల రాజశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య, రమేష్, ఎంఎస్కే పార్వతి, శ్రీనివాస్, రామకృష్ణ, ధరణి తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు దొంగతనాల కేసులలో ఎనిమిది మంది అరెస్ట్



**ప్రజాభూమి - పులివెందుల**

- 19 ద్విచక్ర వాహనాలు, బంగారు, వెండి, నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిఎస్పి మురళి నాయక్

గంజాయి, దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై పులివెందుల పోలీసులు ఉక్కు పాదం మోపారు . అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై భరతం పడుతున్నారు అందులో భాగంగా గత నెలలో నాటు సారా, భారీగా 15 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుల ను రిమాండ్ కు పంపిన విషయం విధితమే. అది మరవకముందే జిల్లా ఎస్పీ సెల్కే నచికేట్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు డి. ఎస్. పి మురళి నాయక్ ఆదేశాలతో సిఐ శ్రీరామ్ ఎస్ఐలు మధుసూదన్ రెడ్డి తిమోతిలు, సిబ్బందితో కలిసి దాదాపు 22 దొంగతనాల కేసులలో నిందితులుగా ఉన్న 13 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 19 ద్విచక్ర వాహనాలు, భారీగా బంగారు వెండి, నగదు స్వాధీనం చేసుకున్నారు. 13 మంది నిందితులలో 5 మంది మైనర్ బాలులు, ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు.ఈ కేసుకు సంబంధించి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి మురళి నాయక్ వివరాలు వెల్లడించారు. ద్విచక్ర వాహనా ల దొంగతనాల కేసులో నాగ భాష, కుమార్, గంగయ్య, హుస్సేన్, విజయ్ లను పట్టణంలోని మున్సిపాలిటీ డంపు యార్డు వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 2, 79, 000 నగదు, 2, 80, 000 విలువచేసే కేజీ వెండి వస్తువులు, 18, 15, 000 విలువ చేసే 19 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు 50 వేలు విలువచేసే రెండు మొబైల్ ఫోన్లను స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే చైన్ స్నాచింగ్ కేసులో బీహార్ కు చెందిన చోటు కుమార్ అనే వ్యక్తిని ఉలిమెల్ల రింగ్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకొని నిందితుని వద్ద నుంచి 13 లక్షల 52 విలువచేసే బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇదే కేసులో రాజస్థాన్ కు చెందిన రవి ప్రసాద్ అనే నిందితుడు పరారయ్యాడన్నారు. బంగారు దుకాణంలో చోరీ కేసులో నారాయణమ్మ,ఉమాదేవిలను పార్నపల్లె బస్సు స్టాప్ వద్ద అదుపులోకి తీసుకొని వారి నుంచి 15 లక్షల 25 వేలు పైచిలుకు విలువగల 13 గ్రాముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. 22 కేసులకు సంబంధించి మైనర్ బాలులతో సహా 13 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 53 లక్షల పైచిలుకు విలువగల చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.దొంగతనాల కేసును చేదించిన పోలీస్ అధికారులు డిఎస్పి బుక్కే మురళి నాయక్, సీఐ శ్రీరామ్, ఎస్ఐలు మధుసూదన్ రెడ్డి తిమోతిలను ఎస్పీ సెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు. అలాగే పోలీస్ సిబ్బందికి నగదు రివార్డును అందజేయను న్నట్లు ఎస్పీ ప్రకటించడం జరిగిందన్నారు. మీడియా సమావేశంలో సిఐ శ్రీరామ్ ఎస్ఐలు మధుసూదన్ రెడ్డి తిమోతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

- సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలకు జాగ్రత్త సూచనలు
- గంజాయి ప్రభావం, చైన్ స్నాచింగ్ ఘటనల నివారణపై అవగాహన



**ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి**

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచనలు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు కాగితాల గ్రామాన్ని సందర్శించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, మహిళల భద్రత, చిన్నారుల రక్షణకు సంబంధించిన అంశాలపై ప్రజలకు వివరించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, తెలియని లింకులు ఓపెన్ చేయడం వల్ల కలిగే నష్టాలు, ఓ టి పి మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా గంజాయి వినియోగం వల్ల యువత భవిష్యత్తుపై పడే దుష్ప్రభావాలు, చైన్ స్నాచింగ్ ఘటనల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కూడా వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ ధరించడం, అతివేగంగా వాహనాలు నడపకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని ప్రజలకు సూచించారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు. అత్యవసర సమయంలో డైల్ 112 కి సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# గోదావరి పుష్కరాలకు జిల్లాలో పుష్కర ఘాట్ ల వద్ద చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పుష్కర ఘాట్ ల వద్ద పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- కాకినాడ జిల్లా పరిధిలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్
- తాళ్లరేవు, కాజులూరు మండలాలలోని పుష్కర ఘాట్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

2027 గోదావరి పుష్కరాలకు ముందస్తు సన్నద్ధతలో భాగంగా పుష్కర ఘాట్ ల వద్ద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.రానున్న 2027 గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. తాళ్లరేవు, కాజులూరు మండలాల్లో పుష్కర ఘాట్‌లను అధికారులతో కలిసి పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్. తాళ్ళరేవు మండలం ఇంజరం గ్రామం, యానం సరిహద్దు ప్రాంతంలో కొత్తగా పుష్క రాల నిమిత్తం ప్రతిపాదించిన అరటికాయ లంక ఘాటును పరిశీలించి, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లంక రెవెన్యూ గ్రామ శివారు గోవలంక పంచాయతీ పరిధిలోగల గోవలంక ఘాట్‌ను, గోపులంక రెవెన్యూ గ్రామ పంచాయతీ పరిధిలో గల గోపులంక ఘాట్‌ను, తదుపరి పిల్లంక గ్రామ పంచాయతీ పరిధిలో గల పిల్లంక ఘాట్ ను పరిశీలించారు. అచటి నుంచి కాజులూరు మండలం కోలంక గ్రామం శివారు పెద్దలంక పుష్కర ఘాట్‌లను జిల్లా కలెక్టర్.. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ ఘాట్ల వద్ద ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు, రహదారి అనుసంధానం, నీటి ప్రవాహం, లోతు పరిస్థితులు, అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలను జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ పుష్కరాల సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఘాట్ల వద్ద విస్తరణ నిర్మాణ పనులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, విద్యుత్ వెలుగులు, మరుగుదొడ్లు, పార్కింగ్ ప్రదేశాలు వంటి మౌలిక సదుపాయాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. రానున్న 2027- గోదావరి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు నిర్దేశించిన గడువు లోపు పూర్తి సన్నద్ధతతో పుష్కర ఘాట్లను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పుష్కరాల సమయంలో లక్షలాదిమంది భక్తులకు తరలివచ్చే అవకాశమున్నందున, ప్రతి అంశాన్ని ముందుగానే అంచనా వేసి ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఘాట్ లవద్ద భక్తులు సురక్షితంగా స్నానాలు ఆచరించే విధంగా ర్యాంపులు, చేంజింగ్ రూములు, తాత్కాలికంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఘాట్లకు వెళ్లే ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లు పుష్కరాల నాటికి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట రహదారి విస్తరణ, మరమ్మ తులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రానున్న రోజుల్లో జిల్లాలోని మైనర్ పుష్కర్ ఘాట్ లను కూడా పరిశీలించి, అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తాళ్ళరేవు, కాజులూరు మండలం తహసీల్దార్లు పి. త్రినాధరావు, జీ.ఆర్.ఠాగూర్, తాళ్ళరేవు ఎంపీడీవో సత్యనారాయణ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.